తాళ్ళపాక అన్నమయ్య

# బాలకృష్ణ సంకీర్తనలు-
# ఒక పరిశీలన

OFFICE OF THE SPECIAL OFFICER, DASA SAHITYA PROJECT.
2641
52

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయానికి 1983లో
ఎం. ఫిల్. కోసం సమర్పించిన
సిద్ధాంతవ్యాసం

రచయిత
మల్లెల శ్రీహరి, ఎం. ఏ., ఎం. ఫిల్., బి. ఎడ్.

57645

తాళ్లపాక అన్నమయ్య

# బాలకృష్ణ సంకీర్తనలు - ఒక పరిశీలన

OFFICE OF THE SPECIAL OFFICER
DASA SAHITYA PROJECT
2641
52

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయానికి 1983లో
ఎం. ఫిల్. కోసం సమర్పించిన
సిద్ధాంతవ్యాసం

రచయిత
మల్లెల శ్రీహరి, ఎం. ఏ., ఎం. ఫిల్., బి. ఎడ్.

**Annamayya Balakrishna Sankeerthanalu - Oka Pariseelana M Phil thesis by M. Sreehari.**


సర్వహక్కులు రచయితవి

ప్రథమ ముద్రణ:
30 ఆగస్టు 1985 (క్రోధన-శ్రావణమాస పంచక్రీప్రతిపద)

ప్రతులు : 1000

వెల : 20-00 రూపాయలు

ముఖచిత్రం : పెటశ్రీ

ముద్రణ : విజయభారతి ప్రింటర్స్, మదనపల్లె

ప్రతులకు :

సామశ్రీ ప్రచురణలు,
శ్రీమతి మల్లెల సక్కూబాయి.
2-302 D/2 శ్రీ వేంకటేశ్వర కాలనీ,
బండమీద కమ్మపల్లె, మదనపల్లె.
చిత్తూరు జిల్లా



... I VENKATESWARA ...
57645
Date
TIRUPATI



రచయిత

మల్లెల శ్రీహరి, ఎం.ఎ. ఎం.ఫిల్., డి.ఎడ్.,
ఆర్గనైజర్
తిరుమల తిరుపతి దేవస్థానముల హిందూ ధర్మప్రచార సంస్థ
నల్గొండ జిల్లా విభాగము, నల్గొండ



*"This Book is published with the financial assistance of Tirumala Tirupathi Devasthanams under Their scheme aid to publish religious books"*

# అంకితం

"మేలుకొని పుండనాను మించనిద్దురించనాను
కాలము కొనలవాఁడు ఘనుఁడీహరే
యీలాగు శ్రీ వేంకటేశుఁడెదలోన నున్నవాఁడు
కీలు విచారించితే కృష్ణుఁడితఁడే"

అని అన్నమయ్య ఆరాధించిన కలియుగదైవం.



శ్రీ వేంకటేశ్వరుని దివ్యపాదారవిందాలకు.

# ఆకాంక్ష


**ఆచార్య జి. నాగయ్య,**
తెలుగుశాఖాధ్యక్షులు,
శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ, తిరుపతి.


శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంనుండి యం.ఫిల్. పట్టం పొందిన మల్లెల శ్రీహరిగారి పరిశోధన వ్యాసానికి అక్షర రూపావతారమే ప్రకృతగ్రంథం.

సంకీర్తనాచార్యుడైన తాళ్ళపాక అన్నమాచార్యుని బాలకృష్ణ సంకీర్తనలకు సంబంధించిన విమర్శ ప్రధానమైన ఈ గ్రంథం తెలుగులో మొట్టమొదటిది. శ్రీ మల్లెల శ్రీహరిగారు ఇందులోని ఐదు ప్రకరణాల్లో అన్నమయ్య సంకీర్తనల్లోని బాలకృష్ణ కృతుల్ని విశ్లేషించటమే కాక అందలి భక్తివిశేషాలను పదగేయఫణితుల్ని, సంగీతవిశేషాలను సమగ్రంగా చర్చించినారు. విషయసేకరణలోనూ, విమర్శనాత్మక పరిశీలనలోనూ, విషయ వ్యక్తీకరణలోనూ మల్లెల శ్రీహరిగారు చూపిన నేర్పు ప్రశంసనీయం.

రాగంలోనూ, భావంలోనూ ప్రసిద్ధిపొందిన అన్నమయ్య బాలకృష్ణ సంకీర్తనలకు సంబంధించిన ఈ విమర్శ గ్రంథాన్ని ప్రకటించినందుకు మల్లెల శ్రీహరి గారిని అభినందిస్తూ మరికొన్ని విశిష్టమైన విమర్శగ్రంథాలను వెలువరించి తెలుగు విమర్శలోకంలో మల్లెల శ్రీహరి గుర్తింపు పొందాలని నా ఆకాంక్ష

జి. నాగయ్య,
28–5–85

# అభిప్రాయం

డి. నాగసిద్ధారెడ్డి,
తెలుగుశాఖాధ్యక్షుడు,
యస్. వి. ఓరియంటల్ కాలేజి,
తిరుపతి.

శ్రీ పుల్లెల శ్రీహరి, ఎం.ఏ. రచించిన "తాళ్ళపాక అన్నమయ్య బాలకృష్ణ సంకీర్తనలు ఒక పరిశీలన" అనే సిద్ధాంతవ్యాసాన్ని ఆమూలాగ్రం చదివాను. విషయ నిర్భరమైన ఈ గ్రంథంలో కృష్ణశబ్దోత్పత్తి, వేదాలు, ఉపనిషత్తులు మున్నగువానిలో కృష్ణుని స్వరూప స్వభావాలు, బాలకృష్ణుడు జానపదుల జీవితాల్లో ఎలా పెనవేసుకుపోయిందీ, చక్కగ వివరించబడ్డాయి. సంకీర్తనాచార్యుడైన అన్నమయ్య బాలకృష్ణుని రూపాన్ని శ్రీ వేంకటేశ్వరస్వామిలో ఏ విధంగా దర్శించిందీ సోదాహరణంగా ఇందు ప్రదర్శించబడింది. సామాన్యులు మొదలు మేధావులవరకు సైతం తెలిసికోదగిన విషయాలెన్నో ఇందు చోటు చేసుకొన్నాయి. ఇందలి రచన మిక్కిలి సరళము, మనోజ్ఞము. శ్రీ శ్రీహరి విషయసేకరణకై పడినశ్రమకిది నిదర్శనము. ఇంతచక్కని గ్రంథాన్ని చదివి రెండు మాటలు వ్రాసేఅవకాశాన్ని నాకు కల్పించిన రచయిత ఇలాంటి గ్రంథాల్ని ఇతోధికంగా రచించి ఆంధ్రవాఙ్మయసరస్వతిని అర్చించగలడని ఆశిస్తున్నాను.

డి. నాగసిద్ధారెడ్డి
10-6-85.

# అభినందన

శిరోమణి,
శ్రీ సముద్రాల లక్ష్మణయ్య, ఎం.ఏ.,
కార్యదర్శి, హిందూధర్మరక్షణసంస్థ,
తి. తి. దేవస్థానములు, తిరుపతి.

ఆంధ్ర వాఙ్మయంలో అన్నమయ్య స్థానం అద్వితీయం. వాగ్గేయకారులలో ఆయన ప్రథముడు. శృంగార రసపోషణలోనూ, అధ్యాత్మభావ విశ్లేషణలోనూ ఆయనకు సాటి రాగలవారు మరొకరులేరు. ఆయనమాటలు అనల్పార్థాల మాటలు.

ఇటీవల అన్నమయ్య వాఙ్మయంమీద విస్తృతంగా పరిశోధనలు కొనసాగుతున్నాయి. ఆ పదకవితాపితామహుని సంకీర్తనలు ఎంతగానో ప్రచారం పొందుతున్నాయి. ఆయన అధ్యాత్మ సంకీర్తనలు నూటయేబదింటిని ఎన్నుకొని విస్తృత వ్యాఖ్యతో రెండు సంపుటాలుగా 'అన్నమాచార్య సంకీర్తనామృతం' అనుపేరట ప్రకటించే అదృష్టం నాకుకూడా కలిగింది.

చిరంజీవి మల్లెల శ్రీహరి అన్నమయ్య బాలకృష్ణునిపై పాడిన సంకీర్తనలు ఇంచుమించు రెండువందలకు పైగా ఎన్నుకొని వాటిపై పరిశోధనలు సాగించాడు. సిద్ధాంతవ్యాసం తయారుచేసి ఎం.ఫిల్ డిగ్రీ పుచ్చుకున్నాడు. ప్రస్తుతం ఆ సిద్ధాంత వ్యాసమే గ్రంథ రూపంలో ప్రకటింప బడింది.

బాలకృష్ణుని లీలలు భాగవతాదిగ్రంథాలలో విస్తృతంగా వర్ణింప బడ్డాయి. అయినా అన్నమయ్య తన క్రొంగ్రొత్తధోరణిలో ఆ లీలామానుషవిగ్రహుని లీలలను అభివర్ణించాడు.

ఒకనాడు యశోద 'చందమామరావే జాబిల్లిరావే' అంటూ కృష్ణునితో సరిపొత్తుగా చందమామను పిలిచిందట! బాలకృష్ణుడు చంద్రునిచూచి సైగ చేశాడు. వెంటనే చంద్రుడు రివ్వున ఆకసంనుండి దిగి యశోదముందు వ్రాలాడు. నివ్వెర పోయిన యశోద చంద్రుణ్ణి ఎందుకు పిలిచానాఅని వెరగు పడినదట! ఈ భావనే అన్నమయ్య ఇలాపాడాడు.

చందమామపాడి తల్లి సరిపొత్తుకు రమ్మంటే
చందురుజూచి కృష్ణుడు సన్నఁజేసెను.
ముందర చందురుడువచ్చి నెక్కొన్నతే యశోదచూచి
ముందేలా యుంకడే యని ముంచు వెరగందెను. సం॥6. 506

ఇది అన్నమయ్య అపూర్వకల్పన. ఇంకా ఇలాంటివెన్నో విశేషాలు ఆయన వాఙ్మయంలో మనకు గోచరిస్తాయి

డా॥ శ్రీహరి ఇలాంటి విశేషాలనేకాక ఇంకాఎన్నో అంశాలను, ఛందో వైవిధ్యాలను, జానపదరీతులను, భక్తిపద్ధతులను, కృష్ణలీలావైభవాలను ఎన్నింటిని తన రచనలో పరామర్శించాడు. ఇంతహృద్యమైన, అనన్యమైన రచన సాగించినందుకు రచయితను మనసారా అభినందిస్తున్నాను.

ఇతడు ప్రస్తుతం కవిశేషులు శ్రీ బలిజేపల్లి లక్ష్మీకాంత కవిగారి రచనల మీద డాక్టరేట్ పట్టాసాధనకై కొనసాగిస్తున్న రచన సమగ్రసుందరంగా రూపు దిద్దుకొని త్వరలో ఫలప్రదం కావాలని ఆశిస్తున్నాను.

# ప్రస్తావము లేక ప్రసక్తి

చిరంజీవి మల్లెల శ్రీహరి నా కనిష్ఠ సోదరుడు. మాపుట్టిన సోదరులలో మూడవవాడు. మాతల్లిదండ్రులకు గలిగిన అయిదుగురిలో చివరివాడు. నేను జ్యేష్ఠుడను. తాను కనిష్ఠుడు. చిన్ననాడే చదువుకొఱకై నాకడచేరి క్రమ శిక్షణతో విద్యాబుద్ధులు నేర్చినవాడు. నా సంరక్షణలో పెరిగి పెద్దయైనవాడు. పెద్దఅయినాడే అనిగాని నేటికిని బాల్యచాపల్యము పూర్తిగా వదలనివాడు కొన్ని విషయములలో మిగుల మొండిపట్టుదల కలవాడు. ఇట్టి గట్టిపట్టుదల వలననె చదువు విషయములో ఎంతో మెలకువతో ముందుకు పోగలిగినాడు. నేటికిని పోవుచున్నాడు.

వానిది భక్తిశ్రద్ధా విశ్వాసములు ముప్పిరిగొన్న మనస్తత్త్వము. నేనెంత స్థిరబుద్ధినో తానంత చంచలుడు. ఎక్కడవేసిన గొంగడి అక్కడనే అన్న పద్ధతి నాది. విచ్చలవిడిగా తెగిన గాలిపటమువలె స్వైరవిహారము నెఱపు నేర్పు వానిది. కావ్యకళాసరస్వతి నన్ను వరింపగా నాట్యకళాభారతి వానిని వరించినది. వాడు విద్యాసంవత్సరములలో అనేక నాటకప్రదర్శనలలో పాల్గొని తన అభినయ చాతుర్యముతో ప్రేక్షకులను మెప్పించుటయేగాక రసజ్ఞులగు సహృదయులనుండి ప్రశంసలను బహుమతులను పొందగలిగినాడు. వానికి రంగస్థలము చక్కని ఆటపట్టు. రంగస్థలమును సమీపించినవాడును. కురంగమువలె తురంగమువలె మహాతరంగమువలె చలించును. అప్పుడు వానికి ఎక్కడలేని ఉద్వేగము, ఉత్సాహము ఒక్కుమ్మడిగా పెల్లుబికివచ్చు మాటల జడి వడితో అభినయ విన్యాసము పరవళ్ళుత్రొక్కి చూపరులను పారవశ్యమున ముంచివేయును. రంగస్థలమన్న నాకెంతభీతియో వానికంత ప్రీతి. రంగస్థలముపై నాకు మాటసాగదు. వానికి మాటఆగదు. మహానటుడుగా కీర్తిగడింపవలెనని వాని ఆరాటము. నటనపై ఇంతమక్కువగల వీడు తనజీవితములో కూడ నటనాచ్ఛాయలను అనుకరించునేమోఅని నాకు కొంతసందేహము. అది జరుగరాని పనియే నాతపన. కొందఱు రంగస్థలమున నటింపలేకున్నను జీవితమున అత్యద్భుతముగా నటింతురు. మఱికొందఱు కేవల నటనపట్ల అస్వతంత్రులగుదురు. లోకరీతియిట్టిది.

జగన్నాటక సూత్రధారులైన అవతార పురుషులకు లోకమే ఒకనాటక రంగము. కారణజన్ములైన వారి ఆవిర్భావము కేవల మొక లీలావిశేషము. అది వారికి క్రీడాసదృశము. కాని మనమనుగడ అట్టిదికాదు. మనకు జీవితము

వేషము. నటనవేషము. రెండింటిని సమన్వయింపబూనుట అవివేకము, హాస్యాస్పదము. కాదని సమన్వయించి వర్తించితిమా అంతకంటె ఆత్మవంచన మఱియొకటి ఉండబోదు. రకరకాల వ్యక్తుల జీవితములతో అవలీలగా ఆడుకొను నయవంచకులవలన మొదట లోకము మోసపోయి కడగండ్లకు గుఱియగుట నిజము. కాని తుదకు ఆ నయవంచకులే నరకమున పడి ఏడుచుటయు సహజము. ఎవరు త్రవ్వుకొన్న గోతిలో వారేపడుదురన్న నానుడికి ఇట్టినయవంచకుల ప్రవృత్తియే ప్రత్యక్ష సాక్ష్యము. ఇంతకు చెప్పదలచిన సారాంశము జీవితము నటన విడివిడిగా రాణింపవలసినవేగాని జీవితమునందలి ప్రతిసన్నివేశమున నటనకు అభినివేశమును కల్పించుట అసహజము. అట్టి కృత్రిమజీవితము సత్యసమ్మతము కానేరదు. లోకము దీనిని గర్హించి తీరును. మానవులు మానవలసిన వానిలో కపటనటన అతిముఖ్యమైనది.

శ్రీకృష్ణుడు కపటనటనలో బాల్యమునుండి బాగుగా ఆరితేరినవాడు. అవతారపురుషుడు. అతడు అష్టకష్టములతో అష్టమినాడు ఆవిర్భవించి, అష్టభార్యలను చేపట్టి, తుట్టతుదకు అన్నింటిని అధిగమించి దివ్యత్వమును దీపింపజేసిన చరితార్థుడు. అందు ప్రదర్శించిన చిలిపి చేష్టలలో మానవాతీత లీలలు మహామాన్వితములై విలసిల్లినవి. అతని అమానుషములైన అనంత లీలలు మనకు నిరంతరము స్మరణీయములేగాని అనుసరణీయములు కావు. కావున ప్రతివ్యక్తి శ్రీకృష్ణునియెడ భక్తిభావమును గలిగి యుండవలసినదే గాని వైయక్తిక జీవితమున అతనిని అనుకరింప బూనుట తగదు. తగుదునమ్మా అని పూనుకొన్నచో అభిమానము దెబ్బతినుటయే కాదు, అవమానముపొంది తీరవలసినదే. వలసినదేమిటో వయస్సునుబట్టి పరిస్థితులనుబట్టి మారును. మారునుద్ధతి మితిమీరు తరుణవయస్సునకు తత్త్వబోధ అగమ్యము. గమ్యమెఱుగక యిచ్చవచ్చినట్లు చరించు బాలబాలికలలో క్రీడలపై ఆసక్తిమెండు. మెండుకొన్న ఆనందమునకు బరువు-బాధ్యతలు కష్టనష్టములు తెలియని స్వేచ్ఛాప్రవృత్తికి బాల్యము అన్నివిధముల అనుకూల్యమగుటచే దశావతారములలో శ్రీకృష్ణుని బాల్యము వర్ణింపబడినంతగా అన్యావతార బాల్యోపవర్ణనము నెచ్చటగానము. గానమొనరించి తరించిన వాగ్గేయకారులు, కావ్యనందనోద్యానముల సృష్టించిన కవిశ్రేష్ఠులు, మధురభక్తితో శ్రావ్యముగా ఆడిపాడిన చైతన్యమూర్తులు ఇట్లే పలువురు శ్రీకృష్ణచరితామృతమును తామాస్వాదించి లోకమునకు పంచిరి. లోకమునకు పంచిన అట్టి మహనీయులలో తాళ్ళపాక అన్నమాచార్యులు సుప్రసిద్ధులు. ప్రసిద్ధములైన వారికీర్తనలలో శ్రీకృష్ణుని బాల్యమునకు సంబంధించిన వానిపై పరిశోధన నెఱపుటకు శ్రీహరిని పురికొల్పిన

డా॥ కె. సర్వోత్తమరావుగారు అభినందనీయులు. బాల్యచాపల్యమింకను అప్పుడప్పుడు తొంగిచూచుచున్న శ్రీహరి మనస్తత్త్వమునకు అనుగుణముగా బాలకృష్ణ సంకీర్తనలపై సిద్ధాంతవ్యాసము వ్రాయునవకాశము లభించుట ఎంతో సమంజసముగా నున్నది. తిరుమల తిరుపతి దేవస్థానము వారి ఆర్థికసాహాయ్యముతో ముద్రణాభాగ్యమునకు నిది నోచుకొనుట మఱియొక విశేషము.

సాధారణముగా ఏ సిద్ధాంత వ్యాసమునందైనను సమగ్రతను సాధించుట కష్టతరము. అన్నికోణములలో అవలోకనము గావించి పరిపూర్ణతను సంతరించుకొన్న సిద్ధాంతవ్యాసము మృగ్యము. ఒక విషయముపై ఎంతచెప్పినను ఏదో కొంత మిగిలియే తీరును, చెప్పిన విషయములో అక్కడక్కడ కొన్ని లోటుపాట్లుండక తప్పవు. కాని అది గ్రంథరూపమున ప్రచురింపబడునప్పుడు దానికి కొంత ప్రామాణికత్వము కలిగించుటకై సాధ్యమైనంతవరకు లోపములు సవరించి మఱికొన్ని మార్పులు చేర్పులతో సర్వాంగ సుందరముగ తీర్చి దిద్దవలసియున్నది. ఈ దృక్పథముతోనే ప్రస్తుత గ్రంథమునగల ప్రస్తావన, శ్రీకృష్ణపద వ్యుత్పత్తి, విభిన్నపురాణములు ఉపనిషత్తులు మొదలగువాని యందలి బాలకృష్ణ వృత్తాంతము, బాలగర్భపరామర్శ మొదలగు నంశములను విపులీకరించుటలో నేనును కొంత సహకరింపవలసిన యగత్యమేర్పడినది. ప్రామాణికమైన గ్రంథముగా నిది ప్రచురింపబడవలెనన్న డా॥ కె. సర్వోత్తమరావుగారి అభిప్రాయమిట్లు గ్రుడ్డిలో మెల్లగా నిర్వహింపబడినది.

సౌమ్యశ్రీ ప్రచురణలపేర ఈ గ్రంథమును ముద్రించుటకు శ్రీహరి సమ్మతించుటయే నాకునేనై స్వయముగా కొంత చొరవతీసికొని సందర్భానుసారముగా విషయ విస్తరణ గావింప వలసినదని ప్రోత్సహించితిని. గ్రంథముద్రణ విషయములో నేనువహించిన నేతృత్వమునకు శ్రీహరియెడ నాకుగల సౌభ్రాతృత్వమే ముఖ్యహేతువు. కాని నిజముచెప్పవలెనన్న సౌభ్రాతృత్వముకన్న శ్రీహరియెడ నాకు స్నేహభావమే మిన్న. బంధుభావములో స్వార్థములు చోటుచేసికొనును. అందు మాధుర్యము, మార్దవము, ఔదార్యము, ఆదరము అన్నియునున్న. అందును దాయాది అన్నభావ ముభయులలో నెవరియందు నెలకొన్నను ఇకవిన్నవింప వలసినదేమున్నది? అప్పుడాశీస్సులు అభిశంసనములుగనే తోచును. అట్టి వైమనస్యమునకు కించిత్తుకూడ అవకాశములేని చిత్తశుద్ధితోమా యిరువురి యనుబంధ మేకభూతమైనది. ఇదే మాయిరువురికి గల సంబంధము. ఇంతకంటె ప్రకృత కృతినిగూర్చి ప్రత్యేకించి సమీక్షింప వలసిన అవసరము లేదనుకొందును

శ్రీహరికి చిన్ననాటనుండి పసిపిల్లలకువలె పొగిడించుకొనుట చాలఇష్టము లోపములుచెప్పిన చాలును. మిక్కిలి కోపము, మహాకష్టము. ఈప్రవృత్తి ప్రతి వ్యక్తియందును సహజమే. అసలు పొగడ్తలకు పొం(లొం)గనివాడు లోకమున నెవ్వడుండును? కాని శ్రీహరిలో ఇది కొంత మిక్కుటముగనే నాకు కన్పట్టినది. నేను నేను వానిని పనిగట్టుకొని విమర్శించు చుంటినని వాడుభావింపవచ్చును. ఇది గుణదోష నిరూపణకై ఉద్దేశించినదికాదు. అన్నమాచార్య బాలకృష్ణ సంకీర్తనలపై సిద్ధాంతవ్యాసము గావున అట్టిబాల్యచేష్టలు వానిలోనింకను మారాకు తొడుగుచునే ఉన్నవని తెలుపుటమాత్రమే. ఇవి స్వల్పమాత్రమైన స్వభావావిష్కారము. కించిన్మాత్రమైన తత్త్వరూప నిరూపణము. రేఖామాత్రమైన ఒక అవగాహన, అంతమాత్రమే. అంతకుమించి నిందించుటగాని ప్రశంసించుటగాని ప్రస్తుతధ్యేయముకాదు.

శ్రీహరి ఎంతోపట్టుదల కలవాడని ముందేతెల్పియుంటిని. ఈ పట్టుదలతో ఇంకను ఎంతోవిజ్ఞానము నార్జించి చదువులలో పదవులలో అత్యున్నత శిఖరము లధిరోహించుటయేగాక భవితవ్యమును భవ్యముగా తీర్చుకొనుటకు, తనయాశయములను త్వరలో నెరవేర్చుకొనుటకును సర్వేశ్వరుడు సర్వవిధముల సహకరించి తీరునని నాసంకల్పము. ప్రస్తుతము బలిజేపల్లి లక్ష్మీకాంతముగారి రచనలపై పిహెచ్.డి., చేయుచున్న శ్రీహరి అతిత్వరలో తన సిద్ధాంతవ్యాసమును ముగించి శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయమునకు సమర్పింపగలడని ఆశించుచున్నాను. నేడుహిందూధర్మ రక్షణసంస్థ ప్రచారకార్యకర్తగా ఉద్యోగమును నిర్వహించు శ్రీహరి ధర్మబుద్ధికి తగిన సత్కర్మసిద్ధిని సంఘటించి వాని ఆశయమున కనుగుణమగు ఆశ్రయమును శ్రీ వేంకటేశ్వరుడు కలిగించుగాకయని భావించుచు నింతటితో ఈనాప్రస్తావనను విరమించుచున్నాను.

నిత్యశుభాశీస్సులతో నీయోగక్షేమ ప్రసక్తినిగాంక్షించు నీ సహోదరుడు

డా॥ మల్లెల గురవయ్య,
తెలుగుశాఖాధ్యక్షులు,
బి.టి. కళాశాల మదనపల్లె

# అంజలి

ఎం.ఏ. తెలుగు విద్యార్థిగా ఉండేటప్పుడు నాపట్ల అవ్యాజ శిష్యవాత్సల్యం చూపడం మాత్రమేకాకుండా, ఎం.ఫిల్ పరిశోధన చేయడానికి అవకాశమిచ్చినవారు ఆచార్య జి. యస్. రెడ్డిగారు,

'తాళ్లపాక అన్నమయ్య బాలకృష్ణ సంకీర్తనలు-ఒక పరిశీలన' అనే అంశాన్ని ఎన్నుకొని పరిశోధన చేయడానికి అనుమతించినవారు డాక్టర్ జాస్తి సూర్యనారాయణగారు,

నా పరిశోధనకు పర్యవేక్షక బాధ్యతను వహించినవారు డాక్టర్ కె. సర్వోత్తమరావుగారు,

లఘుసిద్ధాంత వ్యాసరచనా ప్రణాళికాంశాలను మాకు బోధించినవారు డాక్టర్ మద్దూరి సుబ్బారెడ్డిగారు, డాక్టర్ జి. నాగయ్యగారు, డాక్టర్ కేతు విశ్వనాథరెడ్డిగారు, శ్రీ పి. సి. నరసింహారెడ్డిగారు, డాక్టర్ పి. నరసింహారెడ్డిగారు.

నా లఘుసిద్ధాంత వ్యాసాన్ని చదివి తమ అమూల్యాభిప్రాయాలను ప్రసాదించిన ఆచార్య డా॥ జి. నాగయ్యగారు, హిందూధర్మరక్షణసంస్థ కార్యదర్శి శ్రీ సముద్రాల లక్ష్మణయ్యగారు, ప్రాచ్యకళాశాల (ఓరియంటల్) కళాశాల, తిరుపతి తెలుగు శాఖాధ్యక్షులు శ్రీ డి. నాగసిద్ధారెడ్డిగారు, నా పరిశోధనను ప్రోత్సహించి ప్రస్తుత గ్రంథముద్రణ విషయంలో ఎంతో శ్రమతీసికొన్న మా అన్న డాక్టర్ మల్లేల గురవయ్యగారు, శ్రీ కామిశెట్టి శ్రీనివాసులురెడ్డిగారు, మిత్రులు శ్రీ ఎం. సుధాకరరెడ్డిగారు, శ్రీ పి. వి. రమణగారు,

ముఖ్యంగా పుస్తకాల్ని సమీకరించడంలో సర్వవిధముల సహకరించిన సహృదయులు సాహిత్య శిరోమణి శ్రీ సముద్రాల లక్ష్మణయ్యగారు, కుమారి పి. లీలావతమ్మగారు,

ఈ సిద్ధాంత వ్యాసాన్ని సుందరంగా తీర్చిదిద్దడంలోనూ విశ్వవిద్యాలయా నికి ప్రతుల్ని వ్రాసి యివ్వడంలోనూ ఎంతో శ్రమించిన ఆత్మమిత్రులు శ్రీ మని గోటి మురళీ (కృష్ణమూర్తి) గారు,

ప్రస్తుత గ్రంథముద్రణకు ఆర్థిక సహకారాన్ని అందించిన తిరుపతి తిరుమల దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీ యస్. లక్ష్మీనారాయణ ఐ.ఎ.ఎస్ గారు, ఎక్స్పర్ట్ కమిటీవారు.

ముఖచిత్రాన్ని ఎంతో సుందరంగా అర్థవంతంగా చిత్రించి ఇచ్చిన పేట శ్రీగారు, సకాలంలో సర్వాంగ సుందరంగా ముద్రించి ఇచ్చిన విజయ భారతిప్రెస్ అధినేతలు శ్రీ ఎస్. కృష్ణారెడ్డిగారు, శ్రీ జయప్పరెడ్డిగారు, ఇంకా సుహృద్వరులైన ఎందరెందరో అందరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతాంజలులు సమర్పించుకుంటున్నాను.

మల్లేల శ్రీహరి.

# ప్రస్తావన

ఆంధ్రవాగ్గేయకారుల్లో అన్నమాచార్యులు అగ్రగణ్యులు. సంకీర్తనాత్మక సాహిత్య రచన చేసిన వారిలో అన్నమాచార్యులే ప్రసిద్ధుడు. శబ్దాను శాసన జ్ఞానం, అభిధాన ప్రవీణత, ఛన్దః ప్రభేదవేదిత్వం, అలంకార కౌశలం, రస భావ పరిజ్ఞానం, దేశస్థితి చాతురి, అశేష భాషా విజ్ఞానం, కళాశాస్త్ర కౌశలం మొదలగు లక్షణాలన్నీ ఈయనలో పరిపూర్ణంగా ప్రతిఫలించాయి. సాళువ నరసింగరాయల సమకాలికుడైన యితడు తన పదహారవ సంవత్సరము నుండే 'ఆడిన మాటెల్ల అమృత కావ్యముగ, పాడిన పాటెల్ల పరమ గానముగ' సంకీర్తనలు రచించి ఆంధ్ర భాషకు ఎనలేని సేవ చేసినాడు. సంకీర్తనా చార్యుడుగా, పద కవితాపితామహుడుగా, హరికీర్తనా చార్యుడుగా ప్రసిద్ధికెక్కిన తాళ్ళపాక అన్నమాచార్యులు శ్రీ వేంకటేశ్వర స్వామి నందకాంశంలో అవత రించాడని ప్రతీతి. ఈయన యోగ, వైరాగ్య, శృంగార మార్గాల్లో ముప్పయి రెండువేల సంకీర్తనలు రచించినట్లు 'పరమ తంత్రములు ముప్పదిరెండువేలు' అనే చిన్నన్న మాట వల్ల తెలుస్తుంది. ఈయన అనేకక్షేత్రాధిదేవతల్ని సందర్శించి కీర్తించాడు. ఏ దైవాన్ని పేర్కొన్ననూ తుది చరణంలో వేంకటే శ్వరునితో ముడిపెట్టడం ఆయన జీవిత సిద్ధాంత లక్ష్యం. కేవలం సంకీర్తనల్నే గాక ప్రవిమల ద్విపద ప్రబంధరూపంలో ఒక ద్విపద రామాయణాన్ని రచించాడు. అంతేకాకుండా వాల్మీకి రామాయణాన్ని కూడా సంకీర్తనాత్మ కంగా రచించినట్లు చిన్నన్న అన్నమాచార్య చరిత్రలో పేర్కొన్నాడు. భక్తి భావభరితంగా 'శృంగారమంజరి'ని, పండ్రెండు శతకాలను రచించాడు. అందులో ఆఖరుగా 'వేంకటేశ్వరా' అనే మకుటంతో ఉన్న శతకం ప్రస్తుతం లభ్యం. ఇంతేకాకుండ సంస్కృతంలో వేంకటాచల మాహాత్మ్యాన్ని, సంకీర్తన లక్షణాన్ని గూడా రచించినాడు. ప్రస్తుతం మనకు లభ్యమయ్యే పధ్నాలుగు వేల పై చిలుకు సంకీర్తనల్లో కొన్ని సంస్కృత కీర్తనలు కూడా వున్నాయి.

నందవరీక స్మార్త కుటుంబంలో పుట్టడం చేత అన్నమయ్య జన్మతః అద్వైతి. పరంపరాగతంగా వచ్చిన ఈ అద్వైత వాసన ఈయన రచనల్లో

అక్కడక్కడ చోటు చేసుకుంది. పరతత్త్వ విషయంలో అద్వైత, విశిష్టా ద్వైతాలకు అంత భేదం లేకపోవచ్చు. కానీ ఈయన పాటించింది మధ్య వైష్ణవం కాబట్టి ఎన్నో సంకీర్తనల్లో అద్వైతాన్ని ఖండన కూడా చేసి ఉన్నాడు. ఏకాత్మవాదాన్ని ఖండిస్తూ

'ఏకాత్మ వాదులారా యిందుకేది వుత్తరము'
(అధ్యాత్మిక సంకీర్తనలు సంపుటము ౨ 253)

అనే కీర్తనలో

పాప మొక్కడు సేసితే పాపులే యిందరుఁగావలదా
చూప దేవుడొక్కఁడైతే సురలిందరుఁగావలదా

అని అన్నాడు. అట్లే అహం బ్రహ్మాస్మి తత్త్వాన్ని ఆక్షేపిస్తూ

'తానే దైవమైతే తపమేల జపమేల
పూని సారె పూజించే పూజలేల'
(అధ్యాత్మ సంకీర్తనలు సంపుటము౨ 415)

అని వేంకటేశ్వర పరంగా కీర్తించాడు. ఇట్లా అద్వైతాన్ని ఆక్షేపించినా తనకు తెలియకుండానె అనేక సందర్భాలలో అద్వైతభావనగల కీర్తనల్ని ఆలాపించాడు. ఇట్టి విరుద్ధ భావాలను విభిన్న సందర్భాలలో ప్రకటించినా ఇతడు ప్రత్యేకించి ఏ మతానికి చెందని మహాయోగి అయిన పరమవైష్ణవ భక్తునివలె వర్తించాడు. అన్నమయ్య తన ఇష్ట దైవాన్ని చెలికాడుగా, ప్రాణ విభుడుగా భావించి పరోక్షదైన్యంతో స్వామి దోషాలను కూడా ఎత్తి చూపి దెప్పి పొడిచినాడు. కొన్ని కొన్ని సందర్భాల్లో తాను తల్లిగా, తనయుని ముందలించి నట్లు అనేక కీర్తనలు వ్రాశాడు. ముఖ్యంగా ఈ వాత్సల్యభావం బాల కృష్ణ సంకీర్తనల్లో పరాకాష్ఠనందుకొన్నది. అన్నమయ్య బాలకృష్ణుని లీలల్ని వర్ణించిన విధానం గణనీయం. పోతన తన భాగవతంలో శ్రీకృష్ణుని బాల్యక్రీడలను ఎంతో మనోరంజకంగా అభివర్ణించిన విషయం విదితమే. కానీ అన్నమయ్య ఏవిధంగా బాలకృష్ణుని అభివర్ణించాడో, ఆయన లీలలతో తాను ఏ విధంగా తాదాత్మ్యాన్ని పొందాడో మనం తెలుసుకోవాలంటే అట్టి బాల్యక్రీడలకు సంబంధించిన సంకీర్తనల నన్నిటిని ఒక చోట సమీకరించి వాటిని సమీక్షించ వలసిన ఆగత్యమెంతైనా ఉంది. ఇట్టి ప్రయత్నం ఇంతవరకు జరుగ లేదు. అందువల్లనే బాలకృష్ణ సంకీర్తనలను పరిశీలనకు తీసుకోవడం జరిగింది.

# 3

శ్రీ కృష్ణుని బాల్యాన్ని అత్యద్భుతంగా భావించిన వాళ్ళలో లీలాశుకుడు సుప్రసిద్ధుడు. *'మేము శైవులమే. మిక్కిలిగా మేము పంచాక్షరీమంత్రాన్ని జపిస్తాం. కానీ నా మనస్సు ఎల్లప్పుడు అగిసెపూలవంటి కాంతితో చిరునవ్వులు చిందులాడే గోప వధూ కిశోరాన్నే ధ్యానిస్తూ ఉంటుంది'. అని బాలకృష్ణునిపై తనకుగల అతిశయ భక్తిభావాన్ని లీలాశుకుడు ప్రకటిస్తూ ఎవ్వరూ ఊహింపని రీతిగా బాలలీలల్ని అభివర్ణించాడు. 'త్వచ్ఛైశవం త్రిభువనాద్భుతం' 'చాపల్య మేతి నయనం తవ శైశవేనః', 'లీలా కిశోరముపగూహితు ముత్సుకోఽస్మి' 'బాలే విలోలే దృశౌ వాచః శైశవ శీతలాః', 'ఆసీత్ కిశోర మయం అంబ జగత్త్రయంమే', 'మాధుర్యా దపి మధురం మన్మథ తాతస్య కిమపి కైశోరమ్' 'బాలం విలాస నిధిం అకలయే కదాను', 'బాలోఽయ మభ్యుదయతే మమ లోచనాయ', 'విలోకయ విలోచనామృతో తమహో మహచ్ఛైశవమ్', 'చాపల్యేన వివర్ధమానంచిన్తానస్తవ శైశవే' 'జయ జయ బాలకృష్ణదేవ' అని ప్రథమా శ్వాసంలో బాలకృష్ణునిపై తనకుండే మక్కువను ప్రకటిస్తూ ఫలించిన అమానుష బాల రూపముగల కృష్ణునియందు స్థిరభక్తి కల్గినచో మోక్షమే తనముందు చేతులుకట్టుకొని నిలుచునని, ధర్మార్థకామములే సమయమునకు వేచి ఉండునని వివరించాడు.

ద్వితీయా శ్వాసంలోకూడా శ్రీ కృష్ణుని బాల్యచేష్టల్ని ఎన్నో రకాలుగా ఊహిస్తూచేసిన రచనలు అద్వితీయములు. అనన్యసాధ్యములు. మచ్చునకు ఒకటి రెండు ఉదాహరణాల్ని చూతము.

''మాతః కింయదునాథ దేహి చషకం కింతేన పాతుంపయ
స్తన్నాస్త్యద్యకదాస్తి వానిశినిశా కావాఽన్ధకారోదయః
అమీల్యాక్షియుగం నిశాప్యుపగతా దేహీతిమాతుర్ముహు
ర్వక్షోజాంశుక కర్షణోద్యతకరః కృష్ణ స్స పుష్ణాతునః

శ్రీ కృష్ణ కర్ణామృతము ద్వితీయా శ్వాసము 60

---

* శైవా వయం నఖలు తత్ర విచారణీయం
పఞ్చాక్షరీ జపపరా నితరాంతథాపి
చేతో మదీయ మతసీకుసుమావ భాసం
స్మేరాననం స్మరతి గోప వధూకిశోరమ్ 24

శ్రీ కృష్ణ కర్ణామృతము ద్వితీయా శ్వాసము పుట 76

అమ్మా! ఏమిరా కృష్ణా! నాఆపు కోరయేదీ ఇటులిమ్ము, ఎందుకురా? పాలు త్రాగవలె. 'పాలులేవే. అయిన ఎప్పుడుండును? రాత్రికి. రాత్రి యనగానే రెండుకన్నులు గట్టిగామూసికొని అమ్మా రాత్రికూడ వచ్చినది. నా పాలగిన్నె నియ్యవేయని మకురుసేయుచు యశోదపైఁట కొంగును బట్టి లాగుచున్న కృష్ణుదు మమ్ము బ్రోఁచుగాఁక" అని కవి ఈశ్లోకంలో యశోదా కృష్ణుల ప్రశ్నోత్తరాల్ని మనోహరంగా వర్ణించాడు.

రామోనామ బభూవ హుంతదబలాసీతేతిహుంతాంపితు
ర్వాచాపఞ్చ వటీతటే విహరతస్తస్యా హరద్రావణః
నిద్రార్థం జననీ కథామితి హరేర్హుంకారతః శృణ్వతః
సౌమిత్రే క్వధనార్ధనుర్ధనురితి వ్యగ్రాగిరః పాన్తునః

శ్రీ కృష్ణ కర్ణామృతము ద్వితీయా శ్వాసము 72

కృష్ణుని నిద్రపుచ్చుట కొరకు యశోద కథను చెప్పుచు "అబ్బాయీ! రాముడను నొకరాజుండెను. అతనికి సీతయను భార్యగలదు. వానిని తండ్రి భార్యతోఁగూడ నడవికంపెను. వాడు పంచవటి దగ్గర మెలఁగుచుండ అచ్చట సీతను రావణుఁడను వాఁడెత్తుకొనిపోయె నననంతలో 'లక్ష్మణా! విల్లు, విల్లు తేతెమ్మ' అను కృష్ణుని తొందరతోఁగూడిన మాటలు మాకు సేమముల్ నిచ్చు గాక" అని కవి ఈ శ్లోకంలో కృష్ణుని పూర్వజన్మ అయిన రామావతారాన్ని ప్రసక్తికి తెచ్చాడు.

# ఉపక్రమణిక

భారతీయ సాహిత్యమంతా మతానుబంధి. మతాన్ని తప్పించిన సాహిత్యం చాలాతక్కువ. భగవంతుని దివ్యలీలా వైభవాత్మక రచనలకి వ్యాప్తి, ఖ్యాతి కలగడానికి ఇదీ ఒక కారణం. శ్రీ మన్నారాయణుని అవతారాలలో ఒకటి అయిన కృష్ణావతారానికి ప్రాధాన్యమిచ్చే కృష్ణాత్మకవాఙ్మయం భారతీయ భాషలన్నింటిలోనూ ఎక్కువగా కనిపిస్తుంది. వీటిలో స్తోత్రవాఙ్మయం పరిగణించ దగ్గది.

సంస్కృత స్తోత్ర సాహిత్యంలో జయదేవుని (7వ శతాబ్దం) 'గీత గోవిందం' సుప్రసిద్ధం. ఇందులో రాధాకృష్ణ ప్రణయలీలకే అధిక ప్రాధాన్యం. ఇక పదమూడవ శతాబ్దికిచెందిన లీలాశుకుని "కృష్ణ కర్ణామృతం"లో శ్రీ కృష్ణుని దివ్యలీలాభివర్ణనం ఉన్నప్పటికీ వాత్సల్యభక్తికే అందులో ఎక్కువ ప్రాముఖ్యం ఈయబడింది.

హిందీలో వల్లభ సంప్రదాయానికి చెందిన పదునాల్గవ శతాబ్దివాడయిన సూరదాసు తన రచనల్లో బాలకృష్ణుని బాల్యలీలలకు, వాత్సల్యభక్తికి ప్రాధాన్యం ఇచ్చాడు.

తమిళంలో భక్తిప్రపత్తిమార్గాలను ప్రబోధించిన పన్నిద్దరాళ్వార్లు భగవంతుని ఆదేశంచేత ఆవిర్భవించినవారే వారిలో పెరియాళ్వార్ నామాంకితులైనవారు విష్ణుచిత్తులు. గోదాదేవికి భావనాప్రకర్షచేత గోపీత్వం కలిగినట్లే ఈ ఆళ్వార్‌కు భాగవత పఠనంచేత యశోదతో తాదాత్మ్యం లభించింది. ఈలాంటి తాదాత్మ్యంతో తమిళభాషలో నాలుగువందల అరవై ఒక్కపాటలు వ్రాశారు. అదియే తిరుమొళి అనేగ్రంథం. ఇందులో 'నీరాట్టం' పేరుతో శ్రీ కృష్ణుని స్నానం చేయించే ఘట్టంలో వాత్సల్యభక్తి వర్ణితం. గరుడాంశలో జన్మించిన విష్ణుచిత్తునికి అధ్యయనాదులు లేకుండానే అన్నివిద్యలు కరతలామలకాలయ్యాయి. శ్రీ కృష్ణునిపై ఇతనికిగల స్నేహభావం మిక్కిలి చమత్కారమైనది. 'తిరుమొళి' లో బాలకృష్ణుని క్రీడలు మధురాతిమధురంగా భావింపబడ్డాయి. విష్ణుచిత్తుడు తానే యశోదగామారి చమత్కార మానసికస్థితిలో బాలకృష్ణుని భావించిన పద్ధతి అద్వితీయం. ప్రస్తుతం 'నీరాట్టం' గ్రంథంలోని పదిపాటల సారాంశాన్ని సమీక్షించడం ఎంతైనా అవసరం. ఆ పాటల సారాంశమిది.

కృష్ణా! వెన్నతింటావు. ఒంటినిండా పూసుకుంటావు. అంతటితో ఆగుతావా! వీధుల్లోతిరిగి ఆదుమ్మంతా ఒంటినిండా పూసుకుంటావు. నీ ఒళ్ళంతా ఒకేకంపు అధాఅని దూరంగా పడుకుంటావా? వచ్చి నాపక్కలో చేరుతావు. ఆవాసనంతా నాఒంటికి పట్టిస్తావు. ఏమైనాసరే నిన్నిరాత్రి నా పక్కలో పడుకోనియ్యను. మరి చక్కగావచ్చి తలంటు పోసుకో, వేడినీళ్ళు కాచాను. సీకాయపొడి పులుసు సిద్ధంచేశాను. యోగులుకూడా స్వప్రయత్నం చేత నిన్ను పట్టలేరంటే నేనుపట్టగలనా? మరి త్వరగారా నాయనా! నీ అల్లరి పనులతో విసుగెత్తిపోతున్నాను. దూడచెవుల్లో కండచీమల్ని పెట్టి కరిపిస్తావు. అవిదూరంగా పారిపోతాయి. మరిపాలెలా వస్తాయిరా! నువ్వు వెన్నముద్దలు ఎలాతింటావో చూస్తాను. ఒకరోటి పూపుతో (బాణంతో) మద్దిచెట్లని నేల గూల్చావు. అంతటి ఆశ్చర్య చేష్టితుడికి ఈ అల్లరి యేమిరా బాబూ! ఈ వేళ నీ పుట్టినరోజు. తలంటుకోవడానికి రావా? నువ్వు పూతనని చంపావు. శక టాసురునీ చూర్ణం చేశావు. నేనెంత భయపడ్డానో తెలుసా? వెంటనే నిన్నెత్తు కొని పాలిచ్చాను. నువ్వు తలంటుకున్నాక తింటావని పిండివంటలు కూడా చేశాను. పాలు చక్కగ కాచాను. అదిగో లేతనై ఎర్రనై మృదువైన కుచ ప్రరోహలున్న అమ్మాయిలు నిన్ను చూచి నవ్వుతున్నారులే. మరి తొందరగా తలంటుకో. గోపికలు ఉయ్యాలలో పడుకోబెట్టిన పిల్లల్ని గిల్లి ఏడి పిస్తావు. కొంచెం పెద్దవాళ్ళయితే కనురెప్పలు విరుచుకొని 'బూ' అంటూ భయపెట్టి ఏడి పిస్తావు. నీతో వేగేదెలారా బాబూ! చిక్కనిపాలు, గడ్డపెరుగూ, తరచి వుట్లల్లో పెట్టిన వెన్న నువ్వు పుట్టిన దగ్గర నుండి కనిపించటమే లేదు. ఎపుడో అన్నీ అరగించి వట్టి కుండలు మిగులుస్తావు. ఎవరికైనా చెప్పుకుంటే సిగ్గు, లోకువ అని నీ అల్లరులన్నీ కడుపులో దాచుకుంటున్నా. ఆవు దూడ తోకకు తాటాకు కట్టి భయపెట్టి పరుగెత్తిస్తావు. పరుగెత్తి పామును పట్టి ఆడిస్తావు. చెట్టు క్రిందికి పడగొడ్తావు. ఎందుకురా ఈ అల్లరంతా? ఈ వేళ నీ పుట్టిన రోజు. ఈ రోజుకైనా బుద్ధిగా వుండు. చక్కగా వచ్చి తలంటుకో. 'గోధూళి ధూసరితమైన నీ 'కోమలగోపవేషం' చూడ్డానికి నాకు ముచ్చటగానే వుంటుంది. కాని వూళ్ళో వాళ్ళంతా ఏమంటారు. ఈ అమ్మకి యింత ఐద్దకం ఏమిటి? పిల్లవాడికి చెంబెడు నీళ్ళయినా పొయ్యాలనుకోదే అని నన్ను నిందించరూ?

అని యిలా ఎంతో స్వాభావికంగా అభివర్ణించాడు. విష్ణు చిత్తులకు ఇట్టి మాతృత్వం ఎలా అబ్బిందో మరి. తనివితీరని ఆ మాతృత్వం పొంగి పొరలగా శ్రీకృష్ణునకు తలంటి చిక్కుతీసి జుట్టులో పూలుముడవాలని ముచ్చట పడి ఎంతగా బతిమలాడుతుందో చూడండి.

కడివెడుపాలు అందరూ చూస్తుండగా కుండతోనే తాగుతావు. చూచే వాళ్ళంతా నవ్వుతున్నారు. అవుల్ని తీసికొని అడవంతా తిరుగుతావు. అలసి పోతావు. శ్రమనుపోగొట్టే వేషధులైనా ఎరుగవు. నీ గుణాన్ని తలచుకుంటే మాత్రం భక్తుల శ్రమ అంతా హరిస్తావు. నాయనా! సంపంగి పూలు ముడు స్తాను. రావా? మల్లెపూలు ఎంత బాగున్నాయో ఇలారా అలంకరిస్తాను. భక్తుల్ని అనుగ్రహించడానికి పరమ పదాన్నుండి శ్రీ రంగానికి వచ్చి పవ్వ ళించావా! స్వామీ! నీ అల్లరి పనులు అన్నీ యిన్నీ కావు. నీ వయస్సును మించిన పనులు చేస్తావు. మేడలు రెండవ అంతస్తుకు కూడా ఎగబ్రాకి అక్కడ ఊరికే ఉంటావా? వయస్సు వచ్చిన అమ్మాయిల చీరలు లాగుతావు. రవికెలు చించుతావు. ఇంత అల్లరి పనులు ఎందుకురా చేస్తావు. అంతా ఏమంటారు. పోనీ చిన్నవాడవా. సంసారుల పాపాల్ని పారద్రోలడానికి వేంకటాచలంపై అవతరించిన స్వామివి గదా! అద్దంలో చూచుకో. నీ ముఖం ఎంత అందంగా వుందో. వంపులు తిరిగిన కనుబొమ్మలూ, చక్కని ముఖం నల్లని చొక్కనొక్కల ముంగురులు, ఆ చక్కని జుట్లో పూలు పెట్టుకుంటే ఎంత బాగుంటుంది. ఇవిగో దవనం మరువము. చక్కగా అలంకరిస్తాను. ఇటురా. ఆడుకునే పసిబాలికల్ని ఎందుకురా బాధిస్తావు. బాబూ! నువ్వు రామావతారంలో శూర్పణఖ ముక్కు చెవులూ కోశావట. రావణుని పది తలలూ గిల్లి పారవేశావట. ఇప్పుడు మాత్రం తక్కువేమిటి? బకాసురుణ్ణి నోరుపట్టుకొని చీల్చేశావు. కువలయా పీడాన్ని శృంగ భంగం చేశావు. వెన్న తిన్నావని నేను కొట్టానని కోపగించుకున్నావా? ఇంకెపుడూ కొట్టను తిట్టను. నల్ల కలువలు అలంకరిస్తాను. రావా! నప్పిన్నకోసం ఏడు ఎడ్లతో పోరాడావా? కంసుని చంపావా! అతి మానుష చేష్టలు చేసే నా స్వామీ! పొన్న పుష్పాలివిగో అలంకరిస్తాను. నువ్వు కుంభ నృత్యం ఎంత చక్కగా చేస్తావు. ఆ నృత్యం చేయ కలిగినంత తేలికగానే హిరణ్యకశిపుని వక్ష స్థలాన్ని గోళ్ళతో చీల్చేస్తావు. నీ అఘటిత ఘటనా సామర్థ్యం ఎలా పొగడగలనురా? శ్రీమాలికుడు నీ స్నేహి తుడు. అయితే యేమి? భక్తుల్ని బాధిస్తున్నాడు. వాణ్ణి యెలా చంపాలా అని ఆలోచించి చక్రం ఆటలో వాడి చేత్తో వాడే చచ్చేలా చేశావు. ఎంతటి జాణవురా నువ్వు! ఏది యిలారా ఈ విరజాజులు నీ తలలో అమర్చనీ. పరమపదంలో నిత్య సూరులు సేవించే నువ్వు ప్రళయకాలంలో చిన్న మర్రి ఆకుపై ఎలా పవళిస్తావో. నీ చేష్టలు ఆశ్చర్యకరాలు. నీ తలలో నీలోత్పలాలు అలంకరించి చూడాలని ముచ్చటపడుతున్నాను. నా సరదా తీర్చవూ. ఇలా

అంటూ పొగుడుతూ, బుజ్జగిస్తూ, ఆక్షేపిస్తూ, కోపగిస్తూ చిన్ని కృష్ణుని జుట్లో పూలు ముడిచిన విష్ణుచిత్తులు యశోదా మూర్తియే కాదా. ఈ పూలు ముడిచే పది పాటలే 'పూచ్చూట్టల్'.

తలంటు అయింది. పూలు ముడిచింది. అపుడతని ముఖం చూస్తె తనే దిష్టి కొట్టేలా వుంది. ఇంక పైవాళ్ళు చూస్తె, అభావన కలగడంతో వెంటనే కృష్ణుడికి రక్ష పెడ్తోంది యశోద- కాదు ఆ రూపంలో వున్న విష్ణు చిత్తులే. భగవంతునికి కూడా రక్ష పెట్టేవారు కనుకనే వీరు పెరియాళ్వారు (పెద్ద ఆళ్వారు) కాగలిగారు. ఎన్నెన్నో దివ్య లీలలు ప్రదర్శించిన చిన్ని కృష్ణునికి ఎక్కడ దృష్టిదోషం తగులుతుందో అని భయపడి వీరు పల్లాండు (మంగళం) పాడారు. ఇదే 'కాప్పిడల్' అనే పాటల గ్రంథం. అసుర సంధ్యా కాలంలో క్షుద్ర దేవతలు సంచరించే స్థలాల్లో నిలువ వద్దని హెచ్చరిస్తూ అతని దివ్యత్వాన్ని గుర్తుచేస్తూ పాడిన పాటలు.

బ్రహ్మాది దేవతలు కృష్ణుని సేవించడానికి 'తిరువెళ్ళరై' క్షేత్రానికి వచ్చి వేచియున్నారని, సంధ్యాసమయరక్ష స్వీకరించుమని అతనిని కోరుతుంది యశోద. సంధ్యా సమయంలో పాలు ఇచ్చుటకు వచ్చిన ఆవులు దూడల్ని తలుస్తూ అరుస్తున్నాయి. అలాగే నిన్ను నేను తలుస్తూంటే నాకూ స్తన్యం అభివృద్ధి చెందింది. దయచేసి దగ్గరగారా. ఈ సంధ్యా సమయంలో క్షుద్ర దేవతలు తిరిగేచోట నిలువకు. గోపబాలికలు బొమ్మరిళ్ళు కట్టుకొని గుజ్జన గూళ్ళు ఆడుకొంటూ బొమ్మల పెళ్ళిళ్ళు చేస్తుంటే అవన్నీ పాడు చేసి వారు నాతో చెప్తె నేను శిక్షిస్తానని పారిపోయావా బాబూ! అయ్యో! అన్నం కూడా తినలేదే. ఎంత ఆకలి వేస్తోందో. ఏమీ అనసులే బాబూ! తొందరగా రా. గొల్లపడుచులంతా వచ్చి వాళ్ళ కళ్ళల్లో ఇసుక చల్లావనీ వారిని అల్లరి పెడు తున్నావనీ కాలితో తన్నావనీ ఏడుస్తూ మొరపెట్టుకుంటున్నారు. ఎందుకురా ఈ అల్లరి పనులు. నువ్వు త్రిలోకాధిపతివి. అల్లరి పిల్లలతో తిరిగితే వాళ్ళు చేసే అల్లరంతా నువ్వు చేస్తున్నావని నిన్నే అంటారు. నీ కళ్యాణ గుణాల్ని నేను కీర్తిస్తాను. సంధ్యారక్ష పెడతాను. నా మాట విని తొందరగా రా. దిష్టి తీస్తాను

అంటూ దిష్టితీయడానికి కృష్ణున్ని ఆహ్వానిస్తున్న మాతృమూర్తి విష్ణు చిత్తులు తాను చరితార్థులు కావడమే కాదు, మనల్ని కూడా మధురభక్తిలో ముంచెత్తారు. ఇది భక్తి మార్గంలోని విశిష్టత.

ఇక కన్నడంలో బాలకృష్ణుని లీలలకు ప్రాధాన్య మిస్తూ లెక్కలేనన్ని కీర్తనలు వ్రాసినవారు హరిదాసులు. ఈ హరిదాస వాఙ్మయం నరహరితీర్థుల వారి కాలం నుంచి ప్రారంభమై శ్రీపాదరాయలకాలంలో రూపురేఖలు సంత రించుకొని వ్యాసరాయల యుగంలో పరిణతి పొందిందని కన్నడ పరిశోధకు లంటారు. ద్వైతులు విఠలారాధకులు. విఠలుడు సాక్షాత్ కృష్ణుడు. కాబట్టి శ్రీకృష్ణుని బాల్య లీలలను హరిదాసులందరూ తనివితీర వర్ణించారు. అయినా వారిలో పదునాల్గవ శతాబ్దానికి చెందిన పురందరదాసు ప్రసిద్ధులు.

పురందరుడు బాలకృష్ణుని లీలలను ఎట్లా అభివర్ణించాడో స్థాలీపులాకంగా ఒకటి రెండు సంఘటనలను ఈ ఉపక్రమణికలో ఈ సందర్భాన సమీక్షించడం సముచితమే అనుకొంటాను. మచ్చునకు ఒకటి రెండు సన్నివేశములు.

యశోద తనబిడ్డను నిద్రపుచ్చునపుడు ఎంతకీ నిద్రపోకపోతే భయపెట్టి నిద్రపెడుతున్న సందర్భము.

కన్నయ్యా! ఇదిగోచూడు. బూచివచ్చింది. నీవువెంటనే పాలుతాగి సద్దుచేయక పడుకో. మన గోకులానికి నాలుగుముఖాల బూచియొకటి వచ్చిందట. రేపల్లెలోని పిల్లల్ని హింసించి తనవెంట తీసుకొని పోవడానికి. అదిగో కాచుకు కూర్చుంది. అంచేత వెంటనే కళ్ళుమూసుకొని పడుకో. అంతేకాదు సుమా. ఈవైపుచూడు మూడుకళ్ళ బూచిఒకటి వూరూరూ చుట్టివస్తూ అల్లరిపిల్లల్ని వెంటతీసుకొని వెళ్ళడానికి గుమ్మం వాకిట నిలుచుంది. అందుచేత వెంటనే కళ్ళుమూసుకొని పడుకో. మరి అటుచూడు. ఒళ్ళంతా కళ్ళున్నఅందాల బూచి ఒకటి బంగారంలాంటి పిల్లల్ని కళ్ళార్పి ఎత్తుకొనిపోవడానికి కాచుకు కూర్చుంది. ఈపక్కచూడు. ఆరుముఖాలబూచి ఒకటి పన్నెండుకళ్ళతో గొంతెత్తి ఏడ్చే బిడ్డల్ని లాగిదూరంగా ఎత్తుకొనిపోవడానికి నిలిచివుంది. అంతేకాదు నాయనా! అదిగో అచెట్టుమీద భయంకరమయిన బూచిఒకటి బిడ్డల్ని పురందర విఠలునికి అప్పగించడానికి సిద్ధంగావుందట. అంచేత నీవుపడుకో."

ఈపాట పిల్లల్ని భయపెట్టి నిదరపుచ్చేపాటలాగా కనిపించినా ఇందులో విశేషార్థాలుఎన్నో గోచరిస్తాయి. కృష్ణుడు సాక్షాత్ శ్రీమన్నారాయణుడే. ఆవిష్ణు స్వరూపుని సేవించడం కోసం నాలుగు ముఖాల బూచిఅంటే బ్రహ్మ, మూడు కళ్ళబూచి అంటే శివుడు. ఒళ్ళంతాకళ్ళున్న బూచి అంటే ఇంద్రుడు, ఆరు

ముఖాలచూచి అంటే కుమారస్వామి చెట్టుమీదవున్న కరాళ చూచిఅంటే గరుత్మంతుడు మొదలయిన విష్ణుపరివారం వచ్చిందనే భావాన్ని పురందరదాసు స్పష్టంచేశారు.

కృష్ణుడు రేపల్లెనంతా వుడికించేవాడు. గోపికలందరు కలిసికట్టుగా వచ్చి యశోదతో విన్నవించుకొనేవారు. యశోద మొదట్లో ఏవీ పట్టించుకొనేదికాదు. యశోద పూరుకొనేసరికి గోపికలు గోరంతలు కొండంతలుచేసి చెప్పడం మొదలెట్టారు. యశోద ఓర్పునశించింది. ఒకరోజు కృష్ణుణ్ణి నిలబెట్టి అడిగింది. అపుడు కృష్ణుడు ఇలాఅన్నాడు.

"అమ్మా! నేను ఇంకఏవీ చెయ్యనమ్మా. గోపికలకేసి ఆవిధంగా చూడనమ్మా. అసలుజరిగింది చెబుతాను వినవమ్మా! మనదూడ తప్పిపోతే ఎవరి యింట్లోనైనా దాగిందేమోనని నేను ఇల్లిల్లు వెతుకుతుంటే గోపికలు వాళ్ళ యింట్లో చొరబడ్డానని నీలాపనిందలు వేస్తున్నారమ్మా. నేను నాచెలికాండ్రతో దాగుడుమూతలాడుతూ రకరకాలయిన చీరలుధరించిన గోపికల చీరల్లోదాగితే ఆటలో పట్టుబడనని నేను అనుకొన్నానమ్మా. ఏదోతినేట్టు నేను నోరుకదిపితే వెన్న దొంగాలించానని నోరు చూపమంటున్నారమ్మా. నేను చలికి వొణికిపోతూ కప్పుకొనేందుకు చీరచెఱగు లాగితే గోపికలునన్ను నిందిస్తున్నారమ్మా. చిలుక వున్నట్టుండి నాపైపడితే నేను బెదరిపోయి పక్కనేవున్న గోపికలభుజాలపై పడితే నన్ను తొసేస్తున్నారమ్మా." ఈ కీర్తనలో గోపికలు అనవసరంగా కృష్ణునిపై కొండెములు చెప్పారని నిర్ధారించడం పురందరదాసు ఉద్దేశ్యం.

తెలుగు సంకీర్తనవాఙ్మయంలో మొదట బాలకృష్ణ లీలాభివర్ణనం గావించినవారు తాళ్లపాక కవులు. వారిలో అన్నమయ్య సుప్రసిద్ధులు. పెరియాళ్వార్, లీలాశుకుడు మొదలైనవారి ప్రభావంతో అన్నమయ్య లెక్కకు మించిన కీర్తనలు వ్రాశాడు. రాశిలోనూ వాసిలోనూ ప్రసిద్ధిపొందిన బాలకృష్ణ సంకీర్తనల్ని పరిశోధనాంశముగా ప్రస్తుతం ఎన్నుకోవడం జరిగింది. ఈ

Ref :— పురందరదాసు — బాలకృష్ణుడు డా॥ కె. సర్వోత్తమన్,

సప్తగిరి, ఆగష్టు 1981.

అంశాన్ని గురించి ఇంతకుమునుపు సూత్రప్రాయంగా చర్చించినవారు కొంద రున్నారు. వేటూరి ఆనందమూర్తిగారు "తాళ్లపాక కవుల పదకవితలు—భాషా ప్రయోగవిశేషాలు" అనే గ్రంథంలో వాత్సల్యాసక్తిని (పుట 172) ఉదహరించే సందర్భంలోనూ, దేశిగానం (పుటలు 313, 366) అనే ప్రకరణంలోనూ బాలకృష్ణ సంకీర్తనల గురించి కొంత వివరించారు.

శ్రీ కామిశెట్టి శ్రీనివాసులుశెట్టి 'అన్నమయ్య పాటలు' అనే గ్రంథంలో కొన్ని బాలకృష్ణ సంకీర్తనల్ని పేర్కొని వివరణచేశారు.

యం. సంగమేశంగారు "సూర్‌దాస్ అన్నమయ్య — తులనాత్మక అధ్యయన్" అనే హిందీ సిద్ధాంత వ్యాసంలో అన్నమయ్య బాలకృష్ణ సంకీర్తనల్ని పేరిజు చేశారు.

ఈ పరిశోధనలో రెండు ప్రధానాంశాలు ఉన్నాయి. మొదటిది: అన్న మయ్య బాలకృష్ణ సంకీర్తనల్ని విరడం, రెండవది: అన్నమయ్య బాలకృష్ణ సంకీర్తనల్లో భక్తివిశేషాలు. జానపదగేయఫణితుల్ని విశదీకరించడం. ఈ సిద్ధాంతవ్యాసంలో ఐదుప్రకరణాలున్నాయి.

మొదటి ప్రకరణం ఉపక్రమణిక.

రెండవ ప్రకరణంలో కృష్ణ శబ్ద వ్యుత్పత్తి వేదపురాణేతిహాసాల్లో కృష్ణ శబ్ద ప్రయోగం అన్నమయ్య సంకీర్తనల్లో బాలకృష్ణ కృతుల విశ్లేషణ చేయ బడింది.

మూడవ ప్రకరణంలోభక్తి-భక్తివిభేదాలు, వాటిలో ప్రధానంగా వాత్సల్య భక్తి-సమన్వయం చెప్పడం జరిగింది.

నాల్గవ ప్రకరణంలో బాలకృష్ణ సంకీర్తనల్లోని జానపదగేయ వరుసలు విశదీకరించ బడ్డాయి.

ఐదవ ప్రకరణంలో బాలకృష్ణ సంకీర్తనల్లోని సంగీత విశేషాలు చర్చించ బడ్డాయి.

# శ్రీ కృష్ణచరిత్ర పరిణామం

శ్రీకృష్ణకథ బ్రహ్మ, విష్ణు, బ్రహ్మాండ, బ్రహ్మవైవర్త, కూర్మ, పద్మ, మార్కండేయ పురాణాల్లో శ్రీగర్గ శ్రీదేవి భాగవతాల్లో, భారత, హరివంశాల్లో అభివర్ణింప బడింది. భారత సభాపర్వమునుండి మౌసలపర్వము వరకుగల ఇతివృత్తంలో కృష్ణుని బాల్య లీలాభివర్ణనానికి అవకాశంలేకుండా పోయింది. మార్కండేయ పురాణమున కృష్ణకథాంశము లేవియులేవు గాని అచ్చటచ్చట అతని ప్రసక్తి కల్పింపబడింది. ఇట్లే కూర్మపురాణమునందును కృష్ణుని బాల్యం వర్ణింప బడలేదు. పద్మపురాణమున అనేక సందర్భాల్లో కృష్ణకథా ప్రసక్తి, కొన్నిచోట్ల సంక్షిప్తంగా మరికొన్నిచోట్ల వివరంగా చెప్పబడింది. దశావతార కథనవివరణలో కృష్ణకథాప్రసక్తి వర్ణింపబడింది. ఇచ్చట "గోపికలు కృష్ణుని దుండగములనుగూర్చి యశోదతో చెప్పుకొనగా ఆమె బాలుని రోటికిగట్టి దధిఅమ్ముకొనుటకై వెడలియుండుట ప్రత్యేకము" (185పుట కృష్ణకథ ధారా రామనాథశాస్త్రి)గా అభివర్ణింప బడింది. బ్రహ్మవైవర్త పురాణంలో కృష్ణజన్మ విషయమున భాద్రపద బహుళాష్టమి నిర్దేశింప బడింది. (169పుట కృష్ణకథ ధారా రామనాథశాస్త్రి) ''పూతన, శకటాసుర, తృణావర్త కథలు, విశ్వరూప సందర్శనము, నామకరణ బాల్యక్రీడలు, ఉలూఖల బంధన, యమళార్జున వృత్తాంతములు ప్రసిద్ధ మార్గముననే ఉన్నవి." (170పుట) శ్రీగర్గ భాగవతంలో 'పూతనవధ పర్యంతమునఉన్న వృత్తాంతము లన్నియు ప్రసిద్ధరీతినే ఉన్నవి.' ఇందు పూతన, శకట, తృణావర్తుల పూర్వజన్మ వృత్తాంతములును వివరింప బడినవి. 'బ్రహ్మపురాణమున పూతన వధానంతరము శవదహనాది వృత్తాంతములులేవు. బాల్యవిశేషములలో శకటాసుర భంజనము మున్నగునవి ప్రసిద్ధ రీతినే ఉన్నవి.' (197పుట· కృష్ణకథ) బ్రహ్మాండ పురాణమునందు ''శుభ చిహ్నములు కల్గిన రోహిణీ నక్షత్ర విజయ ముహూర్తంబున జయంతి అనబడు రాత్రియందు అవ్యక్తుడగు నారాయణుడు దేవకియందు ఉదయించె"నని (కృష్ణకథ పుట. 202) పేర్కొనబడినది. ఇట్లు భిన్నపురాణములలో కృష్ణకథా కథనం జరిగినది. పలువురు వాగ్గేయకారులు ఈ కృష్ణకథలను అందులో ముఖ్యముగా అతని బాల్యలీలలను అభివర్ణించి ఆనందముతో ఆలాపించినారు. అట్టివారిలో లీలాశుకుడు, నారాయణతీర్థులు, అన్నమయ్య, పురందరులు మొదలైనవారు ప్రసిద్ధులు.

నారాయణతీర్థులు తన 'శ్రీకృష్ణలీలాతరంగిణి'లో అనేక సందర్భాలలో బాలకృష్ణ ప్రసక్తిని పేర్కొనిఉన్నారు.

"కలయ యశోదే తవబాలం ఖలబాలక ఖేలంలోలం" అను తరంగంలో శ్రీకృష్ణుని కపటమానుష బాలక చరితమును, కనకకందుకఖేలననిరతిని నవనీతచోరత్వమును ప్రస్తావించినాడు. ఇంకా ఎన్నో సందర్భాల్లో అతని బాల భావాన్ని, ఖేలలోలత్వాన్ని ప్రకటించి ఉన్నాడు.

తరిగొండ వెంకమాంబ తన 'శ్రీకృష్ణమంజరి'లో ప్రతిపాదాంతమున 'కృష్ణ!' అని సంబోధిస్తూ శ్రీకృష్ణుని స్వరూపాన్ని ఆపాదమస్తకం ఎంతోహృద యంగమంగా ఆత్మనివేదనతో అభివర్ణించి "విభవావతారముల్ వింతగాదాల్చి పాలుపంచు సరణులెప్పుడు చూపుకృష్ణ" అని అర్థించింది. ఎక్కడా బాల్య లీలలు అని ప్రత్యేకంగా తెలుపకపోయినా తుట్టతుదిగా ఫలశ్రుతిలో మాత్రం "భక్తవత్సలు డౌటపరమ సంప్రీతి పరమ పదంబిచ్చు బాలకృష్ణుండు" అని తనకృతిని సమాప్తం కావించింది. తుట్టతుదిగా పేర్కొన్న 'బాలకృష్ణ' ప్రయో గాన్నిబట్టి మొదటినుంచి వర్ణించిన అన్నివిషయాలలో బాలకృష్ణరూపమే ఆమె మనస్సులో ప్రగాఢంగా పాదుకొనబడిందని ప్రతిపాఠకుడూ గ్రహించాల్సి ఉంటుంది. ఇట్లు ఎందరెందరో రచయితలూ, రచయిత్రులూ, కళాతపస్వులూ వాగ్గేయకారులూ బాలకృష్ణుని లీలల్ని అద్వితీయంగా భావించి అభివర్ణించి ఆలాపించి చరితార్థులయ్యారు. అట్టివారిలో సంకీర్తనాచార్యులైన అన్నమయ్య ప్రసిద్ధుడుకావటంలో ఆశ్చర్యం ఆవంతయులేదు. ప్రస్తుతం అతని బాలకృష్ణ సంకీర్తనల్ని పరిశీలిద్దాం.

సంకీర్తనల్ని పరిశీలించేముందు 'కృష్ణ' శబ్దాన్ని 'బాల' శబ్దములోని వైచిత్ర్యాన్ని విశ్లేషించటంకూడా ఎంతో అవసరం. ప్రస్తుతం కృష్ణ శబ్దానికుండే అర్థాలు సంస్కృత వాఙ్మయంలో ఆశబ్దానికిగల వ్యాప్తిని పరిశీలిద్దాం.

**కృష్ణశబ్ద వ్యుత్పత్తి:-** అమరకోశంలో కృష్ణ శబ్దానికి సంబంధించిన వివ రణలు ఆరుచోట్ల కన్పిస్తాయి.

1. పక్షౌపూర్వాపరౌ శుక్ల కృష్ణౌ (1-11)
2. కృష్ణే నీలాసిత శ్యామకాల శ్యామలమేచకా (1-14)
3. విష్ణుర్నారాయణః కృష్ణో వైకుంఠోవిష్టర శ్రవాః (1-18)

4. గోదావరి భీమరథీ కృష్ణావేణీచ గౌతమీ (1-34)
5. మరీచం కోలకం కృష్ణమూషణం ధార్మపత్తనం (2-35)
6 కృష్ణోపకుల్యా వైదేహీ మాగధీచపలాకణా (2-96)

పై వివరణవల్ల కాలవిభజనం, నీలవర్ణం, విష్ణుస్వరూపుడు, నదినామం, మిరియాలు, రోగాలను హరించేది అనే అర్థాల్లో కృష్ణశబ్దం వాడుకలో ఉన్నట్లు స్పష్టమౌతుంది. మరియు "కృష్ణః సర్వం కరోతీతి కృష్ణః డుకృఞ్ కరణే, దైత్యాః కర్షతీతవా కృష్ణవిలేఖనే కృష్ణవర్ణత్వాత్వా" అనే వివరణవల్ల అన్నింటిని చేసేవాడు, దైత్యులను నలిపేవాడు కృష్ణవర్ణం గలవాడు కృష్ణుడని తెలుస్తోంది.

## వేదాలలో కృష్ణుడు:

వేదాలలో ప్రాచీనమయింది ఋగ్వేదం. ఋగ్వేదంలో అయిదుచోట్ల కృష్ణశబ్దం కన్పిస్తుంది. అందులో కృష్ణుడు విశ్వకాయుని తండ్రిగా[1] ప్రశంసింపబడ్డాడు. కృష్ణుడనేపేరున్న రాక్షసుడు[2] ఇంద్రునికి ప్రత్యర్థిగా పేర్కొబడ్డాడు. వేదమంత్ర ద్రష్టఅయిన కృష్ణనామధారి[3] కూడ ఒకడున్నట్లు మరొక సూక్తం చెబుతుంది. అంశుమతీ తీరంలో కృష్ణుడనేరాజు[4] పరిపాలన సాగించిన కథనం ఇంకొక మంత్రంలో ఉంది. అంతేగాకుండ తపోవ్రతనిష్ఠుడైన కృష్ణుడనేపేరున్న ఋషి[5] మరొకచోట కన్పిస్తాడు.

## ఉపనిషత్తులలో కృష్ణుడు:

ఉపనిషత్తులలో ప్రసిద్ధిచెందిన ఛాందోగ్యోపనిషత్తులో సూర్యపురోహితుడున్నూ అంగిరసవంశీయుడున్నూ అయిన ఘోరనామధారి దేవకీపుత్రుడయిన కృష్ణునికి బ్రహ్మవిద్యను బోధించినట్లు పేర్కొనబడింది.[6]

## పురాణాలలో కృష్ణుడు:-[7]

విష్ణుపారమ్యాన్ని నిరూపించే బ్రహ్మపురాణంలో కృష్ణుని కథలెన్నో కనిపిస్తాయి. వీటిలో దశావతారకథనం ప్రధానం. అలాగే హరితత్త్వాన్ని నిరూపించే పద్మపురాణంలో కంసవధ ఉల్లేఖింపబడింది. శ్రీహరి దివ్యలీలల్ని వివరించే విష్ణుపురాణంలో శ్రీకృష్ణుని బాల్యలీలలు వర్ణింపబడ్డాయి. ఇలాగే కంసవధకు ప్రాధాన్యమిచ్చిన పురాణం వాయుపురాణం. ప్రత్యేకించి భాగవతం దశమ

స్కంధంలో శ్రీకృష్ణుని దివ్యలీలలు బహుధా అభివర్ణింపబడ్డాయి. ఇట్లేనారద, అగ్ని, భవిష్యత్, బ్రహ్మవైవర్త వరాహ కూర్మపురాణాల్లోను కృష్ణచరిత్రకు సంబంధించిన ప్రసక్తి ఉంది.

## ఇతిహాసాలలో కృష్ణుడు:-[8]

రామాయణ భారతాలకు ఇతిహాసాలనే పేరుంది. వీటిలో భారతకథతో కృష్ణునికి ప్రత్యక్ష సంబంధముంది. అందువల్ల అనుషంగికంగా శిశుపాలవధ మొదలైన కృష్ణుని దివ్యలీలలు వర్ణింపబడ్డాయి. అంతేగాకుండా ఖిలపర్వంఅని ప్రసిద్ధిచెందిన హరివంశంలో కృష్ణుని బాల్యలీలలు, దివ్యలీలలు ఎంతో వివరంగా అభివర్ణింపబడ్డాయి.

ఇక అవైదిక మతగ్రంథాల్లోని కృష్ణశబ్దాన్ని పరిశీలిద్దాం.

## బౌద్ధ కృష్ణుడు:-[9]

బౌద్ధమతానికి చెందిన 'సూత్రపిటకం'లో కృష్ణనామం కనబడుతుంది. కానీ ఇందలికృష్ణుడు దేవకీతనయుడైన కృష్ణునిలాగా దివ్యుడుకాడు. దివ్యాదివ్యుడునూ కాడు. అతడు సామాన్యుడయిన రాక్షసుడు.

## జైనకృష్ణుడు:-[10]

జైనమత సిద్ధాంతాలను అనుసరించి జైనులు శ్రీకృష్ణచరిత్రను రచించారు. ఆ గ్రంథంలో కృష్ణుడు జైనుల ఇరవయ్యవ తీర్థంకరుడైన అరిష్టనేమికి సమకాలికుడుగా చెప్పబడ్డాడు.

ఇంతేగాకుండా ఇంకా ఎన్నెన్నో సందర్భాల్లో శ్రీకృష్ణచరిత్ర ప్రస్తావింపబడి ఉంది. ప్రత్యేకించి కృష్ణోపనిషత్తు అనేపేరగాడా ఒక గ్రంథంఉంది. తాత్త్వికంగా కృష్ణశబ్దానికిగల పరమార్థం మొదలైన విషయాలనుగూడా సంగ్రహంగా ఈ అధ్యాయం తుదిలో వివరిస్తున్నాను.

"తిరుప్పావు" అనే గ్రంథంలో శ్రీ భాష్యం అప్పలాచార్యులు 'కృష్ణ' శబ్దానికి ఇచ్చిన వ్యుత్పత్తి ఈక్రింది విధంగా ఉంది.

కృష్-అపరిమితము, ణ-ఆనందము, కృష్ణ-అపరిచ్ఛిన్న ఆనందము. అదియే బ్రహ్మస్వరూపము.

**ఇట్టి పరబ్రహ్మ స్వరూపమైన కృష్ణతత్త్వాన్నే అథర్వ వేదాంతర్గత కృష్ణోపనిషత్తు ఎంతో తాత్త్వికంగా విశదీకరించింది. "ఏదిపరమానందమో అదియే నందుడుగా, యశోదయే ముక్తిగేహినిగా, దేవకియే బ్రహ్మవిద్యగా, వసుదేవుడే నిగమముగా, అనగా ఉపనిషత్తుగా కృష్ణ బలరాములే వేదార్థముగా వర్ణింపబడినది. గోకుల వనమే వైకుంఠవనముగా, అందలి తాపసులే వృక్షములుగా, లోభక్రోధాదులే దైత్యులుగా, గోపరూపుడై మాయావిగ్రహమును ధరించిన శ్రీహరియే గోపరూపుడుగా అభివర్ణింప బడినది. ఉపనిషన్మంత్రములే పదారువేల గోపికలుగా, ద్వేషమే చాణూరమల్లుడుగా, మాత్సర్యమే ముష్టికుడుగా, దర్పమే కువలయాపీఠముగా వర్ణింపబడినది." ఇందు శ్రీకృష్ణుని బాల్యక్రీడలు తాత్త్వికంగానే ప్రతిపాదింప బడ్డాయి.**

దుగ్ధోదధి కృతస్తేన భగ్నభాండో దధిగ్రహే
క్రీడతే బాలకో భూత్వా పూర్వవచ్చ మహోదధౌ
యస్యాస్తే జ్వలనాభాసః ఖడ్గరూపో మహేశ్వరః
కశ్యపోలూఖలః ఖ్యాతోరజ్జుర్మాతాఽదితిస్తథా

అనేక శ్లోకాల్లో ఇట్లే పోలికసముద్రముగా, చూపింపబడింది చిన్ననాటి చిలిపి చేష్టలకు కోపించి బంధించిన సాధనాలే అనగా రోలు, త్రాడు కశ్యపుడు, అదితిగా పేర్కొనబడ్డాయి. కశ్యపుడు అదితి అయినందు వల్లనే బంధించుటకు శక్యమైనదని, అట్టి దివ్యశక్తి ఉన్నందువల్లనే ఆకర్షణముపేలిన వృక్షములు నేలకూలినవి గాని త్రాడు తెగలేదని గ్రహించవలసి ఉంది

క + ఋ + ష + న + అ + ః = క (బ్రహ్మ) ఋ (అనంతుడు) ష (శివుడు) న (ధర్ముడు) అ (శ్వేతద్వీప వాసియగు విష్ణువు) ః (నారాయణులు)

కృష్ + న + అః - కృష్ణః = జన్మాంతర కృతకర్మల యోగ్యత తనకైంకర్యము నొసగు వాడగుటచే కృష్ణుడనబడును.

కృష్ + న + అః = కృష్ధాతువునకు నిశ్చేష్టితము, నకారమునకు భక్తియు, అకారమునకు ప్రాప్తియు నర్థములగుటచే స్వరక్షణమునందు స్వాన్వయము లేనట్టి వానికి తన పదపద్మభక్తి నిచ్చువాడు.

'కృష్' అనగా నిర్వాణము. 'న'కారమునకు మోక్షము. 'అ'కారమునకు దాతయనుటచే నిర్వాణసుఖం బొసంగువాఁడని యర్థము.

కృష్ణః—భక్తుల పాపములను పోగొట్టువాడు. సంసారజలధినుండి పైకి ఆకర్షించువాడు.

తనరూప సందర్శనముచే భక్తులను వైషయికసుఖములనుండి మరల్చి తన వైపునకు లాగుకొనువాఁడు అని శ్రీకృష్ణ లీలాతరంగిణి వివరణలో రాధాకృష్ణ శబ్దముల వ్యుత్పత్తులు నిర్వచించబడ్డాయి. ప్రస్తుత కృష్ణశబ్ద నిర్వచనాల్నిబట్టి పాపనాశకుడైన కృష్ణుఁడు తన జగన్మోహన లీలలతో సర్వులను ఆకర్షించు మహామాన్వితుడుగా సర్వరూప సమన్వయమూర్తిగా, ఆనంద ప్రదాతగా నిరూపింప బడ్డాడు.

స్వామి బ్రహ్మనిష్ఠానంద సరస్వతిగారు కృష్ణజయంతి సందర్భమున కృష్ణశబ్ద వ్యుత్పత్తిని క్రిందివిధముగా వివరించారు.

Lord Krishna as the word means Papa Karshanah: పాపకర్షణః-పాపనాశకః. the one who destroys Sin (Papa). Papa is the only thing which is the cause for suffering. (దుఃఖ) Freedom from Sukha and Dukha is indeed happiness. In happiness one remains with oneself. By removing ignorance, Papa or suffering is removed. ''ఆత్మజ్ఞాన ప్రకాశేనసపాపం అజ్ఞానం నాశయతి"

Lord Krishna also means భక్తాన్‌పాపేభ్యో ఆకర్షయతి ఇతికృష్ణః The one who attracts all Bhaktas from papa by giving them the faculty of discrimination is called Krishna.

Lord Krishna also means ఆకర్షకః. The one who attracts everybody because he is ఆనందరూపత్వాత్ Nobody was, is, will ever be tired of one thing and that is happiness. That happiness is Krishna, hence, no one can ever be tired of Krishna.

'శ్రీమద్భగవద్గీత-మానవ కర్తవ్యము' (సప్తమసుమం 42వ పుట)లో పరబ్రహ్మ తత్వమే కృష్ణతత్వము = ఆత్మ తత్వము. ఇదే పొందదగినది ఇదే గమ్యముగా తెలుపబడింది. కృష్ణ-కృశ్చ. ణశ్చ = కృష్ణః 'కృష = భూసత్తా యాం = permanent = everlasting ణః = ఆనందం. కనుక కృష్ణః అంటే సచ్చిదానంద పరబ్రహ్మము అని అర్థం' చెప్పబడింది. ఆనందమే స్వరూపం స్వభావంగాగలది కృష్ణతత్త్వం. ఈ కృష్ణతత్త్వమును కోర్కెల నన్నిటిని వదలిన మనస్సు ద్వారా అనుభవించగలగడమే పరమ ఆనందం.

కృష్ణతత్త్వమే చిదానందతత్త్వము. సుఖస్యైకాన్తికస్యచ ఈ చిదానందతత్త్వంలో లవలేశమైనా దుఃఖంలేదు (పుట 58). కృష = అంటే సత్ ణః అంటే ఆనందము. కృష్ణః అంటే సచ్చిదానందపరబ్రహ్మము (పుట 59).

* వేదాలలో, పురాణేతిహాసాలలో; ఉపనిషత్తులలో, వివిధ మత సంబంధ వాఙ్మయ జగత్తులో కృష్ణుని ప్రసక్తి భిన్న భిన్న రూపాల్లో వ్యక్తమై పాఠకుల్ని ఎంతో ఆకర్షించి, రంజింపజేస్తూ ఉంది. మహిమాన్వితుడైన కృష్ణుడు తన బాల్యంలోనే అలౌకికములైన ఎన్నో లీలలనుచూపి ఆకర్షించ గలిగాడు. మానవ జీవనదశలో బాల్యం ఎంతో ఆనందప్రదమైనది. ఆకర్షణీయ మైనది. ఎన్నెన్నో దివ్యలీలల్ని ప్రదర్శించిన శ్రీకృష్ణుని బాల్యం అందరకు ఆరాధనీయం కాగలిగింది. సామాన్యమానవసాధ్యాలుకాని అత్యాశ్చర్య సంఘటనలు సర్వజీవ ప్రపంచాన్ని ఆకర్షించి సమ్మోహపూర్వక విభ్రాంతిని కలిగించాయి. దివ్యశక్తితో సమాకర్షించే ఈతని బాలలీలల్ని భక్తులు, భావుకులయిన కావ్యకర్తలు, గాయకులు, వాగ్గేయకారకులు ఎందరెందరో మహానుభావులు భావించి పారవశ్యముతో ఆలాపించి తాము ఆనంచగలిగామని తలంచారు. ఎంతో ఆకర్షణీయమైన బాలకృష్ణుని బాల్యం అతని కృష్ణ శబ్దానికి తగినట్లు సాభిప్రాయ గర్భితం. ప్రస్తుతం బాల శబ్దవ్యుత్పత్తిని బాలకృష్ణ సంకీర్తనలో పాటించవలసిన వర్గీకరణ విధానాన్నిగూర్చి తరువాత ప్రకరణంలో పరిశీలిద్దాం.

# సంఖ్యా సూచిక

| | | |
|---|---|---|
| 1) | ఋగ్వేదము | 1-116 |
| 2) | " " | 3-2-6 |
| 3) | " " | 8-74 |
| 4) | " " | 8-85 |
| | | 8-86 |
| | | 8-87 |
| 5) | " " | 10-42 |
| | | 10-43 |
| | | 10-43 |
| 6) | ఛాందోగ్యోపనిషత్ 3 | 18-6-8 |

"తదేవ ఘోర అంగిరసః కృష్ణో దేవకీపుత్రా యోక్త్వావాచ అపిపాస ఏవస బభూవ సోఽన్త వేలాయామేతత్త్రయమ్. ప్రతిపద్యేత అక్షితమపి అచ్యుతమపి ప్రాణ సంశితమపి."

7) విజ్ఞాన సర్వస్వము — ఆఱవ సంపుటము పుట 207
8) " " " 204
9) తెలుగులో హరివంశములు — డాక్టర్ పి. యశోదారెడ్డి పుట 511
10) " " " 512

# బాలకృష్ణ సంకీర్తనల వర్గీకరణ

బాలకృష్ణ సంకీర్తనల్ని వర్గీకరించేందుకు ముందుగా బాలుడంటే ఎవరు? బాల్యానికిగల ప్రాముఖ్యం ఏమిటి? అనే విషయాన్నికూడా కొంత సూక్ష్మంగా నైనా పరామర్శించడం ఎంతైనా అవసరం. కల్లాకపటం తెలియని పిల్లల మనస్తత్వం చాలాచిత్రమైంది. ఎంతో అద్భుతావహమైందిన్నీ. "పిల్లలూ దేవుడూ చల్లనివారే కల్లకపటమెరుగని కరుణామయులే" అని వారి లేత మనసుల్ని దృష్టిలో పెట్టుకొని చెప్పిన చలనచిత్ర గేయం బాలల మనస్తత్వానికి ప్రతిబింబప్రాయం. ఆటలపై తమకంతప్ప అన్యవ్యాసంగం అంతగా ఉండదు కాబట్టియే ఎంతదీక్షతో పట్టుదలతో ఏవిషయాన్నైనా గ్రహించగలిగే శక్తి, బాలబాలికల్లో బాగా పాదుకొని ఉంటుంది. అందువల్లనే 'గ్రహణధారణా పటుర్బాలః నతుస్తనంధయః' అని పెద్దలన్నారు. అంటే తల్లిపాలు త్రాగేవాడు మాత్రమే బాలుడు కాదు ఒక మహావిషయాన్ని ఎంతో ఆసక్తితో సునాయాసంగా గ్రహించి దాన్ని అమోఘంగా ధారణచేయగలవాడే బాలుడుఅని దానిఅర్థం.

ఇంతటి గ్రహధారణ పటుత్వంతో నేర్చిన విషయం జీవిత పర్యంతం స్మృతిపథంలో తారాడుతూనే ఉంటుంది. కావుననే కాళిదాసు తన రఘువంశ కావ్యంలో 'శైశవేభ్యస్తు విద్యానాం' అని బాల్యంలో విద్యాభ్యాసమే ముఖ్యంగా పేర్కొన్నాడు, ఒక్క విద్యాభ్యాస విషయంలోనేగాదు. ప్రతి విషయానికి బాల్యమే ప్రాతిపదిక. మంచివైనా చెడ్డవైనా బాల్యంలో అలవరచుకున్న గుణాలే జీవితాంతం ఆవ్యక్తిని అనుసరిస్తూ ఉంటాయి. ఇది అక్షరాలా నిజం. ఇక 'నయమెంతవేసకారియొ భయమే చూపంగవలయు బాలుర సుమతీ' 'బాలురతో చెలిమి జేసి భాషింపకుమీ' వంటి సుమతీశతక వాక్యాలు పిల్లల్ని సుశిక్షితుల్ని చేసే ఉద్దేశ్యంతో ప్రతిపాదింపబడ్డవే అని మనం గ్రహించాలి. పిల్లలకు బూచి, రాక్షసుడు దొంగఅని కొంత భీతిగొలిపే కథల్ని చెప్పడంలోగల పరమోద్దేశ్యంకూడా ఇదే. నీతిని ధైర్యసాహసాలను కలిగించే నిమిత్తమై ఔత్సుక్యం కోసం కొంతభీతి ప్రదాలైన అంశాల్ని బాలల మనస్తత్వానికి అనుగుణంగా జోడించి చెప్పడంలో ఎంతో ఔచిత్యంఉంది. అట్లని పట్టకల్లబొల్లి కథలతో కేవలం అభూత కల్పనలతో బాలల మనసుల్ని కలుషితం చేయడం సమంజసంకాదు. అలౌకిక తత్త్వాన్ని అర్థం చేసుకునేందుకు ఈకథలూ

కల్పనలూ కేవలం సోపాన పంక్తులు మాత్రమే కావాలి. సాధారణంగా అద్భుత సంఘటనల్ని వినేందుకు పిల్లలు అధికాసక్తి చూపుతుంటారు. అసలుచూచిన విన్న ప్రతివిషయాన్ని ఎందుకు? ఏమి? ఎట్లు? అని అడిగి తెలుసుకోవడం పిల్లలనైజం. అట్టి నైజగుణంతో ప్రశ్నించేవారి ఆసక్తిని మనంపూర్తిగా అణచి వేయకుండా వాస్తవిక సంఘటనలతో అక్కడక్కడా అద్భుతావహ విషయాల్ని సమన్వయపరచి చెప్పడం, వాని మూలకంగా మంచి మంచి గుణాలను పాదుకొల్పజేయడం ఎంతైనా అవసరం.

ఇక 'ఆటతమి' గల బాలురకు క్రీడలద్వారా విజ్ఞానపిపాసను తీర్చవలసిన బాధ్యత పెద్దలైన తల్లిదండ్రుల అందరిపైనా ఉందని గ్రహించితీరాలి. ఆవిధంగా గ్రహించి బాలురను సుశిక్షితుల్ని చేసినప్పుడే నేటిబాలురె రేపటి పౌరులన్న వాక్యం సార్థక్యం. [1]ఈ ఆటలవల్ల క్రమశిక్షణ, నియమబద్ధంగా వ్యవహరించటం అలవాటు అవుతుంది. జీవితంలో జయాపజయాలను సమానంగా చూడగలిగే దృక్పథంకూడా ఏర్పడుతుంది. [2]బాలల వ్యక్తిత్వం పెంపొందించడమే ఆటలలక్ష్యం.

చీకూచింతా, బరువూ బాధ్యతా మొదలైన ఏ బాదరబందీ లేకుండా తానూ తన పరిచిత ప్రపంచమే ఒక ప్రత్యేక లోకంగా ఎప్పుడూ ఎంతో సంతోషంతో ఆడుతూపాడుతూ గడిపేబాల్యాన్ని మించిన ఆనందప్రదమైన దశ మరొకటి లేదనడం ఆకిరాలా యథార్థం. ఇది సర్వసాధారణంగా అందరి బాల్యంలోనూ ఉన్న అనుభవలీల. కాని లీలా మానుషరూపాన్ని ధరించిన అవతారపురుషుల బాల్యం అందరి బాల్యంవలెకాక ఒక విసూత్నతనూ విశిష్టతనూ. అనిదంపూర్వమైన ఒక ప్రత్యేకతనూ అద్వితీయతనూ ఆవిష్కరించి ఎంతోపర్వంగా సర్వలోక మోహమైన పారవశ్యాన్ని కలిగిస్తుంది. బాలకృష్ణుని లీలా విశేషములుకూడా ఇట్టివే.

ప్రస్తుతం 'బాల' శబ్దాన్ని తద్దశా పరిణామాన్ని మొదట పరిశీలించి, అటుపై కృష్ణ సంకీర్తనల విభాగాన్ని పరామర్శిద్దాం.

---

1. 'పిల్లల ఆటలు' తొలిపలుకులు జలగం వెంగళరావు
2. 'పిల్లల ఆటలు'—పీఠిక డి. యస్. ఆనందరావు.

## 3:1. బాల శబ్ద వివరణ

అమరకోశంలో 'బాల' శబ్ద వివరణ ఈ క్రింది విధంగా కన్పిస్తుంది.

| | |
|---|---|
| బాలస్తుస్యాన్మాణవకః | 2-41 |
| అషోడ శాబ్ద వేద్వాలస్త తస్తరుణ ఉచ్యతే-ఇతిమనుః | |
| బలతి అల్పాయాసేన బాలః-బలప్రాణనే | 2-41 |
| బాలం హ్రీబేర బర్హిష్ఠో దీచ్యం కేశామ్బునామచ | 2-121 |
| మూర్ఖేఽర్భకేఽపి బాలస్స్యాత్ | 3-205 |
| అథ బాలాస్యాద్వాసూః | 1-13 |
| శిశుత్వం శైశవం బాల్యం | 2-39 |

పై వివరణలవల్ల పదియాఱేండ్లకు లోబడిన వయస్సుగలవాడు, అల్పాయాసంచేత బ్రతికేవాడు, కురువేరు నామం, మూర్ఖుడు, పిన్నపడుచు, పిన్నవాడు మొదలయిన అర్థాల్లో బాల, బాలా, బాల్య శబ్దాలున్నట్లు స్పష్ట మౌతుంది.

భారతీయ సిద్ధాంతాలను బట్టి మానవుని జీవితం నూరేండ్లప్రాయం. ఆ నూరేండ్లప్రాయాన్ని బాల-కౌమార-యౌవన-వార్థక్యా లని నాలుగు విధాలుగా విభజించడం పరిపాటి. కాని కొందరు బాల, యౌవన, కౌమార, వార్థక్యాలనే క్రమాన్ని చెబుతారు. భగవద్గీతలో కౌమార, యౌవన, జరాస్థితుల క్రమం మాత్రం చెప్పబడింది."[1] ఈ అభిప్రాయం శంకరాచార్యుల

"బాలస్తావ త్క్రీడాసక్త స్తరుణస్తావ త్తరుణీసక్తః,
వృద్ధస్తావ చ్చిన్తాసక్తః పరమే బ్రహ్మణి కోఽపినసక్తః"

[భజగోవింద శ్లోకములు-7]

శ్లోకంవల్ల రూఢి అవుతుంది. మరియు బిడ్డను లాలించే విధానాన్ని గూర్చిన ప్రసిద్ధ శ్లోకం

"రాజవత్పంచవర్షాణి
దశవర్షాణి దాసవత్
ప్రాప్తేతు షోడశే వర్షే
పుత్రం మిత్ర వదాచరేత్."

ఈ శ్లోకంలో బాల, కౌమార, యౌవనావస్థల స్పష్ట నిర్దేశం లేకున్నా వయః పరిమితి ఈ క్రమాన్ని సూచిస్తుంది.

ప్రాచ్యులలాగానే పాశ్చాత్యులు మానవ జీవితంలోని దశలను వర్గీకరించారు. వారిలో బి. హర్‌లాక్ (B. Hurlock), ఎరిక్‌సన్ (Erikson), ఫ్రాయిడ్ (Freud), పియాజె (Piaget), ప్రముఖులు. మనస్తత్వ శాస్త్రజ్ఞులు బి. హర్‌లాక్ విశ్లేషణకు ప్రాధాన్యమిస్తారు. ఆమె దృష్టిలో మానవుని దశలు పదకొండు.[9]

ప్రసవానికి ముందుండేదశ జనన పూర్వదశ (Pre-natal Stage), పుట్టుక నుంచి రెండోవారాంత వరకు ఉండేదశ నవజాతశిశుదశ (Infancy Stage), మూడవవారం ప్రారంభంనుంచి రెండు సంవత్సరాల వరకు ఉండేదశ శైశవదశ (Babyhood Stage), మూడు సంవత్సరాల నుంచి ఐదు సంవత్సరాలవరకు ఉండేదశ పూర్వబాల్యదశ (Early Childhood Stage), ఆరో సంవత్సరం నుంచి పదకొండో సంవత్సరంవరకు ఉండే దశ ఉత్తరబాల్యదశ (Late Childhood Stage), పండ్రెండు నుంచి పదిహేను వరకు ఉండేదశ యౌవనారంభ దశ ( Puberty Stage ) పదమూడు నుంచి పదిహేడు వరకు ఉండే దశ కౌమారదశ (Adolescense Stage ), పదిహేడు నుంచి పద్దెనిమిది వరకు ఉండే దశ ఉత్తరకౌమారదశ (Late Adolescense Stage), పద్దెనిమిది నుంచి నలభై వరకు ఉండే దశ పూర్వకౌమారదశ (Early Adulthood Stage), నలభై నుంచి అరవై వరకు ఉండేదశ మధ్యవయోజన దశ (Middle age Stage), అరవైనుంచి మరణం వరకు ఉండేదశ వృద్ధాప్యదశ (Old age Stage) అని బి. హర్‌లాక్ మానవుని దశలను విభజించారు.

## 3 : 2. కృష్ణ సంకీర్తనల విభాగం

ఆంధ్ర వాగ్గేయకారులలో అన్నమయ్య అద్భుతః. అతడు పదకవితా పితామహుడు. అతడు ఆరాధించిన మూర్తి వేంకటేశ్వరుడు. అయినా ఆ వాగ్గేయకారుడు తీర్థయాత్రలు చేసినపుడు దర్శించిన వివిధ మూర్తుల్నీ వేంకటేశ్వరాత్మకంగా సమన్వయించి కీర్తనలు వ్రాశాడు. కనుక స్థూలదృష్టికి అవన్నీ వేంకటేశ్వర సంకీర్తనలుగా కనిపిస్తాయి. కాని కృష్ణమూర్తుల్నీ

దర్శించి పాడిన పాటల్లో కృష్ణావతార కథనమే ఎక్కువగా కనిపిస్తుంది. విశేషించి బాలకృష్ణ లీలావిర్ణం ప్రముఖస్థానం వహిస్తుంది. ఈలాంటి బాలకృష్ణ సంకీర్తనల్ని మూడు రకాలుగా వర్గీకరించవచ్చు. 1) క్షేత్రాధిదేవత సంకీర్తనలు, 2) పర్వ సంకీర్తనలు, 3) లీలావైభవ సంకీర్తనలు.

## 3:3 క్షేత్రాధిదేవత సంకీర్తనలు

అన్నమయ్య దర్శించిన కృష్ణ క్షేత్రాల్లో ఉద్దగిరి, మాడుపూరు, విజయ నగరం ముఖ్యమైనవి.

### ఉద్దగిరి కృష్ణుడు:-

నెల్లూరు మండలములోగల ఉదయగిరి తాలూకా ఉదయగిరియే యిది. దీనికి కొండాయపాలెం అనే ప్రాచీననామం ఉంది. విజయనగర రాజుల పాలనలో ఉదయగిరికి చారిత్రకంగా ప్రాధాన్యం ఉంది. ఇక్కడ అనేక దేవాలయాలు ఉన్నాయి వాటిలో కృష్ణ దేవాలయాన్ని గూర్చి Fairs and Festivalsలో వివరాలు క్రింది విధంగా ఉంది.

"The temple of Lord Krishna situated on the southern part of the village belongs to the Pallava type with the Stupa on the top of the Garbhagudi (Sanctum Sanctorum) and with the prakarams enclosed by high walls A hundred years from it are the ruined compound walls with entrance gate, tower and an unfinished Kalyanamantapam The Kalyanamantapam is a peculiar feature of the Vijayanagar type of temple architecture. But the temple proper is an old construction which is the standing evidence of the face that its greatness dates back to the eleventh century. The frame work of the Stupa is still in good condition through the images have all disappeared The remains of the compound wall and the entrance gate which are of the Chola type indicated apparently the existence of another temple on whose site the Kalyanamantapam was built. The mantapam is splendid type of architecture with finely carved pillars"[03]

ఈలాంటి ప్రసిద్ధిచెందిన కృష్ణునిగూర్చి తాళ్ళపాక అన్నమయ్య ఐదు కీర్తనలు పాడారు. వీటిలో నాల్గింటిలో పల్లవి యందే ఉద్దగిరి కృష్ణుని ప్రస్తావించుట జరిగింది.

| | | |
|---|---|---|
| 1) | ఉవిదలాల చూడరే వుద్దగిరి కృష్ణుఁడు | 8-235 |
| 2) | విచ్చన విడినె యాడీ వీఁడే కృష్ణుఁడు<br>వొచ్చము లేనివాఁడు వుద్దగిరి కృష్ణుఁడు | 10-172 |
| 3) | ఓయమ్మ చూడగదరె వుద్దగిరి కృష్ణుఁడు | 22-433 |
| 4) | ఉద్దగిరి కృష్ణుఁడు వుబ్బరికాఁడు వీఁడు | 25-174 |
| 5) | ఉద్దగిరి కృష్ణుఁడు వొడివట్టె మానినులు | 24-230 |

## మాడుపూరి చెన్నకేశవుడు:-

ఈ ఊరు కడప మండలం సిద్ధవటం తాలూకాలో వుంది. అన్నమయ్య మేనమామగారి ఊరు మాడుపూరు. ఇక్కడి స్వామిపేరు చెన్నకేశవస్వామి. ఈ స్వామికి సంబంధించిన కీర్తన ఒకటి మాత్రం లభ్యమయింది.

చేరి యంటెల మోఁతతో చెన్నకేశవా
యీరీతి మాడుపూరిలో నిట్లాడేవా                    8-179

## విజయనగరం కృష్ణుఁడు:-

బళ్ళారిజిల్లా హొస్పేట తాలూకా హంపి విజయనగరమే యిది. ఈ పట్టణంలోని కృష్ణుని కీర్తించిన కృతుల్లో ఒకటి మాత్రం లభ్యమయింది.

వేడుకకాఁదు గదమ్మ విజయనగరములోన
వేడెవెట్టీ సతులను వెన్నముద్ద కృష్ణుఁడు                    20-294

## 3 : 4 పర్వ సంకీర్తనలు

అమరకోశంలో పర్వశబ్దం గురించి క్రింది విధంగా ఉంది.

1) "వంశేత్వక్సార కర్మార త్వచిసార తృణధ్వజాః
శతపర్వాయవ ఫలో వేణుమస్కర తేజనాః" 2-160

2) "తిథి భేదే క్షణే పర్వ" 3-121

పై వివరణవల్ల పర్వశబ్దం అనేకాలైన కనుపులు కలది, పున్నమి మొదలైన పర్వతిథులు. ఉత్సవం, పున్నమి, పాడ్యమి, సంధి, ప్రస్తావనం అనే అర్థాల్లో ప్రయుక్తమైనట్లు తెలుస్తుంది.

వ్రతాలన్నీ పర్వాలే. కానీ ఉపవాసానికి ప్రాధాన్యం యివ్వడం వ్రత విశేషం. వినోదానికికూడ అవకాశమిచ్చేది పర్వం. ఈ దృష్టితో పరిశీలిస్తే అన్నమయ్య పర్వ సంకీర్తనల్ని నాలుగు రకాలుగా విభజించవచ్చు.

1) జయంతి సంకీర్తనలు.
2) కృష్ణాష్టమి సంకీర్తనలు.
3) తిథి జయంతులనుగూడ సూచించే సంకీర్తనలు.
4) ఉట్లపండుగ సంకీర్తనలు.

### జయంతి సంకీర్తనలు:-

'జయంతి' అనే (శబ్దానికి శబ్దార్థచంద్రిక 549, మహాకాళి సుబ్బరాయుడు వావిళ్ళ ప్రచురణలో) ఇంద్రుని కూతురు. పార్వతి, శ్రీకృష్ణజన్మదినం, అవతార పురుషుల జన్మదినం ఒకెక్కం అనియూ (జయంతీ స్యాదర్పణాయాం తక్కారే తిథి భేదయోః ఇరుగపదండనాథ ప్రణీతము. నానార్థరత్నమాల-128.లో) ఉంచుట, తక్కిలిచెట్టు, తిథి విశేషము అనియూ అర్థాలున్నాయి.

భాద్రపదమాసం కృష్ణపక్షంలో వచ్చే అష్టమి రోహిణీనక్షత్ర యుక్తమైతే జయంతి అవుతుందని వహ్నిపురాణం చెబుతుంది. జయంతి అనేది జ్యోతిశ్శాస్త్ర పరిభాష.

శ్రావణ భాద్రపద మాసాలలో అష్టమితోకలసి వచ్చే రోహిణిని 'జయంతి' అని, కృష్ణాష్టమి' అనడం సంప్రదాయం.

అన్నమాచార్యుల సంకీర్తనల్లో కేవలం జయంతికి సంబంధించినవి ఐదు లభ్యమయ్యాయి.

| | | |
|---|---|---|
| 1) | భూమిలోనఁగొత్తలాయ పుత్రోత్సవ మిదివో<br>నేమపు కృష్ణ జయంతి నేఁడేయమ్మా | 8-17 |
| 2) | శిష్టరక్షణమును దుష్ట నిగ్రహమును<br>సృష్టించె నొక్క వేళనే శ్రీజయంతినాఁడు | 8-258 |
| 3) | జోజోయని మీరు జోలపాడరో<br>సాజపు జయంతి నేఁడే సఫల మిందరికి | 9-172 |
| 4) | నేఁడు కృష్ణుఁడు జనించె నేఁడే శ్రీజయంతి | 7-244 |
| 5) | హరి కర్తవ్యము లీరో జయంతి పండుగ సేయరో | 10-1 |

## కృష్ణాష్టమి సంకీర్తనలు:-

ప్రాచీనకాలంలో సంవత్సర పరిగణనం వర్షర్తువుతోనే ప్రారంభమయ్యేది. అందువల్లనే వర్షసంజ్ఞ ఏర్పడింది ఆషాఢ శుక్ల ఏకాదశి ప్రథమంగా వచ్చే ఏకాదశి. దీనితోనే వానకారు ప్రారంభం అవుతుంది. ఏకాదశి తర్వాతవచ్చే పండుగ కృష్ణాష్టమి. కాబట్టి యిది హిందువులకు తొలిపండుగ.

కలియుగారంభం అయిన తర్వాత ఇరవై ఎనిమిదవయేట భాద్రపద బహుళాష్టమినాడు కృష్ణుఁడు జన్మించాడని వ్రతగ్రంథాలు తెల్పుతున్నాయి.

శ్రీబ్రహ్మాండ పురాణాంతర్గతమైన బ్రహ్మనారదసంవాదంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వ్రతకథ అభివర్ణింపబడింది. ఇందులో వ్రతవిధానంకూడా ప్రతిపాదింపబడింది; 'శ్రీకృష్ణ ప్రీత్యర్థం సపరివార శ్రీకృష్ణ పూజాంకరిష్యే' అని సంకల్పముచేసికొని

"పర్యంకస్థాం కిన్నరాద్యైర్యుక్తాం
ధ్యాయేత్తు దేవకీమ్।
శ్రీకృష్ణ బాలకం ధ్యాయేత్
పర్యంకేస్తన పాయినమ్॥"

అని దేవకీసహిత శ్రీకృష్ణధ్యానం గావించి పుష్పాక్షతాదులతో అర్చన, ప్రదక్షిణపూర్వకంగా చేసి ప్రార్థనతో పూజను పరిసమాప్తం చేయాలి. ఈకృష్ణాష్టమివ్రతం చాలా ఉత్తమమైనదనీ ఈనావ్రతాన్నిచేసి నారాయణ కృపవల్ల ప్రపంచసృష్టి చేయగలుగు తున్నాననీ, సూర్యాదులు అతని కృపవల్లనే గతి తప్పక తిరుగుతున్నారనీ, హరిశ్చంద్ర మహారాజు ఈవ్రతప్రభావంవల్లనే దుఃఖవిముక్తుడై సకలసౌభాగ్యాలు పొందగలిగాడనీ సనకాదియోగులు సర్వజ్ఞులగుటకు ఈ వ్రతమహిమే కారణమని, ఈ వ్రతప్రభావాన్ని వ్యాసమహర్షి తనకుపదేశించినట్లుగా నారదమహర్షికి బ్రహ్మదేవుడు వ్రతకథ తెలిపిఉన్నాడు. ఇంత విశిష్టమైన ఈకృష్ణాష్టమిని గూర్చి అన్నమాచార్యులు తనసంకీర్తనల్లో శ్రావణ బహుళాష్టమియొక్క ప్రాముఖ్యాన్ని తత్ప్రాశస్త్యాన్ని భావబంధురంగా అభివర్ణించి ఆలాపించాడు.

అన్నమయ్య సంకీర్తనల్లో అష్టమి నిర్దేశకమయినవి పదిఉన్నాయి.

| | | |
|---|---|---|
| 1) | అదర శ్రావణ బహుళాష్టమి నేఁడితఁడు | 10-160 |
| 2) | శ్రావణ బహుళాష్టమి నద్దరేత్రికాడను | 10-287 |
| 3) | అరయ శ్రావణ బహుళాష్టమి చంద్రోదయాన | 19-333 |
| 4) | సతులార చూడరే శ్రావణ బహుళాష్టమి | 20-453 |
| 5) | శ్రావణ బహుళాష్టమి చంద్రోదయము రోహిణి<br>కావింప జన్మదినమిదవో శ్రీవేంకటపతికి | 8-253 |
| 6) | కొడుకై జన్మించినాఁడు కూరిమి శ్రీకృష్ణుఁడు<br>నడురేయి నిదే శ్రావణ బహుళాష్టమి | 9-220 |
| 7) | గోవిందుఁడు జనించె గోకులాష్టమిదే నేఁడు | 10-20 |
| 8) | అరుదైె శ్రావణ బహుళాష్టమి నాటిరాత్రి<br>తిరువవతార మందెను కృష్ణుఁడు | 11-1-8 |

9) అందమై మధురలోన నదివో కృష్ణావతార
మందెను శ్రావణ బహుళాష్టమి నేఁడు 19-92

10) శ్రావణ బహుళాష్టమి నవరేతిరి కాడను
అవేళ రోహిణి మంచిదైన పొద్దూనట 24-27

## తిథి జయంతులను గూడ సూచించే సంకీర్తనలు:-

తిథికి, నక్షత్రానికి ప్రాముఖ్యతయిచ్చి జరుపుకొనే పండుగను 'జయంతి' అనీ, 'కృష్ణాష్టమి' అనీ అంటారు, ఈలాంటి కీర్తనలు ఐదు ఉన్నాయి.

1) జగతిలో మనకెల్ల జయంతి నేఁడు
పగటున నందరికి పండుగనేఁడు
అదివో శ్రావణ బహుళాష్టమి నేఁడు 10-179

2) పురాణ పురుషుఁడు భువి నవతరించె
సిరుల జయంతి నేఁడు సేయరో పండుగలూ
శ్రావణ బహుళాష్టమిఁ జందురు డుదయించెను 18-383

3) శ్రావణ బహుళాష్టమి జయంతినేఁడు
సేవించరో నరులార శ్రీకృష్ణుఁడితఁడు 10-139

4) దేవకి కొడుకుఁగన్న దినమిది శ్రీజయంతి
వసుదేవుఁడెత్తెసు శ్రావణ బహుళాష్టమిని 10-27

5) చక్కఁగా జయంతినేఁడు శ్రావణ బహుళాష్టమి 25-257

## ఉట్లపండుగ - సంకీర్తనలు:-

జన్మదినోత్సవానికి ప్రాధాన్యం యిస్తూ వినోదానికి కూడ అవకాశం కల్పించే పండుగ ఉట్లపండుగ. దీన్నే సంస్కృతంలో శిక్యోత్సవం అంటారు. తమిళంలో ఉరియడి అంటారు. కిట్టెల్ కన్నడ నిఘంటువులో ఉట్లు అనే దానికి క్రింది విధంగా వివరణ ఉంది.

ఉట్లు i e., plural of ఉట్టి—

ఉట్లాటె-ఆటె-ఉఅడి.

A play in which coconuts sugar etc., are suspended and swung when persons dressed like herdsmen attempt to strike and obtain them, especially on the day-after Krishna's birthday (Mysore) ఉట్లబడి. A play (on the same day) in which a net-work containing vessels filled with fruits etc., is suspended from a people and white the so called herdsmen are trying to strike at it for the purpose of obtaining the fruits etc., the owner of it draws it up beyond their reach Mysore Tamil ఉరియడి.

ఉరియడి అనడంగూర్చి తమిళ నిఘంటువులో క్రింది విధంగా వివరణ ఉంది.

An annual festival in Avani corresponding to August-September in which herdsmen break pots suspended in networks of rope, to commenorate the Mythological story of Sri Krishna stealing butter his childhood."[4]

15వ శతాబ్దంలోనే జన్మాష్టమిని ఉట్ల పండుగ్గా రూపొందించిన వారు తాళ్ళపాకవారు.

అన్నమయ్య సంకీర్తనల్లో ఉట్ల పండుగకు సంబంధించినవి పది ఉన్నాయి. వీటిలో ఐదింటిలో వుట్లపండుగ నామనిర్దేశం వుంది.

1) పచ్చిదెపచు నుట్లవండుగాయను
గచ్చులకు గొల్లెతలు కౌగిలించి పట్టగా 8-150

2) పైకొని చూడరో పుట్లపండుగ నేడు
ఆకడ గొల్లెతలకు నానందము నేడు 8-161

3) పలువుచు వుట్లపండుగను
చిలుకు చిదుక్కొని చిందఁగను 12-57

4) ఆపల శ్రీవేంకటేశుఁడు తటాకలయుఁగాని
సేసీ నుట్లపండుగ చెల్లబడిగాను 22-180

5) వేసరించక యిదివో పుట్లపండుగ సేసీ 24-29

ఉట్లపండుగ నామనిర్దేశం మాత్రమే కాకుండా ఎన్నిరకాల వుట్లు కట్ట బడేవో కొన్ని సంకీర్తనల్లో ఉల్లేఖించ బడింది.

"బాలులతో వీధులలోఁ బారాడువాఁడు
కోలలెత్తుక వుట్లు కొట్టీఁ జుండీ" 1-256

అనే కీర్తనలో పక్కాల, వనగల, పప్పాల, తేనెల, చక్కెరల, నేతుల, బియ్యాల, చక్కిలాల, అటుకుల, చెఱకుల, నువ్వుల, బెల్లాల, చిమ్మిలల ఉట్లు బలరామ కృష్ణులు కొట్టారని అన్నమయ్య వర్ణించాడు.

"అక్కలాల చూడు దందరును
నిక్కి నారవట్టీ నేఁడు కృష్ణుఁడు" 8-149

అనే కీర్తనలో ఆనవాల, అడుకుల, పానకాల, తేనె, పెరుగు, నేతి, వెన్న, చక్కెర ఉట్లు కృష్ణుడు కొట్టాడని అన్నమయ్య వర్ణించాడు.

ఈ వినోదంలో వుట్లు కొట్టేవారు గోపాలకృష్ణులు. వారివేషం అచ్చం గోపాలకృష్ణవేషమే. ఈ వినోదాలు చౌర్యక్రియలు కావు. జీవుల అనుగ్రహించే ఉపాయాంతరాలు. అందువల్లనే ఈ వినోదకార్యక్రమం ప్రజల నాలుకలో సామెతల రూపంలో నానుడుతుంది. ఉదాహరణకు ఉట్టిమీద; ఉట్టికెక్కలే నమ్మ-స్వర్గాని కెక్కుతుందా? ఊరకొనకున్న నుట్టికట్టుకొని యూరేగుము.

## 3 : 5 లీలావైభవ సంకీర్తనలు.

భాగవత దశమస్కంధం పూర్వభాగంలోనూ, హరివంశంలోనూ ఉండే కృష్ణుని దివ్యలీలలే అన్నమయ్య లీలావైభవాత్మక సంకీర్తనాలకు ఆకరాలు.

భాగవత దశమస్కంధ పూర్వభాగంలో రాక్షస సంహారక్రమాన్ని పరిశీలిస్తే పూతన, శకటాసుర, తృణావర్త సంహారాలు, ఉలూఖలబంధనం, వత్సాసుర, బకాసుర, అఘాసుర నిర్మూలనం, కాళియమర్దనం, దావాగ్నిభక్షణం, గోవర్ధనోద్ధరణం, గుహ్యక, వృషభాసుర, కేశివ్యోమాసుర భంజనం, కువలయాపీడ, చాణూరముష్టిక, కంసాదులవధ క్రమంగా చెప్పబడ్డాయి.

**అన్నమయ్య సంకీర్తనల్లో పూతన, శకటాసుర, తృణావర్త, కంసాదుల సంహారం, ఉలూఖల బంధనం, కాళియమర్దనం, గోవర్ధనోద్ధరణం మొదలయిన ఘట్టాల ప్రసక్తి కనిపిస్తుంది.**

అన్నమయ్య సంకీర్తనల్లో భాగవత దశమస్కంధంలో ఉండే వత్సాసుర, బకాసుర, అఘాసుర, వృషభాసుర సంహారాలు, గుహ్యక, కేశివ్యోమాసుర, కువలయాపీడ, చాణూరముష్టిక భంజనం, దావాగ్నిభక్షణం మొదలయిన ఘట్టాల ప్రసక్తి కనిపించదు.

అన్నమయ్య సంకీర్తనల్లో రాక్షస సంహార ప్రసక్తిని బట్టి చూస్తే కంసవధ, పూతన, కాళియమర్దనం, ఉలూఖలబంధనం, గోవర్ధనోద్ధరణానికి ప్రాధాన్యం ఉన్నట్టు తెలుస్తుంది.

## కంసవధ

| | | సంపుటము-సంకీర్తన. |
|---|---|---|
| 1) | వడువఁగా నెత్తురులు వసుధ కంసునిని | 1-126 |
| 2) | అదనఁగంసుని జన్మమస్తమించెను | 7-276 |
| 3) | చిన్నకృష్ణుఁడై పెరిగి చేరి కంసునిఁబొరిగొని<br>యెన్న శ్రీవేంకటేశుఁడై యిందరిగాచీనిదె | 18-383 |
| 4) | హరిమామ కంసుమదమడఁచె నేడు | 10-179 |
| 5) | పాదరో ధర్మమునిల్పె భారమణచె<br>పొడించెఁ గౌరవదానవుల కంసాదులఁజంపె | 9-172 |
| 6) | ఎక్కడికంసుఁడు యికనెక్కడి భూభారము<br>చిక్కువాప జనియించె శ్రీకృష్ణుఁడు | 10-1 |
| 7) | నేవితోఁడఁ గంసునికి నూరునిండెఁ జూడఁగానె<br>చేవలు మీరినయట్టి శ్రీజయంతనాఁడు | 8-258 |
| 8) | పన్ని కంసుని మదము భంజించినాడు | 8-235 |
| 9) | తొట్టిన రాకాసులతోడ గూడ భువిమీద<br>నట్టికంసుని మదము హతమాయెను | 8-161 |
| 10) | కావింప మేనమామకు గండమట యీతఁడే | 24-27 |
| 11) | మరిగిపెద్దై కృష్ణుఁడు మధురలోఁ గంసుఁజంపె | 11-1-8 |

| | | |
|---|---|---|
| 12) | ఘనలోక రక్షణ కంసుమాయగండమును | |
| | తనకుఁగారణమగుట దైవశిఖామణికి | 8-253 |
| 13) | కావరపు కంసుని గర్వమణఁగ | 10-20 |
| 14) | పెరిగెఁ గంసజైత్రుఁడు భీషణతేజమిత్రుఁడు | 18-137 |
| 15) | కావిరి విరిసె కంసుడుగినిసె | |
| | వావిరి పువ్వుల వానలుకురిసె | 12-361 |
| 16) | యేపునఁగంసుని యిడుమలఁబెట్టిన | |
| | గోపబాలునికి గొబ్బిళ్ళో | 12-98 |
| 17) | పెద్దనీవు నాకెదురాపేరి కంసుఁడా | |
| | కొద్దిగాదు పెనఁగఁగ గోవిందుతోఁగంసుడా | 10-110 |
| 18) | మెండుకొని పుక్కణించె మేనమామను | 11-2-76 |
| 19) | చేతనే కంసునిఁబుట్టచెండు సేసినాఁడు | 10-6 |
| 20) | పంతమాడె కంసుని పాలివజ్రము | 9-288 |
| 21) | అవలఁ గంసునిఁజంపిన ఆ గోవిందుడితఁడు | 10-180 |
| 22) | కోపగించి కంసుని మార్కొనెనంద నందని | 9-220 |
| 23) | గక్కనఁ గృష్ణుఁడు పుట్టెఁ గంసుని మదమడఁగె | 25-257 |

## పూతనసంహారం

| | | |
|---|---|---|
| 1) | పిచ్చిలిఁబూతకి చన్నుపిలిచినాడు | 8-235 |
| 2) | సందడించి పూతకి చంటిపాలుఁ దాగెనట | 385. 1176వ రేకు |
| 3) | చన్నుదాగి పూతనను సగ్గుడుగా చప్పరించె | 11-2-76 |
| 4) | కుడువఁడా ప్రాణములుగొనుచుఁ బూతకిచన్ను | 1-126 |
| 5) | పిసికిపూతకి చన్ను బిగియించి పట్టిన | |
| | యిసుమంతలు చేతులివియూపో | 1-166 |
| 6) | పూతకి చన్నుదాగి పొదలినాడు | 10-6 |
| 7) | వెడలి పూతకిచంటి విషము దాగినయంత | |
| | వడిఁదనకునే మాయవట్టి బూమెలుగాక | 11-2-47 |
| 8) | చన్నుదాగి రాకాసి పీఁచము హరించితివి | 10-171 |
| 9) | చిమ్మిడి విషములు చేసిన రొమ్ములు | |
| | కొమ్మని యిచ్చిన గుడిచేని | |
| | బొమ్మర పోవఁడు పూతకిఁబొరిగొని | |
| | అమ్మరో గయ్యాళి శిశువు | 4-149 |

## కాళియమర్దనం.

1) కొండవంటిపాము నోరుకొచ్చికొచ్చి చంపిచంపి 11-2-76
2) కాళి భూభారమణఁచె ధర్మముపరిపాలించె 8-112
3) మెట్టఁగా కాళింగుమేటి శిరములునలియ 1-126
4) బండిదొక్కి బామునెక్కి ఁబనులెల్లాదక్కి 12-48
5) కాళింగుని తలలపైఁగప్పిన పుష్పరాగము 9-288
6) క్రూర కాళింగుమర్దన గోవిందుడితఁడు 10-180
7) కాళింగుఁదొక్కితివట కటకట వృద్ధండాలు
వెలిఁజేయ దొరకొంటివో 17-427
8) కాళింగు మెట్టైనట 385 1176వ రేకు
9) పట్టఁగ పట్టఁగ బాముతలదొక్కి 248 1143వ రేకు
10) కాళింగు పడగలపై కడునాట్యమాడితివి 8-179
11) శేషజాతి కాళింగు జిక్కించెకాచె 9-113

## ఉలూఖల బంధనం.

1) పటుగతి బలీంద్రుని బంధించినట్టినీవు
నటరోలఁగట్టు వడ్డచందానికేమందును 6-31
2) రోలఁజిక్కి నొకఁడు రోకలిపట్టి నొకఁడు 8-4
3) రోలఁగట్టించుక పెద్దరోలలుగావా పొవు
బాలుని ముందరవచ్చి పాడెరు 1-311
4) పనితన రోలఁగట్టు వడునాఁడపై 9-27
5) రోలఁగట్టు వడిమట్టి రూఢిగా మద్దిమాకుల
కూలదోల్చె దొల్లివీఁడె గుట్టుతోడిబాలుడు 11-1-234
6) బాలునీకోపమిది నరితేని మద్దులివి
రోలనే యిట్లను విరుగఁద్రోయఁడు 1-57
7) మాయరోలఁగట్టు వడిమద్దులు విరిచివేసి
ఆయతమైయున్న యట్టియాడదితఁడా! 24-301
8) రువ్వెడివేళ్ళ ఁదల్లిరోలఁదన్నుఁ గట్టెనటా 4-142
9) కమ్మిరోలఁగట్టుకేడ గరుడవాహనమేడ 7-195

10) మూలనున్నాఁడదె ముంగి[illegible]
రోలఁగట్టరే రోసమెల్లఁదీర 17-450
11) రోలఁగట్టు వడ్డవాడు రోఁకలి[illegible]వాఁడు 8-178
12) కల్లరివైననీవు రోలఁగట్టు వడుదు[illegible] 17-268
13) రోలఁగట్టించుక తొల్లి రూఢికెక్కితివి 18-540
14) యెలమిరోలఁ గట్టితే నెట్టుంటివో 25-558
15) కరికరించఁగ రోలగట్టితే నవ్వుడు మా
హరిగాడుగదా ఆడనున్న బిడ్డఁడు 6-65

OFFICE OF THE SPECIAL OFFICER, ASA SA[illegible]HITYA PROJECT.

## గోవర్ధనోద్ధరణం.

1) యెన్నికగావేఁల ఁగొండయెత్తినాఁడు 8-235
2) చెప్పగఁజెప్పగఁజేతఁగొండయెత్తె 248 1143వ రేకు
3) అంచుకంతవేలఁ గొండయెత్తినాఁడట 385 1176వ రేకు
4) కినిసి గోవర్ధనగిరి వెల్లగించిన
యినుమువంటి చేతులివియివో 1-166
5) మితి గోవర్ధనపు గోమేధికము 9-288
6) కోపుల ధర్మముదక్కె గోవర్ధనగిరినెక్కె 7-276
7) గోవర్ధనమెత్తినట్టి గోవిందుఁడితఁడు 10-180
8) తొల్లె గోవర్ధనమెత్తి దొరతనాలెల్లాఁజేసి
అల్లవాడె నిలుచున్నాఁడాతఁడితఁడా 24-301
9) కొండ గొడుగుగఁబట్టి గోకులమునెల్లగాచి 11-1-234
10) కొండ గొడుగునాఁబట్టెఁ గొన్నాళ్ళుతాఁ
గొండముచ్చులనేలెఁ గొన్నాళ్ళు 12-94
11) కొండగొడుగునెత్తి గోవులఁగాచేనాఁడు 9-113
12) వేలకొండమెత్తినవాఁడు వేరేయేసుసేసేవాఁడు 8-178
13) కొండలెక్కిదాటువాఁడు కొండమోచునట్టివాఁడు 12-156
14) సిసువు గోవర్ధనాద్రిచేతఁబట్టి యెత్తెనంటే 1 503
15) గుట్టున గొల్లలకుఁగా కొండయెత్తితివి 151 1126వ రేకు

## తృణావర్త సంహారం.

1) గాలిచేఁ బడగలిల్లఁ గదునల్లాడగఁ జొచ్చె 10-178
2) గాలిరక్కసుని ములుగఁగమోఁది 11-1-284
3) గాలిచూటివాని మెట్టిగాలి రాకాసునిగొట్టె
గాలిబిడ్డతమ్ముని నంగడినాడె నీతఁడు 13-87

## శకటాసుర మర్దనం.

1) అడుఁవడా నేలతో నలమి శకటాసురుని 1-126
2) అచ్చపు బాలుఁడై శకటాసురు మర్దించినాఁడు 8-235

ఇంక బాలకృష్ణ సంకీర్తనల్లో భక్తితత్త్వాన్ని పరిశీలిద్దాం.

## స ం ఖ్యా సూ చి క


బాలబాలికలు - వారిభవితవ్యము. డా॥ మల్లెల గురవయ్య, ఎం.ఎ.పి.హెచ్.డి.,
(ప్రస్తుత ప్రకరణ ప్రారంభంలో)

శ్రీమద్భగవద్గీత - సాంఖ్యయోగము—13

"దేహినోఽస్మిన్ యథాదేహే కౌమారం యౌవనం జరా
తథా దేహాన్తర ప్రాప్తి ర్ధీరస్తత్ర న ముహ్యతి."

బాల మనోవిజ్ఞాన శాస్త్రము - రచయితలు
కీ॥శే॥ డా॥ జి. కె. ఎస్. రెడ్డి, ఎం.ఏ.పి.పి.హెచ్.డి.,
కుమారి కె. సత్యవతి, ఎం.ఏ.,
కుమారి ఎస్. వి. శేషమ్మ, ఎం.ఏ.ఎం.ఇడి.,
శ్రీ ఎన్. మధుసూదనరెడ్డి, ఎం.ఏ.ఎం.ఇడి,
—పేజి నెం. 7

**Fairs and Festivals—Nellore District** పుట-93.

**Tamil Lexicon—VI Volume-Page-483.**

# బాలకృష్ణ సంకీర్తనల్లో భక్తితత్త్వం

## 4 : 1. భక్తి వ్యుత్పత్తి.

'భజసేవాయం' ధాతువునుండి భక్తి అనేమాట నిష్పన్నమయింది. ఈ మాటకు సేవించడమనేది ప్రధానార్థం. పంచభూతాతి రిక్తమయినదిన్నీ, వ్యష్టి చైతన్యాత్మకమయినదిన్నీ అయిన జీవస్వరూపం పతనం పొందకుండా సమష్టి చైతన్య స్వరూపమయిన పరమాత్మ స్వరూపుణ్ణి మనసా వాచా కర్మణా సేవించడం భక్తి అవుతుంది. ఈలాంటి భక్తిని నిర్వచించిన గ్రంథాలలో నారద, శాండిల్య భక్తి సూత్రాలు, భగవద్గీత, భాగవతాలు ముఖ్యమయినవి.

నారదమహర్షి తన భక్తిసూత్రాలలో ప్రాచీనులయిన వ్యాస, గార్గ, శాండిల్యుల భక్తి నిర్వచనాలను పేర్కొన్నాడు. వాటి వివరణ క్రింది విధంగా ఉంది.

1) కథాష్వితి గార్గః (నారదీయము-17)
2) ఆత్మరత్య విరోధేనేతి శాండిల్యః (నారదీయము-18)
3) పూజాదిష్వనురాగ ఇతి పారాశర్యః (నారదీయము-19)

పై వివరణవల్ల దైవకథల్లోను, ఆత్మానందానికి ప్రతికూలంకాని విషయాల్లోను, దైవార్చనాదుల్లోను అనురాగం కలిగి ఉండడం భక్తిఅని స్పష్టమవుతుంది.

నారదుని మతం ప్రకారం భగవంతునిమీద మిక్కిలి ప్రేమకలిగి ఉండడం, భగవంతునికి సమస్త కర్మలను అర్పించి తృప్తి పడడం, భగవంతుని విస్మరణవల్ల వ్యాకులపడడం, భక్తి కలిగినపుడు కార్యసిద్ధిని, అమృతత్వాన్ని పొందడం, సుఖదుఃఖాల్లో కాంక్షనుగాని, వ్యధనుగాని పొందకుండా వుండడం అనేవిభక్తిలక్షణాలు.

జ్ఞాన యోగాదుల కంటె భక్తిశ్రేష్ఠం. అందువల్లనే గీతలో కృష్ణుడు భక్తి ఔన్నత్యాన్ని ఈ విధంగా విశదీకరించారు.

"తపస్విభ్యోఽధికో యోగీ
జ్ఞానిభ్యోఽపి మతోఽధికః
కర్మిభ్యశ్చాధికో యోగీ
తస్మాద్యోగీ భవార్జున" (6-46)

"యోగినామపి సర్వేషాం
మద్గతేనాన్త రాత్మనా
శ్రద్ధావాన్ భజతేయో మాం
సమే యుక్తతమోమతః" (6-47)

"మయ్యావేశ్య మనో యేమాం
నిత్యయుక్తా ఉపాసతే
శ్రద్ధయా పరయోపేతా
స్తేమే యుక్తతమా మతాః" (12-2)

తపస్సు చేసేవాళ్ళకంటె, శాస్త్రజ్ఞానం కలవాళ్ళకంటె, కర్మలు చేసే వాళ్ళకంటె యోగి శ్రేష్ఠుడు. అలాంటి యోగులందరికంటె నాయందు మనస్సును నిలిపి శ్రద్ధతో భజించేవాడు సర్వశ్రేష్ఠుడు.

నిరంతరం సమాహిత చిత్తులున్నూ, మిక్కిలి శ్రద్ధతోకూడిన వారున్నూ అయి నన్ను ఎవరు ఉపాసిస్తారో అట్లాంటివాళ్ళు యోగుల్లో శ్రేష్ఠులు. వాళ్ళే నాకు సమ్మతులు అని పై శ్లోకాల తాత్పర్యం.

## 4:2. భక్తి విభేదాలు.

భక్తివిభేదాల్లో ఏకత కనిపించదు. నారదమహర్షి గుణమాహాత్మ్యాసక్తి, రూపాసక్తి, పూజాసక్తి, స్మరణాసక్తి, దాస్యాసక్తి, సఖ్యాసక్తి, కాంతాసక్తి, వాత్సల్యాసక్తి, ఆత్మనివేదనాసక్తి, తన్మయతాసక్తి, పరమవిరహాసక్తి అనే పదకొండు విధాలైన భక్తి విభేదాలను పేర్కొన్నాడు.

భగవద్గీతలో శ్రీకృష్ణుడు

"చతుర్విధా భజన్తే మాం
జనాస్సుకృతినోఽర్జున
ఆర్తో జిజ్ఞాసు రర్థార్థీ
జ్ఞానీచ భరతర్షభ" (7-16)

ఆపదలో ఉండేవాడు, భగవంతుని తెలుసుకోవాలని కోరేవాడు, ధనాన్ని అభిలషించేవాడు, ఆత్మజ్ఞానం కలవాడు అనే నాలుగువిధాలైన భక్తులను విశదీకరించాడు.

భాగవతంలో కపిల దేవహూతి సంవాదంలో భక్తి తామస, రాజస, సాత్త్వికాలని మూడువిధాలుగా చెప్పబడింది. భాగవతంలోనే మరొక సందర్భంలో భక్తి తొమ్మిది విధాలుగా విభజింపబడింది.

"శ్రవణం కీర్తనం విష్ణోఃస్మరణం పాదసేవనమ్।
అర్చనం వందనం దాస్యం సఖ్యమాత్మ నివేదనమ్"
7-5-23

"ఇతి పుంసార్పితా విష్ణో భక్తిశ్చేన్నవ లక్షణా।
క్రియతే భగవత్యద్ధా తన్మన్యేఽధీత ముత్తమమ్"
7-5-24

"విష్ణోస్తు శ్రవణౌ పరీక్షిదభ వద్వైయాసికిః కర్తనే
ప్రహ్లాద స్స్మరణౌ తదంఘ్రిభజనే లక్ష్మీః పృథుఃపూజనే
*అక్రూరస్త్వభివందనే కపిపతిర్దాస్యేచ సఖ్యేఽర్జునః
సర్వస్యాత్మ నివేదనే బలిరభూత్ కైవల్యమేషాంగతిః"

అనేశ్లోకంలో నవవిధ భక్తిమార్గాలు, ఆ మార్గాలలో పయనించే భక్తుల నామధేయాలు ఎంతోచక్కగా పొందుపరుపబడ్డాయి. ఇట్లే నానావిధభక్తులు నానామార్గాలు అనుసరించడం పరిపాటి కాని వారిఅందరి ఏకైకలక్ష్యం మోక్షమే.

తాళ్ళపాక కవులు భక్తి విభేదాలను క్రింది విధంగా వివరించారు.

సాళంగం

నానాభక్తులివి నరుల మార్గములు
యేనెపానైనా నాతఁడియ్యకొను భక్తి
హరికిఁగా వాదించుటది ఉన్మాదభక్తి
పరులఁ గొలువకుంటే పతివ్రతాభక్తి
అరసి యాత్మగను టదియే విజ్ఞానభక్తి
అరమరచి చొక్కటే ఆనందభక్తి

అతి సాహసాల పూజ అది రాక్షసభక్తి
అతని దాసులసేవే అది తురీయభక్తి
కితినొక పనిగోరి చేసుకో తామసభక్తి
అతఁడే గతని వుండుటది వైరాగ్యభక్తి

అష్టై స్వతంత్రుఁడౌటె అది రాజసభక్తి
నెట్టన శరణనుటే నిర్మలభక్తి
గట్టిగా శ్రీవేంకటేశు కైంకర్యమే సేసి
తట్టుముట్టు లేనిదే తగ నిజభక్తి 7-235.

అన్నమయ్య బాలకృష్ణ సంకీర్తనల్లోని భక్తితత్త్వాన్ని పరిశీలిద్దాం.

## 4:2:1. వాత్సల్యాసక్తి.

దేవకీ కౌసల్యలు పరమాత్మ స్వరూపులగు తమ బిడ్డలపై చూపిన అనురాగ విశేషాన్ని నారదమహర్షి వాత్సల్యాసక్తిగా పేర్కొన్నారు. పరమాత్ముడైన చిన్నారి బాలుని చిలిపిచేష్టలను చూచి సరివారితోచెప్పి తాను పరవశించడమే కాకుండా ఇతరుల్నికూడా పరవశింప చేయడం ఇందులో ప్రధానాంశం.

డాక్టరు వి. రాఘవన్‌గారు– "Vatsalya or love towards God who is conceived as a child or a little boy, is a form of Bhakti pertaining primarly to the Krishna incarnation[1]" అని విశదీకరించారు. ఇలాంటి వాత్సల్యం మాధుర్యభావంలో కూడ అంతర్భవిస్తుంది. మధురంలో మూడు అంగాలున్నాయి. మొదటిది మాధుర్యం. రెండవది సౌందర్యం. మూడవది ప్రేమ. శ్రీకృష్ణుని లీలామాధుర్యానికి ముగ్ధులై పరవశించడం మాధుర్యంలో ఒకభావం. రెండవ ప్రకరణంలో చెప్పబడ్డ లీలావైభవ కీర్తనలన్నీ యిందులో చేరుతాయి.

వాత్సల్యాన్ని ఒకరసంగా సాహిత్యదర్పణకారుడు పేర్కొన్నాడు.

"స్ఫుటం చమత్కారిత యావత్సలంచ రసం విదుః
స్థాయీ వత్సలతా స్నేహః పుత్రాద్యాలంబనం మతః
ఉద్దీపనాని తచ్చేష్టా విద్యాశౌర్యోదయాదయః

ఆలింగనాంగ సంస్పర్శ శిరశ్చుంబన వీక్షణం
పులకానంద బాష్పాద్యా అనుభావాః ప్రకీర్తితాః
సంచారిణోఽనిష్ట శంకాహర్ష గర్వాదయోమతాః

మిక్కిలి చమత్కారిగా నుండదాన్ని। వత్సలాన్నికూడ రసంగా తలు స్తాము.। దీనిస్థాయి వాత్సల్యం. అంటే స్నేహం. దీనికి పుత్రభ్రాత్రాదులు. ఆలంబనం. వాళ్ళచేష్టలు, విద్యాశౌర్యాదయాదులు ఉద్దీపనాలు. ఆలింగనం, గాత్రసంస్పర్శం, శిరశ్చుంబనం, ఈక్షణం, పులకలు, ఆనందబాష్పాలు మొద లయినవి అనుభావాలు. అనిష్టశంక, హర్షం, గర్వం మొదలయినవి వ్యభిచారి భావాలు.

సంస్కృతంలో లీలాశుకుడు, తమిళంలో పెరియాళ్వారు, హిందీలో సూరదాసు, కన్నడంలో శ్రీపాదరాయపురందరదాసాదులు వాత్సల్యాన్ని సహృదయాకర్షకంగా వర్ణించారు. అన్నమయ్య కూడా వాత్సల్యాసక్తిని తన కీర్తనల్లో ప్రతిబింబించాడు

## మాతృవాత్సల్యం:-

తల్లి యశోద కృష్ణునిపట్ల వాత్సల్యాన్ని ప్రకటించడం అందులో చేరుతుంది. గోపికలు శ్రీకృష్ణునిపై నిందలుమోపి తల్లి యశోద దగ్గరకువచ్చి ఫిర్యాదు చేసినప్పుడు యశోద బిడ్డను వెనక వేసుకొచ్చి ఇతరులను నిందించడం యిందులో ప్రధానాంశం.

శుద్ధదేశి

కానరటె పెంచరటె కటకటా బిడ్డలను
నేను మీవలెనే కంటి నెయ్యమైన బిడ్డని

బాయిటఁ బారవేసిన పాలువెన్నలును
చేయివెట్ట కుందురా చిన్నిబిడ్డలు
మీ యిండ్లు జతనాలు మీరు సేసికొనక
పాయక దూరేరేవే ప్రతిలేని బిడ్డని

మూసిన కాఁగులనేయా ముంగిటి పెరుగులూ
అసపతటుందురా అడేబిడ్డలు
వోసరించి మోసపోక వుండలేక మీరు
నసేరింతేసి దూరు చెప్పరాని బిడ్డని

చొక్కమైన కొప్పెరల జున్నులు జిన్నులును
చిక్కన విడుతురా చిన్నిబిడ్డలు
మిక్కిలి పూజలుసేసి మెచ్చించఁ దగదా
యెక్కువైన తిరువేంకటేశుఁడైన బిడ్డని 12-253.

ఇంటి బయట పాలువెన్నలు పారవేయడం, ముంగిట మూసిన కాగులుంచడం, చొక్కమైన కొప్పెరల్లో జున్నులుంచడం మొదలయినవి గోపికల తప్పులుగా నిర్దేశించడం జరిగింది. రక్షణలేని, రక్షణ చేసుకోని వస్తువులపై మనుష్యులకుండే చాపల్యం ఇందులో ప్రధానాంశం.

తల్లి పిల్లవాని ఆహార విహారాదులపట్ల అమితమైన ఆసక్తిని చూపడం లోకసహజం. అందువల్ల కృష్ణుడు ఆటల్లోమరిగి అన్నపానాదులు వదలిపెట్టి తిరుగుతూ ఉండేప్పుడు—

దేపగాంధారి

"ఇట్టి ముద్దులాఁడి బాలుఁడేడ వాఁడువానిఁ
బట్టితెచ్చి పొట్టనిండఁ బాలుపోయరె" 12-148-

అని యశోద ఆదేశిస్తుంది.

అలాగే కృష్ణుడు కాగేటి వెన్నలలో చెయిపెట్టినప్పుడు, చీమకుట్టగా చెక్కుట కన్నీరు గార్చినప్పుడు, తరచేటి పెరుగులోన ముంగైముకుపుల చెయిపెట్టినప్పుడు తల్లి పరితపిస్తుంది.

## గోపికల వాత్సల్యం:-

గోపికలు కృష్ణునిపట్ల యశోదలాగే వాత్సల్యభావం కలిగి ఉండడం ఇందులో ప్రధానాంశం. అయితే మాతృత్వభావం యిందులో తక్కువ. సానుభూతిభావమే ఇందులో ఎక్కువ.

కృష్ణుడు అల్లరివాడు. అతనిచేతలకు గోపికలందరూ గురి అయినవారే, కృష్ణుని నిందించడం, కృష్ణుని హద్దులోపెట్టడం గోపికలకు ఇష్టమే. కానీ చిన్నారిపాపడు శిక్షలకు గురిఅయినప్పుడు గోపికలు కన్నీడుకార్చడం, చివరకు తల్లి యశోదనుకూడ నిందించడం జరుగుతుంది.

కాంబోది

మొత్తకురే యమ్మలాల ముద్దులాఁడు వీఁడె
ముత్తెము వలె నున్నాఁడు ముద్దులాఁడు

చక్కని యశోద దన్ను సలిగతో మొత్తరాఁగా
మొక్కఁబోయీఁ గాళ్ళకు ముద్దులాఁడు
వెక్కసాన రేపల్లె వెన్నలెల్లా మాపుదాకా
ముక్కునవయ్యగఁ దిన్న ముద్దులాఁడు

రువ్వెడిలెళ్ళఁ దల్లిరోలఁ దన్నుఁగట్టెనంటా
మువ్వల గంటలతోడి ముద్దులాడు
నవ్వెడి (జెక్కులనిండ నమ్మిక బాలునివలె
మువ్వురలో నెక్కుడైన ముద్దులాఁడు

వెలసంఖ్యల సతుల వెంటఁబెట్టుకొనిరాగా
మూలఁజన్నుగుడిచీ నీముద్దులాఁడు
మేలిమి వేంకటగిరిమీద నున్నాఁడివెవచ్చె
మూల భూతిదానైన ముద్దులాఁడు 4-142.

## రేపల్లెవాసుల వాత్సల్యం:-

చంద్రుడు ఆకాశానికంతా ఆహ్లాదం కలిగించినట్లు కృష్ణుడు రేపల్లెవాసుల కంతా సంతోషం కలిగిస్తున్నాడు. అలాంటి రేపల్లె వాస్తవ్యులు కృష్ణుని సౌందర్యదర్శన లాలసులై అతనిపట్ల వాత్సల్యం పెంచుకోవడం ఇందులో ప్రధానాంశం. మనస్సును ఆకర్షించే, కరిగించే సౌందర్యంపై మమతలు పెంచుకోవడం ఇందులో గమనింపదగిన రెండవ అంశం.

ఆహిరి

చిన్నిశిశువూ చిన్నిశిశువూ
యెన్నఁడుం జూడమమ్మా యిటువంటి శిశువూ

తోయపుం గురులతోడఁ దూగేటి శిరసు, చింత
కాయలవంటి జగడములతోడ
మ్రోయుచున్న కనకంపు మువ్వల పాదాలతోడ
పాయక యశోదవెంటఁ బాఱాడు శిశువూ

ముద్దుల వ్రేళ్ళతోడ మొరవంక యుంగరాల
నిద్దపుం జేతులపైఁడి బొద్దులతోడ
అద్దపుం జెక్కులతోడ నవ్వులప్పలనినంత
గద్దించి యశోదమేనుఁ గౌఁగిలించు శిశువూ

బలువైన పొట్టమీఁది పాలుచారలతోడ
నులివేఁడి వెన్నదిన్న నోరితోడ
చెలఁగి నేఁడిదెవచ్చి శ్రీవేంకటాద్రిపై
నిలిచి లోకములెల్ల నిలిపిన శిశువూ 4-1.

నవవిధ భక్తి బేదాలలో శ్రవణ, కీర్తనాదులు బాలకృష్ణ సంకీర్తనల్లో కనిపిస్తాయి.

## 4 : 2 : 2. శ్రవణం.

శ్రవణమంటే వినడం. భగవంతుని దివ్యలీల్ని వినడం గార్గుడు శ్రవణానికి ప్రాధాన్యమిచ్చాడు. దీన్నిగురించి డాక్టరు వి రాఘవన్‌గారు- **"It is by hearing about the Lord, again and again, that we can slowly convert ourselves and take ourselves away from all mundane pre-occupations. If one develops a taste for it, gradually his ears educate them-selves against turning them-selves to anything else"**- అని వివరణ యిచ్చారు*.

లోకోత్తరమైన, అద్భుతావహమైన చేతలు భక్తుణ్ణి మొదట ఆకర్షించడం సహజం. ఇలాంటి చేతలకు అందరూ ముగ్ధులు కావడం తప్పదు.

తల్లి యశోద చందమామపాట పాడుతూ కృష్ణునికి గోరుముద్దలు తినిపిస్తుంది. కృష్ణుడు తల్లిని ఏడిపించా లనుకున్నాడు. చంద్రుణ్ణి చూచి కనుసైగ చేశాడు. చంద్రుడు రానేవచ్చాడు. దిగివచ్చిన చందమామనుచూచి తల్లి యశోద దిగాలుపడింది. ఈలాంటి దృశ్యాన్ని దర్శించి కృష్ణుని దివ్యత్వాన్ని ధ్యానంచేస్తూ భక్తుడు పరవశిస్తాడు.

పళవంజరం. రేకు 344.

వెలిపించఁబోయి తానె వెఱచెఁ దల్లియశోద
మఱచి యీ బాలునెట్టు మానిసెంటా నుండెనో
వెంటరాకుమని కృష్ణు వెరపించి యశోద
వొంటిమందలో గొంగ వున్నాడనె
అంటి గొంగ యెదుసున్నాడని నోరుదెరచితే
పెంటలై బ్రహ్మాండాలు పెక్కుగానవచ్చెను
చందమామఁబాడి తల్లి సరిఁబొత్తుకు రమ్మంటే
చందురుఁజూచి కృష్ణుఁడు సన్నసేసెను
ముందరఁ జంద్రుఁడు వచ్చి మొక్కితే యశోదచూచి
ముందేలా యంటినోయని ముంచి వెరగందెను
పాలార్చి తొట్టెలలోఁ బండఁబెట్టి యశోద
నీలవర్ణుఁ దొంగిచూచె నిద్దురోయని
వేలి శంఖచక్రాలతో నురము శ్రీసతితోడ
యీలీల శ్రీవేంకటేశుడై యున్నాడు 10-258.

## 4:2:3. కీర్తనం.

స్తుతిరూపాన వ్యక్తమయ్యే కృతులన్నీ కీర్తనలే అవుతాయి. వీటిలో నామసంకీర్తనం, ప్రాధాన్యం వహిస్తుంది రెండవది గుణసంకీర్తనం. అన్నమయ్య బాలకృష్ణ సంకీర్తనల్లో రెండవ విభాగమే కనిపిస్తుంది.

## దేసాక్షి

వెన్నముద్ద కృష్ణుఁడు వేవేలచేఁతలవాఁడు
పిన్నవాఁడై వున్నవాఁడు బిరుదైనబాలుఁడు

బాలెంత చన్నుగుడిచి బండివిరుగఁగఁదన్ని
గాలిరక్కసుని ములుగఁగమోఁది
రోలఁగట్టువడి యుట్టెలూడిగా మద్దిమాకులఁ
గూలఁదోల్చి దొల్లిపిఁడెగుట్టు తోడిబాలుఁడు

కొండగొడుగుగఁబట్టి గోకులమునెల్లఁగాచి
మెండగు గొల్లెతలతో మేలమాడి
అందనె నోరుదెరచి యశోదకు లోకములు
దండిగాఁజూపె నితఁడెదంట యైనబాలుఁడు

పరమేష్ఠికి మారొడ్డి పసిజలకులఁదెచ్చి
ధరఁబదారువేలు కాంతలఁబెండ్లాడి
ఇరవై శ్రీవేంకటాద్రి నిందరికి వరాలిచ్చి
సిరితోవెలసె నిదె చిలువపుబాలుఁడు 11-1-234

ఈ కీర్తనలో శకటాసుర భంజనం, గోవర్ధనోద్ధరణం, విశ్వరూప సందర్శనం, సాందీపపుత్రరక్షణం మొదలయిన దివ్యలీలలు కీర్తింపబడ్డాయి.

ఇంక బాలకృష్ణ సంకీర్తనలోని జానపదగేయ వరుసలను పరిశీలిద్దాం.

## సంఖ్యాసూచిక

1. "The Spiritual Heritage of Thyagaraja"
by Dr. V. Raghavan — Page: 164

2. "The Spiritual Heritage of Thyagaraja"
by Dr. V. Raghavan — Page: 151

# బాలకృష్ణ సంకీర్తనల్లో జానపదగేయ రీతులు

శిష్టవాఙ్మయంతో బాటు ఏ భాషా సాహిత్యంలోగాని అనాదృత వాఙ్మయం భాష పుట్టినప్పటినుంచి వర్ధిల్లుతూనే వుంది. దానినే జానపద వాఙ్మయంగా వ్యవహరించడం సాహిత్యచరిత్రకారుల సంప్రదాయం. తాను నమ్మిన సిద్ధాంతాన్ని ప్రజల్లో వ్యాప్తి పొందించడం కోసం కవి ప్రజలభాషల్లో ప్రజలు మెచ్చే రీతుల్లో చెప్పడానికి ప్రయత్నిస్తాడు. సాహిత్యంలో శివకవులీ తోవతొక్కి మత ప్రచారం చేశారు. ఆ శివకవులను అనుసరించిన తాళ్ళపాక కవులు కూడ వైష్ణవమత వ్యాప్తికోసం ప్రజలు మెచ్చే జానపదగేయ రీతుల్ని అనుకరించి ఎన్నో గేయాలు వ్రాశారు. బాలకృష్ణ సంకీర్తనల్లో అలాంటివెన్నో ఉన్నాయి. వాటిని పరిశీలిద్దాం.

## 5:1. మేలుకొలుపు పాటలు

భక్తిగేయాలలో మేలుకొలుపు పాటలను ఒకశాఖగా పరిగణించవచ్చు స్త్రీలు, పురుషులు తమ ఇష్టదైవతాలను గూర్చి ప్రాతఃకాలాన్నే లేచి మేలుకొలుపులు పాడుతూ ఉంటారు ప్రభాతసేవలో ఈ మేలుకొలుపులు పాడే అలవాటు ఉంటుంది ప్రారంభంలోగాని, పాదాంతంలోగాని 'మేలుకో' అనే మాట ఉండడంచేత ఇవి మేలుకొలుపులయ్యాయి. ఇవి భూపాలరాగంలో ఉండడంచేత భూపాలాలయ్యాయి. పాల్కురికి సోమనాథుడు పేర్కొన్న ప్రభాతపదాలే మేలుకొలుపులు అయి ఉంటాయని కొందరభిప్రాయం

ఎస్వీ జోగారావుగారు ''ఇదియొక వైతాళికగీతము. చిరప్రసిద్ధమైనది. యక్షగానములందు దఱచుగనే కన్పట్టుచుండును. తఱచు దేశాక్షి, మలహరి, దేవగాంధారి, భైరవి, జాళి, సౌరాష్ట్ర మొదలయిన ఉదయరాగాలలో ఉండును భూపాలరాగముతోడి దాని అనుబంధము కడు ప్రసిద్ధము[1]"-అని అభిప్రాయపడ్డారు.

ఆచార్య బిరుదురాజు రామరాజుగారు 'వైష్ణవ పరముగా నున్న మేలుకొలుపులందు-సాధారణముగా కృష్ణు నుద్దేశించిన వానిలో-మధురభక్తి గాన్పించును.

సాధారణముగా నీ మేలుఃకొలుపులు వ్రాసిన వారందరును కొంత సాహిత్యజ్ఞానము కలవారే. యతిప్రాసాది నియమములు చక్కగా పాటింప బడుటయేగాక శబ్దాలంకారములు, ప్రౌఢపదబంధములును వీనిలో నక్కడక్కడ కాననగును.

ప్రాతఃకాలమున పల్లెపట్టులం దిప్పటికిని ప్రాతర్వేళల పూజారులు మందిరములందును స్త్రీలు చల్లచేయుచునో, ఇల్లలుకుచునో, పురుషులు కార్యములు దీర్చుకొని తమప్రక్కలపైననే కూరుచుండియో, భూపాళరాగములందు భగవంతుని విభూతిని కొనియాడి తమయాత్మలను, ఇరుగుపొరుగు సోదరులను మేలుకొల్పెదరు[2]" అని విశదీకరించారు.

అన్నమయ్య బాలకృష్ణ సంకీర్తనాల్లో మేల్కొలుపుపాటలు రెండు కనిపిస్తాయి.

## భూ పా ళ ం

మిన్నక వేసాలుమాని మేలుకోవయ్యా
సన్నల నీ యోగనిద్ర చాలు మేలుకోవయ్యా

ఆవులు పేయలకుఁ గాసఁబచీఁ బిదుకవలె
గోవిందుడ యింక మేలుకొనవయ్య
ఆవలీవలె పడుచు పాటలు మఱిగివచ్చి
తోవ గాచుకున్నారు ప్రొద్దున మేలుకోవయ్యా

వాడల గోపికలెల్లావచ్చి నిన్ను ముద్దాడఁ
గూడి యున్నారిదే మేలుకొనవయ్యా
తోడనే యశోద గిన్నెతోఁ బెరుగు వంటకము
యీడకుఁ దెచ్చిపెట్టె నిఁక మేలుకోవయ్యా

పిలిచీ నందగోపుఁడు పేరుకొని యదెకన్ను
గొలుకులు విచ్చి మేలుకొనవయ్య
అలరిన శ్రీవేంకటాద్రి మీఁది బాలకృష్ణ
యిల మా మాటలు వింటివిక మేలుకోవయ్యా 1-374

ఈ కీర్తనలో ప్రతిచరణంలోనూ రెండో పాదాంతంలో 'మేలుకొనవయ్య' నాల్గో పాదాంతంలో 'మేలుకొనవయ్యా' అనే శబ్దాలు ఆవృత్తమయ్యాయి.

భూపాళం

హరికృష్ణ మేలుకొను ఆదిపురుషా
తరువాత నామోము తప్పకిటుచూడు

మేలుకొనునాయన్న మెల్లనే నీతోడి
బాలులవె పిలిచేరు బడినాడను
చాలునిఁక నిద్దరలు చద్దికాళ్ళపొద్దు
వేళాయనాతండ్రి వేగలెవే

కనుదెరవు నాతండ్రి కమలాప్తుఁడుదయించె
వనితమొక మజ్జనము వడిఁదెచ్చెను
మొనసి మీతండ్రి యిదె ముద్దాడఁజెలఁగీని
దనుజాంతకుఁడ యిఁకఁదగ మేల్కొనవేవే

లేవె నాతండ్రి నిలిల లటు పొగడేరు
శ్రీవేంకటాద్రిపతి శ్రీరమణుఁడా
దేవతల మునులుఁ జెందిన నారదాదులు
అవలనుఁ బాడేరు అకసమునందు 9-254.

## 5 : 2. జోలపాట

నిద్రపుచ్చగానికి జోకొడ్తూ పాడేది కాబట్టి జోలపాటలని లోకవ్యవహారం దీనినే ఆంగ్లంలో 'లల్లబీ' అనియూ, హిందీలో 'లోరియా' అనియూ, తమిళంలో 'తాలాట్టు' అనియూ పేర్కొంటారు. పాల్కురికి సోమనాథుడు జో సజచుచు పాడు జోలపాటలను[1] పేర్కొని ఉన్నాడు. ఇది ఉయ్యాలపాట. కాబట్టి డోలా శబ్ద భవమని కొందరి అభిప్రాయం. 'ఝూలా' అనే హిందీ శబ్దంకూడా ఈ అభి ప్రాయానికే బలాన్ని యిస్తుంది. "జో కొట్టుటకు నిదురపోయుని, వీపు తట్టుట యుని యర్థము"-అని యస్వీ. జోగారావుగారు భావిస్తున్నారు.[*]

జోలపాట ఉపయోగాన్ని గూర్చి ఇల్లిందల సరస్వతిగారు "పాటలద్వారా విజ్ఞానబోధ, తత్త్వబోధకూడా జరిగినట్లు తెలుస్తున్నది. నిద్రపోయే మనసు శాంతిని కోరుతుండటం, గాఢ సుషుప్తిలో ఏకత్వ సుఖం, శాంతి ఉంటాయి గనుక ఆ సమయంలో బిడ్డల ఆత్మను ప్రబోధిస్తూ దేహధారి అయిన జీవుడు పర మాత్మలోని ఒక అంశమని, కర్తవ్యం నిర్దేశిస్తూ గానం చేయుట ఆచారమయినది. అదికాక బిడ్డలు నిద్రించేటప్పుడు గాలి, ధూళి బిడ్డలకు సోకకుండా వారి అంతఃకరణాన్ని ప్రజ్వలింప జేయడానికి కూడా ఈ పాటలు తోడ్పడ్తాయి. అందుకొఱకే వీరగాథలు ఈపాటల్లో యిమిడిఉన్నాయి"[5] అని అభిప్రాయ పడ్డారు

ఆచార్య బిరుదురాజు రామరాజుగారు "జోలపాటలు పిల్లలజోకొట్టి నిద్ర పుచ్చుటకు పాడెదరు. ఇవి శంకరాభరణ, నవరోజు, ఆనందభైరవి, శ్రీరాగము లందుండును. ఇట్టివి పూర్వము నుండియు మన యక్షగానములందు వచ్చు చునే యున్నవి"[6] అని భావించి యున్నారు.

కల్లూరి వీరభద్రశాస్త్రిగారు "పవ్వళింపు సేవలో ఉయ్యాల నూచుచూ పాడునది లాలియనియు, జోకొట్టుచూ పాడునది జోలపాట యనియు కొద్ది భేదము. జోలయందు కేవలము విశేషణములే యుండును"[7] అని భావించారు

డాక్టర్ వెలగా వెంకటప్పయ్యగారు 'పిల్లలపాటలు' (పేజీ 55). అనే గ్రంథంలో "జోలపాటలను దాదిపాటలు అనికూడా అంటారు. జోలపాటలు తెలుగుతల్లి ప్రత్యేకత. ఈపాటలోనే తల్లి బిడ్డకు అన్నివిషయాలు చెబుతుంది తల్లిహృదయానికి దర్పణంగా ముగ్ధమనోహరంగా జోలపాటలు ఉంటాయి. ప్రధానంగా యివి తల్లుల రచనలు. ఆనోట ఆనోటపాడ బడడంచేత మార్పులకు చేర్పులకు గురికాబడ్డాయి. తల్లి తన ముద్దులబిడ్డను ఆశీర్వదించాలని వేడుకుంటూ—

శ్రీరమ్య దేహలాలీ! మాముద్దా
చిన్నారి కూనలాలీ
నారాల కూచిలాలీ మాయప్ప
కంజాత నయనలాలీ॥
దేవేశుడా విధాతానీకూతా
దీర్ఘాయు లొసగు గాత॥

అని కోరుకుంటుంది. అయితే ఇది పిల్లలకోసం రాసినపాట కాదని కృష్ణశ్రీగారి అభిప్రాయం. ఇదేఅభిప్రాయాన్ని ఆర్. వి. యస్. సుందరంగారు తన సిద్ధాంత వ్యాసంలోకూడా వెలిబుచ్చారు. అయినా ఇవి పిల్లలపాటలుగానే చలామణి అవుతున్నాయి.

తల్లి బిడ్డనుజోకొట్టి జోలపాడి నిద్రపుచ్చి తాను ఆనందించడమనేది ఒక చర్యమాత్రమేగాదు. అవ్యక్తానందాన్నిచ్చే మధురాతి మధురమయిన దివ్యాను భూతి. మాటలకు ఆలోచనలకు అందనిది. తెలుగు జోలపాటల్లో తాళ్ళపాక అన్నమయ్యగారి రచన "జో అచ్యుతానంద జోజోముకుందా" చాలా ప్రసిద్ధ మైనది. పల్లెలలో, పట్నాలలో ప్రతిగృహంలో ప్రాచుర్యం పొందింది.

ఆబిడ్డ తల్లికి కేవలం బిడ్డమాత్రమేగాక అద్భుతమైన ఆనంద సంధాయకమయిన ముకుందుడుగా కనుపిస్తాడు. తల్లి అలా ఊహిస్తుంది. ఆతల్లి ఊహలన్నీ అమృతధారలుగా రసవద్గంగలా ఆశువుగా ఆమెనోటినుంచి పాటలుగా జాలువారడం మనం చూస్తుంటాం.

"తొలుత బ్రహ్మాండంబు తొట్టెగావించి
నాలుగు వేదాలు గొలుసులమరించి"

అని పాడుతూ తన బిడ్డను సాక్షాత్తూ బాలకృష్ణుడుగా భావించి

లాలను పాడరమ్మా ఈబిడ్డ
లక్ష్మి విలాసుడమ్మా
పాదమున చక్రమమ్మా ఈబిడ్డ
వేదాంత వేద్యుడమ్మా
వేణునాదంబుతోను ఈబిడ్డ
వేదాంత వేద్యుడమ్మా
వేణునాదంబు తోను ఈబిడ్డ
వేదములు పాడునమ్మా

LIBRARY & RESEARCH CENTRE 57645

అని గొప్పగా అవ్యక్తానందంతో ఊహించుకుంటుంది. ఆ అమాయకపుతల్లి అమృతవల్లి. ఈవిధంగా తెలుగుతల్లులుపాడే జోలపాటలలో తెలుగు సంస్కృతీ ఛాయలు పెల్లుబుకుతూ వుంటాయి" అని జోలపాటనుగూర్చి వివరించారు.

అన్నమయ్య బాలకృష్ణ సంకీర్తనాలలో ఒకే ఒక జోలపాట కన్పిస్తుంది.

## దేసాళం

జో జో యని మీరు జోలపాడరో
సాజపు జయంతి నేడే సఫల మిందరికి

అదె చంద్రోదయమాయ హరి అవతారమందె
మొదలి జాతకర్మములు సేయరో
అదనపు పుత్రోత్సవమట పుణ్యాహముచేసి
కదిసి యిట్టి నామకరణముఁ జేయరో

కాయము దేవకిచ్చి గక్కన వాసుదేవుని
కీయరో గంధాక్షతలిటు విడేలు
గాయకపు గాడిదకు కవణమువెట్టి మరి
వియపు చుట్టాలెల్ల విడుపెట్టరో

షోడశోపచారములఁ జొక్కించి శ్రీవేంకటేశుఁ
జూడరో ధర్మమునిల్చె భారమణఁచె
వోడించెఁ గౌరవ దానవులఁ గంసాదులఁ జంపె
అదనే పాండవులఁ గాచెనని యర్ఘ్యమీయరో 9-172.

ఎత్తుగడలోగాని, లేదా చరణం చివరగాని 'జో జో' అనేమాట ఆవృత్తం కావడం జోలపాట లక్షణం. పై కీర్తనలో ఎత్తుగడలోనే 'జో జో' శబ్దం ఆవృత్తమయింది. ఆచార్య బిరుదురాజు రామరాజుగారు చెప్పిన రాగాల్లో కాకుండా 'దేసాళం'లో జోలపాట ఉండడం ఈ కీర్తన ప్రత్యేకత.

ఈ జోల యశోదపాడినపాటకాదు. సంతోషపారవశ్యంతో యదుకులంలోని వారందరు పాడినపాట. జయంతినాడు ఊయలకట్టి కృష్ణుడు జన్మించాడని వ్రతస్థులు పాడేపాట.

## 5 : 3. సువ్విపాట

వడ్లు దంచేటప్పుడు శ్రమాపనయార్థం అనుకొనే 'ఇస్' అనే ధ్వన్యను కరణ శబ్దమే పోటువేసే ఊపులో 'సువ్వి' అని ఏర్పడినట్లుంది. ఈ ధ్వన్యను కరణ శబ్దం ఊతగాగల పాటలే సువ్విపాటలు.

నన్నెచోడుడు సువ్విపాటలను గూర్చి "శబరకామిని యోర్తు పటికపురోల ముత్యెదురుబ్రాలొగిబోయుచు గొరుకొమ్ము రోకటగొని దంచుచు రసోత్కట కముగ బాడినట్లు" వర్ణించాడు.[8] పాల్కురికిసోమనకూడ "రోకటిపాటలట్లు వేదములు"అని పేర్కొన్నాడు.[9] విన్నకోట పెద్దన "తలకొని తగంబ్రాలు దంపెడి వేళ" తరువోజలు పాడుతారని నిర్వచించాడు.[10] ఆచార్య బిరుదురాజు రామరాజుగారు "రోకటి పాటలు త్రిశ్ర, చతురస్ర గతిలో సాగుతుంటా"యని అభిప్రాయ పడ్డారు.[11]

యస్వీ. జోగారావుగారు "ఇది యొక దంపుళ్ళపాట. చిరప్రసిద్ధమైనది. బహు యక్షగానములందు వివాహ సందర్భములందుం బ్రయుక్తమైనది. దీనికి సువ్వలాలి, సువ్వాల, సుంకులపాట, కొట్నములపాట యనియు నామాంతరములు గలవు. ఇది సువ్వాలద్విపద, సువ్వాలధాతువు అను పేర్లతో గూడం గొన్ని యక్షగానములందుం గన్పట్టు చున్నది. సువ్వి- a chorus used by women at marriages when pounding rice' అని కన్నడ నిఘంటువు లందును బేర్కొనంబడినది. సువ్వి యన్నది ధ్వన్యనుకరణశబ్దము సూంతపదమును గావచ్చును. రోకటి పోటున కెన్ని యొడుపులుండునో యాపాటకన్ని గతులుండును. అందు తురగవల్గనగతికి ప్రాచుర్య మధికము. కొన్ని యక్షగానములందు 'సుంకులు దంచెపాట' సువ్విగను, 'సుంకులు చెరిగే పాట' సువ్వాలగను గన్పట్టుచున్నది" అని అభిప్రాయ పడ్డారు.[12]

అన్నమయ్య బాలకృష్ణ సంకీర్తనాలలో ఒకే ఒక సువ్విపాట కన్పిస్తుంది.

### భూపాళం

సువ్వి సువ్వి సువ్వాలమ్మ
నవ్వుచు దేవకి నందనుంగనియె

శశి వెదచె అలసంబులు గడచె
దిశల దేవతల దిగుళ్ళు విడిచె

కావిరి విరిసె కంసుడు గినిసె
వావిరి బువ్వల వానలు గురిసె

గతిసేసె అటు గాడిద కూసె
కుతిల కుడిచి జనకుడు నోరమూసె

గగురు పొడిచె లోకము విధి విడిచె
మొగులు గురియఁగ యమునపైన నడచె

కలిజారె వేంకటపతి మీరె
అలమేల్మంగ నాంచారలుకలు దీరె 12-361

ఇది దంపుళ్ళ పాట. కన్నెలు తమ జన్మాన్ని వేంకటేశ్వరునకు కప్పంగా చెల్లించారు. హరిస్మరణ ఆ హరినొకటిలమైనందినజీవితమైంది. పాలు పిదికినా, పెరుగు చిలికినా, బియ్యం దంచినా, చెరగినా-వెంకటపతిని గురించి పాడడం వాళ్ళకు పరిపాటి అయింది.

సువ్విపాటలు ముఖ్యంగా ఖండగతిలో ఉంటాయి తాళ్ళపాకవారు అనుసరించింది కూడ ఖండగతియే, పై కీర్తనలో ఉండేగతి తరువోజలోని ఖండగతే

## 5 : 4 ఉగ్గుపాట

తల్లిదండ్రులు తమ శిశువులకు గరపే అభ్యాసం ఉగ్గుపాలతో మొదలౌతుంది. పసిపిల్లలను కాళ్ళపై పండబెట్టుకొని చిన్నగిన్నెలో కొంచెం నూనె, గంజి, పాలు, ఉప్పుగల్లు చిప్పలోవేసి వాటిని కలియగలిపించి, గరగరలాడిస్తూ, శిశువు దృష్టిని తన వైపుకు మరలించుకొని ఉగ్గు ఉగ్గు అంటూ తల్లి ఉగ్గు పోస్తుంది.

డాక్టర్ వెలగా వెంకటప్పయ్యగారు 'పిల్లల పాటలు' (56 పేజి) అనే

గ్రంథంలో లాలిపాటల కోవకు చెందిన (పాల పాటలు) "ఉగ్గుపాటలు తెలుగు తల్లి సంప్రదాయం ఉగ్గుపడుతూ తల్లి బిడ్డను ఆశీర్వదిస్తుంది. బిడ్డ పెరుగుదలను ఆశిస్తుంది.

ఊఁ ఊఁ ఉంగన్న-ఉగ్గుపాలు యిందన్న
గుంటెడు ఉగ్గు కమ్మన్న-ఉమ్మెక కక్కెక మింగన్న

జీర్ణం జీర్ణం వాతాపి జీర్ణం
గుర్రాల్‌దిన్న గుగ్గిళ్ళరిగి
ఏనుగులె దిన్న వెలక్కాయిలరిగి
అబ్బాయి తాగిన పాలు అముదం అరిగి" "అని పాడుతుందన్నారు.

ఇంకా ఉగ్గు పాటల విశిష్టతను పేర్కొంటూ "ఈ గేయం పాపకు అర్థం కావాలనికాదు. గేయం పాడుతూ తల్లి ఒక అవ్యక్తమైన ఆనందానుభూతి పొందుతుంది.

రోజు రోజుకు పెపాయిలలో వస్తున్న మార్పు మన సంస్కృతీ స్రవంతిలో మిళితం చేయడానికి ఈ పాల గేయాలు మధురమైన ఆలంబనాలు అంటారు కవిగారు ఈ గేయాలలో సాధారణంగా రెండుపాత్రలుంటాయి. అవి తల్లి బిడ్డ. చిట్టి పొట్టి మాటలతో తల్లి బిడ్డను అలరిస్తుంది. ఇచ్చట భాష, భావానికి అతీతంగా ఉరకలు వేస్తుంది. తనకు తెలిసిందల్లా బిడ్డను తెలియాలనే ఒక అవ్యక్తమైన తపనతో బిడ్డ చేయి ఊపుతో

'చేయి ఊచమ్మ చేయి ఊచు
సంతకు పోదాం చేయి ఊచు
కనగిలు తిందాం చేయి ఊచు
వ్వంగ కొందాం అంటుంది చేయి ఊచు' అంటుంది.

ఇలా చేయడం తల్లికీ పిల్లకు సరదా కాక బిడ్డకు వ్యాయామంకూడ. డా॥ రామరాజుగారు తెలంగాణ ప్రాంతంలో ప్రచారంలోవుండే ఒక పాట ప్రయోజనాన్ని యిలా వివరించారు.

తల్లి శిశువును తన తొడలపై కూర్చుండబెట్టి ఒక చేయి బిడ్డ వీపుపైన మరొక చేయి రొమ్ముపై వుంచి పాట పాడుచు ముందు వెనుకలకూపుచు తాను

గూత ఊగును. శిశువు ఊ ఊ అనుచు వెనుక ముందులకూగును. దీనివలన శిశువు శరీరమున కంతటికి కావలసినంత పరిశ్రమకలుగును. ఊపుతో శరీర మంతట రక్తప్రసారం జరుగునటులే యీ పాట యందలి "గంగెద్దా" యను అంత్యప్రాసలు లయను రక్తము వెంట శరీరమంతటను ప్రాకించును.

ఊగు ఊగు గంగెద్దా
ఉగ్గు పాలే గంగెద్దా
సోలెడు గంగెద్దా
సోలెడు పాలే గంగెద్దా

. .. .. ... . . .. ఇలా సాగిపోతుంది ఈ పాట."
అని వివరించారు

ఊఁ ఊఁ ఊంగన్న ఉగ్గపాలు ఇండన్న
గుంటెడు ఉగ్గు కమ్మన్న-ఉమ్మక్క కక్కక మింగన్న

అని పాడుతూ తల్లులు పిల్లలకు ఉగ్గుపోస్తారు ఈ ఉగ్గు జీర్ణమయ్యే దానికి 'జీర్ణం జీర్ణం వాతాపి జీర్ణం' అని పాడ్తారు.

అన్నమయ్య బాలకృష్ణ సంకీర్తనాలలో ఒకా ఒక ఉగ్గుపాట కనిపిస్తుంది.

భైరవి

ఉగ్గువెట్టరే వోయమ్మా చె
య్యొగ్గీనిదె శిశు వోయమ్మా

కడుపులోని లోకమ్ములు కదలీ
నొదలూచకురే వోయమ్మా
తొడికెడి సరుగన తొలఁగ తీయరే
వుడికెడి పాలివి వోయమ్మా

చప్పలు వట్టుక సన్నపు బాలుని
నుప్పర మెత్తకు రోయమ్మా
అప్పుడె సకలము నదిమీనేరనె
వొప్పదు తియ్యరె వోయమ్మా

'కొయ్యాలు లేటు చేతుల నలంగించక
వుయ్యాల నిడరే వోయమ్మా
కొయ్యమాటలను కొంప్ల తిమ్మని
ఒయ్యన తిట్టకు రోరమ్మా 12-97

ఇందులో 'ఉగ్గు' అనే శబ్దం పల్లవి ఆదిలోనే అవృత్తమయింది. ఉగ్గు పెట్టిన తర్వాత తల్లులు బిడ్డలకుచేసే చేష్టలు మొత్తం పై కీర్తనలో వర్ణితా లయ్యాయి. పై కీర్తన చతురస్రగతిలో సాగింది.

ఇది ఒక కన్నతల్లి ఉత్కంఠ. ఈ పాటలో అన్నమయ్య యశోదగా తాదాత్మ్యం చెందినట్లు కనిపిస్తాడు. వాత్సల్యంరసం అయినా, కాకపోయినా రసానుభూతిని కలిగించే ఈపాటలో వాత్సల్యం రసస్థాయిని అందుకొంది.

గోపభామినులు బాలకృష్ణుని వదలి క్షణమైనా నిలువలేరు. ఆ బాలుని తలుస్తూ, తలలూస్తూ అనిర్వచనీయమైన అనుభూతిని పొందారు. అయినప్పటికీ వాళ్ళకు తీరని అసంతృప్తి. పరమాత్మను దర్శించి తరించలేని జీవాత్మల పరితాపం వాళ్ళది. పరబ్రహ్మను భావించి అనుభవించలేని ఆవేదన వాళ్ళది.

భామలు బాలునిచేరారు. పరిసరాలు గమనించకయే పరవశించి రసలోలులయ్యారు. బాలుని బొమ్మవలె ఆడించారు. బొంగరంలాగ త్రిప్పారు. యశోద పరుగునచేరి వారిని వారించింది. చిన్నిచేతులు సాచే చిన్ని శిశువుకు ఉగ్గు పెట్టమంది. ఆ ఒయ్యారి భామలు బాలుని చేతుల్లోకి తీసుకొని కదప సాగారు. 'అయ్యో! కడుపులోని లోగాలు కదలిపోతాయి. జాగ్రత్త!' అని యశోద వాళ్ళను హెచ్చరించింది. వేడిపాలను ఎక్కడ తనబాలుడుతాకి ఒలకబోసుకుంటాడో అని బాలుని తొలగ తీయండని వాపోయింది. కాంతలు బాలుని జబ్బలు పట్టుకొని పైకెత్తి బంతులాడసాగారు 'మీరు వాణ్ణి పైకెత్తితే బాలుడు సృష్టినంతా చప్పరించివేస్తాడు సుమా' అంది ఆతల్లి. మగువలు ముద్దు కృష్ణుని నలిపసాగారు. ఆతల్లి సహనం చచ్చిపోయింది. 'ఎందుకమ్మా చిన్ని బాలుని అంతగా నలిపడం. ఉయ్యాలలో ఉంచండి' అని మందలించింది. వారేదో దుబారాగ మాట్లాడారు బాలుని గురించి. 'నా బాలుడంటే ఎవరను కొన్నారే? సాక్షాత్తు ఏడుకొండలవాడే! మీకొయ్యమాటలు మాని వచ్చినదారిన వెళ్ళండి' అని కసిర్తి పంపింది.

భక్తుని హృదయం విచిత్రమైంది. అన్నమయ్య బాలుడంటూనే పర తత్త్వాన్ని బోధించాడు.

## 5 : 5. గొబ్బిపాట

'గొబ్బి' శబ్ద వ్యుత్పత్తిని గురించి ప్రధానంగా రెండు అభిప్రాయా లున్నాయి మొదటిది గర్భశబ్దభవ మనడం. రెండవది గోపికల్ శబ్దభవమనడం.

సంక్రాంతి సమయాల్లో ఆడపిల్లలు గొబ్బిల్లుపెట్టి పాటలు పాడడం గొబ్బిళ్ళపదాలుగా వ్యవహరింపబడుతున్నాయి. పాల్కురికి సోమనాథుడు "చుట్టును చప్పటులుపెట్టి, గునిసి గునిసి యాడుటను" వర్ణించి ఉన్నాడు.[13]

గొబ్బిళ్ళుఅంటే వేడుక, క్రీడావిశేషం, పాట, నమస్కారభేదం అనే అర్థాలు సూర్యరాయాంధ్ర నిఘంటువులో చెప్పబడ్డాయి.

యస్వీ. జోగారావుగారు "'గొబ్బిళ్ళనఁగా ఒక ఆడుపిల్లల పండుగ. ఇందూతపదము విశేషము. గతియందును విలక్షణత గలదు. ఇది తాళ్ళ పాకవారి సంకీర్తన లక్షణమున నిబంధపదముగాఁ పరిగణింపఁబడినది అర్ధ చంద్రిక పదము, ఏలపదము, చందమామ పదము మొదలగువానితో పాటు 'పాదయుగళముగ బహుజన సంప్రయుక్తిఁబరగు'[14]నని చెప్పబడినట్లు అభి ప్రాయపడ్డారు.[15]

డాక్టరు వేటూరి ఆనందమూర్తిగారు "చతురస్రగతిలో సాగు నీ గొబ్బి పదము కరతాళగతుల కనుకూలమగు లయవిన్యాసముగల చక్కనిరచన" అని పేర్కొన్నారు.[16]

ఆచార్య బిరుదురాజు రామరాజుగారు "'బొడ్డెమ్మ', 'బ్రతుకమ్మ' పండు గలు తెలంగాణము ప్రత్యేకతను చాటునట్టివి. ఈ పండుగలు సాగరాంధ్ర దేశమున కానరావు. బొడ్డెమ్మ పిల్లలపండుగ. ఇది బ్రతుకమ్మ పండుగకు పూర్వము తొమ్మిది దినములు జరుగును. ఇందులో పెద్దలంతగా పాల్గొనరు. ప్రేక్షకత్వమేగాని పెద్దరికము వారికేమియు నుండదు. పుట్టమన్నుతో నొక పీట

మీద ఐదంతరువుల బొడ్డెమ్మను భాద్రపద బహుళ పంచమినాడు నిర్మింతురు. దానిపై నొక కలశముంచెదరు. కలశముపై నొక కణుము (క్రొత్త రవికెబట్ట) నుంచి, పసుపు గౌరమ్మను నిల్పి, పసుపు కుంకుమలిడి, రుద్రాక్ష, గోరంట, తీవపువ్వులతో నలంకరింతురు. ఇది ప్రతియింటిలో చేయనవసరములేదు. పల్లెటూరియందు వాడకొక్క కుటుంబము వారైనను చేసిన చాలును. సాయంకాలమున ఇంటిముందర నలికి ముగ్గులుపెట్టి బొడ్డెమ్మ నచ్చట నిలుపగనే ఆ వాడలో నుండు ఆడపిల్లలందరచ్చట చేరుకొందురు. పెద్దలీ వినోదమును చూచుటకై వచ్చెదరు. చూడవచ్చిన పెద్దలలో నొకస్త్రీ పాటలు చెప్పుచుండగా పిల్లలు చేతులుతట్టుచు బొడ్డెమ్మచుట్టు తిరుగుచు పాడెదరు. సాధారణముగా బ్రతుకమ్మ పండుగలప్పుడు పాడెడు పాటలను గూడ ఈ సమయమున పాడుదురు. ఈ బొడ్డెమ్మ పండుగ మహాలయఅమావాస్యతో పూర్తియగును. బొడ్డెమ్మ నృత్యములను, ఆటపాటలను మన మౌత్తరాహుల 'గర్బా' నృత్యముతో పోల్చుకొనవచ్చును. 'గర్బా' శబ్దమే 'గొబ్బి' యని పండితుల యభిప్రాయము. ఆంధ్రదేశమున గొబ్బియాటలు మన మెరిగినవే, బొడ్డెమ్మకూడ వాని యనుకరణయే యని వారభిప్రాయము" అని వివరించారు.[11]

అన్నమయ్య బాలకృష్ణ సంకీర్తనాలలో ఒకేఒక గొబ్బిపాట కనిపిస్తుంది.

### దేసాళం

కొలని దోపరికి గొబ్బిళ్లో యదు
కుల స్వామికిని గొబ్బిళ్లో

కొండగొడుగుగా గోవులఁగాచిన
కొండుక శిశువుకు గొబ్బిళ్లో
దుండగంపు దైత్యుల కెల్లను తల
గుండు గండనికి గొబ్బిళ్లో

పాపవిధుల శిశుపాలుని తిట్ల
కోపగానికిని గొబ్బిళ్లో
యేపునఁ గంసుని యిడుమలఁ బెట్టిన
గోపబాలునికి గొబ్బిళ్లో

దంపివైరులను త్రుంచిన దమజుల
గుండె దిగులువకు గొబ్బిళ్ళో
వెండిఁబైఁడి యగు వేంకటగిరిపై
కొండలయ్యకును గొబ్బిళ్లో 12-98

ఇందులో 'గొబ్బిళ్లు' శబ్దం ప్రతిపాదాంతంలోనూ ఆవృత్తమయింది. ఈకీర్తన చతురస్రగతిలో సాగింది.

ఈ గొబ్బిళ్లపాట యదుకుల తిలకుని నాయకునిగాఁజేసి కన్నెపిల్లలు పాడింది. గోపికలు తమ ఊహలలో ఉయ్యాలలూగిన వీరశృంగారమూర్తి అయిన వంశీమోహనుని పారవశ్యంతో గానం చేశారు. అన్నమయ్య ఆ గోపికలలో గోపికయై ఆడాడు. పాడాడు.

కృష్ణుడు కొలనిదొంగ. జలకాలాడే గోపికల వలువలను అపహరించాడు. గోవర్ధన గిరినిఎత్తి, గొడుగుగాపట్టి గోవులను, గోపాలురను కాపాడాడు. దుండగులైన దైత్యుల తలలు తరిగినదిట్ట. పాపిఅయిన శిశుపాలుని తలను త్రుంచినవాడు. కంసుని మానసికచిత్రవధకు గురిచేసి చంపినవాడు. దుర్మార్గులై విర్రవీగిన రాకాసుల గుండెలకు దిగులైనవాడు. వెండి, బంగారు రంగుల కలయిక అయిన వేంకటగిరిపై కాపురమై నిలిచినవాడు.

ఈ పల్లవాంగనల గొబ్బిపదం మన హృదయాలనే పల్లవింపఁజేస్తుంది

## 5 : 6. దోబూచి

'దోబూచి' అనేది బాలక్రీడల్లో ఒకటి. పసిబిడ్డలను లాలింపేటప్పుడు, ఆడించేటప్పుడు పెద్దలు గేయాలను ఆలపించడం పరిపాటి. అలాంటి కోవకు చెందింపే ఈ దోబూచి.

తల్లులు సాధారణంగా తమకళ్ళను మూసుకొని 'దోబూచి' అంటూ అకస్మాత్తుగా కళ్ళను తెరచి బిడ్డలను విస్మయపరస్తూ ఉంటారు. ఇలాంటి క్రీడను 'దాగిలి ముచ్చులాట' అని కూడ అంటారు. తల్లి దొరదొంగ కళ్లుమూస్తుంది. అప్పుడు తోడిదొంగలు దాగుకొంటాయి. దొరదొంగ వాళ్ళను వెదకి పట్టుకోవడం ఆట. ఈ దాగిలి ముచ్చులాటనే దోబూచిఆటగా చెబుతారు.

అన్నమయ్య బాలకృష్ణ సంకీర్తనల్లో ఒకటిక దోబూచి కీర్తన కనిపిస్తుంది.

### ధన్నాసి

బండె విరిచి పిన్నపాపలతో నాడి
దుండగీఁడువచ్చె దోబూచి

పెరుగు వెన్నలును బ్రియమువవే
మరు మురిపెంచు మాయకాఁడు
వేరవున్నాఁదన విధము దాఁచుకొని
దొఁదొంగ వచ్చె దోబూచి

పడుచుగుబ్బెత పరపుపైపోక
ముడికొంగు నిద్రముంపునను
పడియుదా వద్దఁ బవళించివట్టి
తొడుకు దొంగవచ్చె దోబూచి

గొల్లపల్లెలో యిల్లిల్లూ చొచ్చి
కొల్లలాడిన కోడెకాఁడు
మొల్లయినా వేంకటేశుఁడు యిదె
తొల్లిట దొంగవచ్చె దోబూచి 12–227

ఇందులో 'దోబూచి' అనే శబ్దం ప్రతి చరణాంతంలోనూ ఆవృత్తమయింది. కీర్తన చతురస్రగతిలో నడిచింది.

## 5 : 7. కూ గూ గు

బాలక్రీడల్లో దొంగలు ఇతరులను పట్టబోయేటప్పుడు 'అడుగో' అని చూపడం జరుగుతుంది. ఈ 'అడుగో' అనేపదం గో గో గో గొ గ్గొగో, గు గ్గూ గూ, కూ గూ గూ గా కాలాంతరంలో ఏర్పడిందని కొందరి అభిప్రాయం. కోతి కొమ్మచ్చి ఆడేటప్పుడు బాలురు వేటికిన్ని 'గుగ్గుగూ కొమ్మంచు' అంటూ ఊత పదాలను పలకడం వాడుకలోవుంది. 'దోబూచి' వంటిదే ఈ 'కూగూగు' కూడా.

అన్నమయ్య బాలకృష్ణ సంకీర్తనల్లో ఒకొకక కూగూగు కీర్తన కనిపిస్తుంది

## శంకరాభరణం

గుబ్బు తెలిగిన దొంగ కూగూగు పిలి
గుడిలోనే దాగేని కూగూగు

నెలతల దోచేని నీళ్లాడగానె
కొలని దరిని దొంగ కూగూగు
బలువైన వుట్ల పాలారగించేని
కొలడి మీరిన దొంగ కూగూగు

చల్లలమ్మంగ చనుకట్టు దొడికేవి
గొల్లెతలను దొంగ కూగూగు
యిల్లిల్లు దప్పక యిందరి పాలిండ్ల
కొల్లలాడినదొంగ కూగూగు

తావుకొన్న దొంగలదగిలి పట్టుండిదె
గోవులలో దొంగ కూగూగు
శ్రీవేంకటగిరి చెలువుండో యేమొ
కోవిదుడగు దొంగ కూగూగు 1-56

ఇందులో 'కూగూగు' శబ్దం ప్రతిపాదాంతంలోను ఆవృత్తమయింది. ఈ కీర్తనకూడ చతురస్రగతిలోనే సాగింది.

ఇంక బాలకృష్ణ సంకీర్తనల్లోని నిబంధపదాంగాలను, సంగీతాన్ని గూర్చి పరిశీలిద్దాం.

## సంఖ్యాసూచిక

1. ఆంధ్రయక్షగాన వాఙ్మయ చరిత్ర - యస్వీ. జోగారావు పుట. 340
2. తెలుగు జానపదగేయ సాహిత్యము - ఆచార్య బిరుదురాజు రామరాజు పుటలు. 400, 401, 402, 403.

3. బసవపురాణం - పాల్కురికి సోమనాథుడు పుట: 68

4. ఆంధ్ర యక్షగాన వాఙ్మయ చరిత్ర - యస్వీ. జోగారావు పుట: 324

5. లాలిపాటలు-జోలపాటలు - ఇల్లిందల సరస్వతి ఆంధ్రపత్రిక 1949 అక్టోబరు 26. పుట: 18

6. తెలుగు జానపదగేయ సాహిత్యము - ఆచార్య బిరుదురాజు రామరాజు. పుట: 472

7. త్యాగరాజ కీర్తనలు (ప్రథమ సంపుటము) - కల్లూరి వీరభద్రశాస్త్రి పుట: 219

8. కుమార సంభవము - నన్నెచోడుడు పుట: 6-47

9. బసవ పురాణము - పాల్కురికి సోమనాథుడు

10. కావ్యాలంకార చూడామణి - విన్నకోట పెద్దన.

11. 573వ అన్నమయ్య జయంతి మహోత్సవాలు (మే 18 1981) సందర్భంగా డాక్టరు బిరుదురాజు రామరాజు సమర్పించిన 'అన్నమయ్య పాటలలో జానపదరీతులు'-అనే వ్యాసంలో.

12. ఆంధ్ర యక్షగాన వాఙ్మయ చరిత్ర - డాక్టర్ యస్వీ. జోగారావు పుటలు: 348, 349

13. బసవపురాణము - పాల్కురికి సోమనాథుడు.

14. సంకీర్తన లక్షణము - చిన తిరుమలాచార్యులు పుటలు: 50, 51

15. ఆంధ్ర యక్షగాన వాఙ్మయ చరిత్ర - డాక్టర్ యస్వీ. జోగారావు పుట: 321

16. తాళ్ళపాక కవుల పదకవితలు-భాషాప్రయోగ విశేషాలు - డాక్టర్ వేటూరి ఆనందమూర్తి. పుట: 343

17. తెలుగు జానపదగేయ సాహిత్యము - ఆచార్య బిరుదురాజు రామరాజు పుటలు: 457, 458.

# బాలకృష్ణ సంకీర్తనల్లో సంగీతం

బాలకృష్ణ సంకీర్తనల్లో సంగీతాన్ని గూర్చి చర్చించే ముందుగా పదం, సంకీర్తన, కృతి అనేవాటిని స్థూలంగానైనా సూచించడం సమంజసం. ప్రప్రథమంగా పదంఅంటే ఏమిటో పరామర్శిద్దాం. కీ॥శే॥ పింగళి లక్ష్మీకాంతంగారు పదకవిత్వంయొక్క పుట్టుకను వివరిస్తూ ఆటపాటలేక నృత్యమే పదకవిత్వానికి కారణమన్నారు. ఇందుండే నృత్యశబ్దగీతాలే క్రమంగా నాట్య పద్య సంగీతాలుగా పరిణమించాయని తెలిపారు. ఇక 'పదకవితనుంచే పద్యకవిత్వం జనించింది'అని రాళ్లపల్లివారి అభిప్రాయం.

పదగతౌ పద్యతే అనేన ఇతిపదమ్ అనే వ్యుత్పత్తినిబట్టి 'పొందబడింది' అని దీనిఅర్థం. ఈపదమే రాగతాళాల నాశ్రయించి సంగీతాత్మక ప్రక్రియగా పేరుకెక్కింది. ఈపదం అనేది పాల్కురికి సోమన కాలానికే బాగా ప్రచారంలో వుంది.

పదమునకు చిహ్నము, వంచన, పాదము, నెపము, స్థలము, కిరణము, ప్రయత్నము, ఉద్యోగము, రక్షణ, స్థానము, సుబన్తతిఙన్తములు, బాణము, పదార్థము, వాక్యము, కాలిఅడుగుజాడ, పాట అని అనేకార్థాలున్నట్లు నిఘంటువులు పేర్కొంటున్నాయి.

లాక్షణికులు 'పద్యంచతుష్పదమ్' అన్నారు. నాల్గు పాదాల పద్యంలో నాల్గవభాగం, ద్విపదలో రెండవభాగం, షట్పదిలో ఆరవభాగం, సప్తపదిలో 7వ భాగం, అష్టపదుల్లో ఎనిమిదవభాగం 'పద'మని పిలువబడుతుంది.

ఈపదాన్ని భరతముని స్వరతాళ పదాత్మకమైనదనీ, అర్థసహితమైన అక్షరాలతో కూడినది పదమనీ, ఇది నిబద్ధం, అని బద్ధం అని రెండువిధాలనీ పేర్కొన్నారు. చినతిరుమలాచార్యులుకూడా తన 'సంకీర్తన లక్షణం'లో పై అభిప్రాయాన్నే వెలిబుచ్చారు అంతేగాకుండా 'మహనీయుంబగు సంకీర్తన నామక పదసాంప్రదాయం బెట్టిదనిన' అనిపదాన్ని సంకీర్తన పర్యాయముగా ప్రయోగించారు. ఇతడు అన్నమయ్య కీర్తనలను స్తుతించే సందర్భంలోకూడా పదాలుగానే పేర్కొన్నాడు.

OFFICE OF THE SPECIAL ... DAS ... YA PROJECT.

పావనములు హరిభక్తి విభాసితములు సర్వమంత్రపరమరహస్యోద్భావనములు గాయకనికరావనములు తాళ్ళపాకయన్నయపదములు అను దానినిబట్టి అన్నమయ్య నాటికే పదము, సంకీర్తన అనేవి పర్యాయపదములుగా ఉన్నట్లు విస్పష్టము.

వర్ణ్య విషయాన్నిబట్టి ఈ పదాలు శృంగార వైరాగ్యములని రెండు విధాలు. 'పదములు శృంగార వధూమృదు మధుర మనోజ్ఞవాక్య మిశ్రములైన' చో 'విదితార్థ గ్రామ్యోక్తులు వదిలముగా పొంకమెఱిగి పలుక'వలెనట. వైరాగ్య పదములైనచొ 'అగ్రామ్యరమ్య విష్ణుచరితో దారములై' ఉండవలెనట.

లక్షణభేదాన్నిబట్టి పదాలు వృత్త, నిబంధ, అనిబంధ లని .మూడు రకాలు. వృత్తపదంలో విషమ, సమ, అర్థసమములని మూడుభేదాలున్నాయి. నాల్గుపాదా లొకటిగాఉంటే సమం. నాలుగూ నాలుగువిధాలుగా ఉంటె విషమం. విషమపాదాలొకరీతిలో సమపాదాలింకొక రీతిలో ఉంటే అర్థ సమం. నియతాక్షర సంబంధం కలిగి ఛందోయతి సమన్వితమై తాళపాదాలతో కూడినది నిబంధపదం. దీనికి ఉద్గ్రాహ, మేలాపక, ధ్రువ, ఆభోగ, అంతరి ఆనే అయిదు అవయవాలుంటాయి. నిబంధపదంలో ఒకటిగానీ అంతకుమించి గానీ చరణాలుండవచ్చు. ఈ అన్నిచరణాల్లోని అర్థం ఏకవాక్యంగా గుదిగ్రుచ్చి నట్లుగా పదం చివర మరలమరలా భాసిల్లే పల్లవి ఒకటి ఉంటుంది. 'పద సమానమాన పాదయుగ్మము' కలిగిఉంటే పల్లవి. అందులో సగం ఏకపాదం కలిగిఉంటే శిఖాపదం అని అంటారు. ఈ వివరణల నన్నింటినీ సంగీతచూడా మణినుండి తెలిసికొనవచ్చును. మూడవరకమైన అనిబంధపదం తాళబంధ చ్ఛందో విరహితం. దీనినే చూర్ణం లేక తాళగంధి అనికూడా అంటారు కృష్ణమాచార్యుల సింహగిరి నరహరి వచనాలు, పెదతిరుమలయ్య వైరాగ్యవచన మాలికలు ఈ చూర్ణపద శాఖకు చెందినవే.

సంకీర్తనం: తాళ్ళపాకవారి కాలంలో పదానికే సంకీర్తనమని వ్యవహారం. దీనినే మనం నేడు గేయమంటున్నాం. కృంతసం శబ్దనే కీర్తింపేది కీర్తన. 'సమ్యక్ కీర్తనం సంకీర్తనమ్' అవుతుంది. భక్తిభావంతో కీర్తించి పాడబడేది సంకీర్తన. భక్త్యాత్మకాలైన వీటిని కృష్ణమాచార్యులు ధ్యానసంకీర్తనలని పేర్కొన్నాడు.

జయదేవుని అష్టపదుల్లో ఉద్గ్రాహం అనుపల్లవిగా ధృవంపల్లవిగా ఉన్నాయి. నారాయణతీర్థుల తరంగాలలో పల్లవి ముందుకువచ్చి ఒక పంక్తిగా తర్వాత రెండుపంక్తులు ఉద్గ్రాహం అనుపల్లవిగా మారాయి. తాళ్ళపాకవారి కాలంలో ఒక్కొక్కటి నాలుగేసి పంక్తులతో మూడుచరణాలు కూర్పబడ్డాయి. త్యాగయ్య దీక్షితుల కృతుల్లో ఒకచరణమే కన్పడుతుంది. క్షేత్రయ్య నాటికి శృంగార సంకీర్తనలు పదాలుగా, త్యాగయ్య నాటికి ఆధ్యాత్మికసంకీర్తనలు కృతులుగా రూఢికెక్కాయి

కృతి: సామాన్యంగా కృతి అంటే రచన అని అర్థం. ఈ కృతిఅనే పదానికి ప్రయత్నము, చేయుట, ప్రబంధము, వాగ్విషయకర్మ, పుస్తకము, చదువరి, ధన్యుడు, నేర్పరి, సంతానము, హింస, ఇరువది, ఒకఛందస్సు, వర్గగణితము-అనే అర్థాలున్నాయి సంగీతంలో కృతి అనే రచనవేరు. కృతిరచయిత తనమనస్సు ఏవిధంగా ప్రసరిస్తుందో ఆపద్ధతిలో నూతనంగా సృష్టిస్తాడు. ఈకృతికి పల్లవి, అనుపల్లవి చరణాలు అనే అంగాలుంటాయి. చరణంలోని ఉత్తరభాగం సాధారణంగా అనుపల్లవిని పోలిఉంటుంది.

ఈకృతినే కొందరు కీర్తన అనికూడా అంటారు. కాని ఈరెంటికి కొన్నిభేదాలున్నాయి. పురాతనమైన కీర్తనలో సంగీతంకంటె సాహిత్యం ప్రధానం, కృతిలో సంగీతం ప్రధానం. కీర్తనల్లోని సాహిత్యం మత, దైవ, పురాణ, భక్తులగురించి ఉండాలి. ఇక కృతిలోని సాహిత్యం రాజపోషకస్తుతిగానీ, దైవస్తుతిగానీ, వేదాంతసంబంధంగానీ అయిఉండాలి. కీర్తనలో అనుపల్లవి తప్పక ఉండాలి అనే నిర్బంధమేమీలేదు. ఇంవలి నడక నెమ్మదిగా ఉంటుంది. ఇవి సాధారణ రాగాల్లో రచింపబడతాయి. కృతులు మాత్రం అపూర్వరాగాల్లో రచింపబడడమే కాక 'సంగతి' అనే ముఖ్యమైన అంగం కలిగిఉంటాయి. ఈ సంగతిని మొట్టమొదట కల్పించినవారు శ్రీత్యాగరాజులవారు. వీరి కాలంనుంచీ కీర్తనకు కృతి అనే వ్యవహారం వచ్చింది. ప్రస్తుతం బాలకృష్ణ సంకీర్తనల్లోని యతులు ప్రాసలు, వివిధగతుల్ని గూర్చి పరామర్శిద్దాం.

సుప్రసిద్ధ వాగ్గేయకారుడు అయిన అన్నమయ్య సంస్కృతంలో 'సంకీర్తన లక్షణము' అనే గ్రంథాన్ని రచించాడు. ఇది అలభ్యం. దీనిని చినతిరుమలయ్య ఆంధ్రీకరణం చేశాడు. ఇది ప్రస్తుతం లభ్యం. 'మహనీయమగు సంకీర్తన

నామకపద సంప్రదాయము'ను సంపూర్ణంగా వివరించిన లక్షణ గ్రంథం 'సంకీర్తన లక్షణం'.

తిరుమలయ్య తన లక్షణ గ్రంథంలో పదాల్ని (1) వృత్తపదం, (2) నిబంధపదం, (3) అనిబంధపదం అని మూడు విధాలుగా వర్గీకరించాడు.

నిబంధ పదానికి యతులు, ప్రాసలు, మాత్రాగణాలు, మార్గదేశితాళాలు ముద్ర అనే ఐదు అంగాలు చెప్పారు.

అన్నమయ్య బాలకృష్ణ సంకీర్తనల్లో ఉండే నిబంధపదాల అంశాలను పరిశీలిద్దాం.

## 6 : 1. యతులు

పద్యంలో ప్రతిపాదం మొదటి అక్షరం 'యతి' అనబడుతుంది. ఆయా పాదాల్లో లక్షణంలో నియమించిన విధంగా పాదప్రథమాక్షరాలుకాని లేదా వాటి మిత్రాక్షరాలుకాని కూర్చాలి. యతిలో కొన్నికొన్ని అక్షరాలు ఒకదాని కొకటి చెల్లుతాయి.

అన్నమయ్య బాలకృష్ణ సంకీర్తనల్లో అధికంగా ప్రాణివిరామం, సరసవళి వర్గజయతి, స్వరప్రధానవళి కనిపిస్తాయి. అక్కడక్కడ ప్రాసయతులు కూడా కనిపిస్తాయి.

### స్వరప్రధానవళి:-

అచ్సంధిగల శబ్దాల్లో పరపదాద్యచ్చుకు యతిమైత్రిని కూర్చడం స్వర ప్రధానవళి. ఉదాహరణకు అన్నమయ్య బాలకృష్ణ సంకీర్తనల్లో కనిపించే స్వర ప్రధానవళులు.

1) అట్టిదానె శ్రీవేంకటాద్రిం బాండురంగమున 6-217

2) అప్పపు బాలుడై శకటాసురు మర్దించినాడు 8-285

3) అదర శ్రావణ బహుళాష్టమి నేడితడు 10-160

4) అరయ శ్రావణ బహుళాష్టమి చంద్రోదయాన 19-333

## స్వరమైత్రీవళి:-

i అ,ఆ,ఐ,ఔ ii ఇ,ఈ,ఋ,ౠ,ఎ,ఏ iii ఉ. ఊ. ఒ. ఓ-ఇందులో ఒక్కొ వర్గంలోని అక్షరాలకు యతిమైత్రిని చెప్పడం స్వరమైత్రీవళి. అన్నమయ్య బాలకృష్ణ సంకీర్తనల్లో స్వరమైత్రికి ఒక ఉదాహరణం మాత్రం కనిపిస్తుంది.

1) ఔనా మఱవకువే అట్టే కానీరా 25-514

## ప్రాణివిరామం:-

హల్లుకు యతిమైత్రిని కూర్చడంలో హల్లుకే కాకుండా దానిమీద ఉండే అచ్చుకు కూడ మైత్రిని చెప్పడం ప్రాణివిరామం. iక,కా,కై,కౌ iiకి,కీ,కృ,కౄ,కె,కే iii కు,కూ,కొ,కో మొదలయినవి.

ఉదాహరణకు అన్నమయ్య బాలకృష్ణ సంకీర్తనల్లో కనిపించేవి.

1) కావించి బ్రహ్మాండాలు కడుపున నిడుకొని 6-31
2) కలసె నంతలోనె కౌఁగిలించి రతులను 18-139
3) కివ్వకివ్వ నవ్వ నణకించి జూండ 1-256
4) కొండవంటి దేవుఁడిదే కోనేటి కఱుతను 9-113
5) గోవులఁ గాచినవాఁడు గొల్లెతల మేనిగబ్బు 12-156
6) నారి కడుపు వక్కలు నానిన సనగలు 1-256
7) పరమ పురుషుఁడట పసులఁ గాచెనట 17-415

## వర్గజయతి:-

కవర్గ, చవర్గ, టవర్గ, తవర్గ, పవర్గాలోని అనునాసికాలు తప్ప ఆయా వర్గాల్లోని తక్కిన నాలుగు అక్షరాలకు యతిమైత్రి చెల్లుతుంది.

అన్నమయ్య బాలకృష్ణ సంకీర్తనల్లో కొన్ని ఉదాహరణలు.

1) కదలె బండి కండ్లు ఘనమైన మ్రోఁతతోడ 10-178
2) కావరపు కంసుని గర్వమణఁగె 10-20
3) చన్నులపై పయ్యెదేల జారెనేనీకు 24-186
4) చాలుకొని శిష్టులెల్ల జయవెట్టగ 10-178

5) కాపుచేరెఁ దిడుతేరు ధర్మములు నిలువగ 10-178
6) పసిబాలవయసున బండిదని విరిచితి 10-171
7) భావించి వ్రజలాల పారణసేయరో నేఁడు 10-20

సరసవళి:—

అ,య,హ-చ,ఛ,జ,ఝ,శ,ష,స-న,ణ-వీటిలో అయావర్గాలకు యతి మైత్రిని చెప్పడం సరసవళి.

అన్నమయ్య బాలకృష్ణ సంకీర్తనల్లో సరసవళికి కొన్ని ఉదాహరణలు కనిపిస్తాయి

1) అదె చంద్రోదయమాయ హరి యవతారమంటె 9-172
2) హరికృష్ణ మేలుకొను ఆదిపురుషా 9-254
3) హరిగాఁడు గదా అడనున్న బిడ్డడు 6-65
4) హరి కర్త్యములీలో జయంతి పండుగ సేయరో 10-1
5) సాధించె లోకులకెల్లా జయంతి మాయను 8-161
6) జాతి గొల్లెతల పుట్టుపాలెఁ గోలలెత్తికొట్టె 8-150

అన్నమయ్య బాలకృష్ణ సంకీర్తనల్లో ప్రాసయతులు కూడా కనిపిస్తాయి

1) నిండపుం జేతులపెంఁడి బొద్దులతోడ 4-1
2) నల్లనివాఁడు కృష్ణుఁడు తెల్లనివాఁడు రాముఁడు 8-4
3) రట్టడి శ్రీ వేంకటేశుఁడిట్టి నిదులనెల్ల 8-161
4) కావింప జన్మమిదివో శ్రీవేంకటపతికి 8-253
5) గరిమ నలమేల్మంగ నురమున బెట్టుకొని 10-181
6) నాటి సుద్దులె వింటిమి నేటి సుద్దులు గంటిమి 15-191
7) కోరికెఁ జల్లలమ్మేరు గొల్లెతలు 19-207
8) పటుగతి వీఁడు శ్రీవెంకటగిరి కృష్ణుఁడట 24-27

## 6:2 ప్రాసలు.

పద్యాల్లో ప్రతిపాదంలోను ఉండే రెండో అక్షరం ప్రాసఅవుతుంది

ప్రాస పూర్వాక్షరం ప్రథమ పాదంలో గురువు అయితే మిగిలిన అన్ని పాదాల్లోని ప్రథమాక్షరాలు సైతం గురువులు అయి ఉండాలని నియమం. పద్య కవితలోనే కాకుండా పదకవిత యందు సైతం ప్రాసనియతి ఉంది

అన్నమయ్య బాలకృష్ణ సంకీర్తనల్ని పరిశీలించినపుడు నాలుగు రకాలైన ప్రాసలు కనిపిస్తాయి

అవి— (1) సామాన్యప్రాసలు
(2) ద్విత్వాక్షర ప్రాసలు
(3) అర్ధబిందు సమప్రాసలు
(4) పూర్ణబిందు సమప్రాసలు.

సామాన్యప్రాసలో క,గ,జ,ట,డ త,ద,న,ప మ,య,ర,ల,ళ,వ,శ,ష,స,ఱ-అనే వర్ణాలు కనిపిస్తాయి

ద్విత్వాక్షర ప్రాసలో క్క,గ్గ,చ్చ,జ్జ,ట్ట,త్త,ద్ద,ప్ప,బ్బ,మ్మ,య్య,ల్ల,ళ్ళ,వ్వ-అనే ద్విత్వాక్షరాలు కనిపిస్తాయి.

అర్ధబిందు సమప్రాసంలో ఁక,ఁగ,ఁట,ఁడ-అనే అక్షరాలు కనిపిస్తాయి.

పూర్ణబిందు సమప్రాసంలో ంక,ంగ,ంచ,ంట,ండ ంత,ంద-అనే అక్షరాలు కనిపిస్తాయి ష్ట,ష్ట్ల అనే సంయుక్తాక్షరాలు కూడా ప్రాసలుగా ప్రయుక్త. మయ్యాయి.

ఇదికాకుండా అన్నమయ్య బాలకృష్ణ సంకీర్తనల్లో శబ్దాలంకార ప్రాసలు కూడ ఉన్నాయి వాటిలో ద్వంద్వ, త్ర్యక్షర, చతురక్షర, పంచాక్షర అంత్య ప్రాసాదులు గుర్తింప దగ్గవి

## ద్వంద్వ ప్రాసం:-

అన్నిపాదాల్లోను రెండు మూడు అక్షరాలు సమంగా ఉండే ప్రాస కాని అన్నమయ్య సంకీర్తనల్లో మూడు పాదాల్లో మాత్రము పాటించిన లక్ష్యాలు కొన్ని ఉన్నాయి

1) పట్టినది మధుర పెంపుడు జోటు రేపల్లె
పెట్టిన మాయల పురుషోత్తమునికి
పట్టిన పాండవపక్షపాతము కౌరవవైర
మిట్టి హెచ్చిన ఫలమట యాశ్వరేశ్వరునికి — 8-253

2) పాతాళవాసులైన బలురక్కసుల మీఁద
యేడుల్కఁ బరపెఁబేపు యినెదెప్పుఁడు
అతల జలధి చొచ్చినట్టి దానవులమీద
ఘాత తోడఁబోలె నదె కడురభసమున — 10-181

## త్ర్యక్షర ప్రాసం:-

ప్రతి పాదంలోను రెండు, మూడు, నాలుగు అక్షరాలు సమంగా ఉండే ప్రాస.

(1) పల్లవి:

చొక్కారోలు దాపువెట్టి పుట్టయెక్కి అందుమీఁది
చక్కారల్లా మెసఁగి మాచంటిదాననే 6-166

(2) పల్లవి:

అంటబారి పట్టుకోరె అమ్మలాల యిదె
వెంటబారె నీమనసు వేడుమాయ తురుపు 11-3-56

## చతురక్షర ప్రాసం:-

ప్రతిపాదంలోను రెండు, మూడు, నాలుగు, ఐదు అక్షరాలు సమంగా ఉండే ప్రాస.

(1) పల్లవి:

విడుమనవో రోలు విడుమనవో వేగ
విడుమనవో తల్లి వెఱచీ నీ బాలుఁడు 1-57

## పంచాక్షర ప్రాసం:-

ప్రతి పాదంలోను రెండు, మూడు, నాలుగు, ఐదు, ఆరు అక్షరాలు సమంగా ఉండే ప్రాస.

పల్లవి:

ఇదివో మాయింట నేఁడు యింతసేసెఁ గృష్ణుఁడు
అదివో మాయింటాను అంతసేసెఁ గృష్ణుఁడు 6-166

అన్నమయ్య బాలకృష్ణ సంకీర్తనల్లో ద్వ్యక్షర, త్ర్యక్షర ప్రాసలు ఉంటె ఒకటొక కీర్తన కనిపిస్తుంది.

శ్రీ రా గ ం

ఇతఁడు చేసిన చేఁతలెన్ని తవిలమీఁద
యితఁడు జగదేక గర్వితుఁ డౌనో కాదో

కుడువఁడా ప్రాణములు గొనుచుఁ బూతకి చన్ను
తొడుకఁడా కపటదైత్యుల నొసలి వ్రాలు
అడువఁడా నేలతో నలమి శకటాసురుని
వడువఁడా నెత్తురులు వసుధ కంసునిని

పెట్టఁడా దనుజారి బిరుదు లోకమునందు
కట్టఁడా బలిదైత్యు కర్మబంధముల
మెట్టఁడా కాళింగు మేటిశిరములు నలియ
గొట్టఁడా దానవులఁ గోటానఁగోట్ల

మరపఁడా పుట్టువులు మరణములుఁ బ్రాణులకు
పరపఁడా గంగఁ దన పాదకమలమున
చెరపఁడా దురితములు శ్రీవేంకటేశుఁడిదె
నెరపఁడా లోకములనిండఁ దనకీర్తి 1-126

## అంత్యప్రాసం:-

ప్రతిపాదంలోను చివరి వర్ణాలకు సామ్యముండే ప్రాస. అంత్యప్రాస. అన్నమయ్య బాలకృష్ణ సంకీర్తనల్లో అంత్యప్రాసను పరిశీలిద్దాం

ము ఖా రి

ఉవిదలాల చూడరే పుద్దగిరి కృష్ణుఁడు
నవుకపు సెలవుల నవ్వుచున్నాఁడు

అచ్చపుబాలుఁడై శకటాసురు మర్దించినాఁడు
కుచ్చికౌఁగిళ్ళ నింతులఁ గూడినాఁడు
మచ్చిక దోఁగెడు తానుమద్దులు విరిచినాఁడు
పిచ్చిలఁబూతకి చన్ను పీఁచినాఁడు

పిన్ననాఁడె కోడెలతోఁ బెనఁగి గెలిచినాఁడు
యెన్నికగావేళ్లఁ గొండయెత్తినాఁడు
వెన్నదిని కొండపాము వెసరెండు సేసినాఁడు
పన్నికంసుని మదము భంజించినాఁడు

పొంచి పెద్దవాఁడై భూభారము దించినాఁడు
అంచెఁ బాండవులకు దిక్కైనవాఁడు
మించి శ్రీ వేంకటగిరిమీఁదె నివెవున్నవాఁడు
వంచించక దాసులకు వరాలిచ్చేవాఁడు. 8-235

గోవిందు డీ బాలుఁడు గోపాలుఁడు
కావింప రేపల్లెలోని కాంతాలోలుఁడు 18-137

ఈ పై కీర్తనల్లో 'డు' అనే ప్రత్యయం అంత్యప్రాసగా కనిపిస్తుంది.

అప్పటి వావులడిగీ నద్దిరా వీఁడు
చెప్పరాని చేఁతలెల్లాఁ జేసేనీవీఁడు 22-555

ఈకీర్తనలో 'వీఁడు' అనే అంత్యప్రాస కనిపిస్తుంది.

పక్కఁ జనాల మెంచి నిచ్చటఁ గృష్ణుఁడు
వెక్కసీఁడు గదవమ్మ వెన్నముద్ద కృష్ణుఁడు 24-370

ఈకీర్తనలో 'కృష్ణుడు' అనే శబ్దానికి అంత్యప్రాస కూర్చబడింది.

ఇవేగాకుండా చరణాల్లోని ఒకటి, మూడు పాదాంతాలకు ఒకప్రాస, రెండు, నాలుగు పాదాంతాలకు ఒకప్రాస ఉండేకీర్తనలు కొన్ని కనిపిస్తాయి

అటు దేవతలకెల్ల నమృతమిచ్చిన నీవు
యిటు వెన్నదొంగిలుట కేమందును
పటుగతి బలీంద్రుని బంధించినట్టి నీవు
నట రోలఁ గట్టువడ్డ చందాన కేమందును

కలిగి యాకరిరాజుఁ గరుణ గాచిన నీవు
యిలనావులఁ గాచుట కేమందును
తలప బ్రహ్మాది దేవతలకుఁ జిక్కనినీవు
చెలుల కౌఁగిళ్ళకుఁ జిక్కితి వేమందును

భావించ నన్నిటికంటెఁ బరమమూర్తివి నీవు
యీవల బాలుఁడవైతి వేమందును
కావించి బ్రహ్మాండాలు కడుపున నిడుకొని
శ్రీవేంకటాద్రి నిలిచితి వేమందును 6-31

ఘన యోగీంద్రుల మతిఁ గట్టువడనట్టివాఁడు
పనిలేక రోలఁగట్టు వడినాడట్టె
తనియ సురలకు పాదము చూపనట్టివాఁడు
మొనసి బండిమీద మోపినాఁడట్టె 8-27

పై విధంగానే మిగిలిన రెండు చరణాల్లోను ప్రాస కూర్చబడింది.

పేయచోరఁగానె యిల్లుబెంబడిఁ జొచ్చితిఁగాక
ఆయెడ నన్నేల తిట్టేవదేమోపె
చాయల నాపుట్టచెండు చవినేనంటిఁగాక
మాయల నీచన్నులంటు మాకేలనోపె 13-12

ఇలాగే మిగిలిన రెండు చరణాల్లోను ప్రాస కనిపిస్తుంది.

కల్లరివై నీవు రోలఁగట్టు వడుదువుఁగాక
గొల్లదాన నాతోడి గొడవేలా
వుల్లసాన నీవు పాలవుట్లెక్కుదువుగాక
ఈపిల్లఁగోవి రాగాలఁ బిలువనేలా 17.268

ఇలాగే మిగిలిన రెండు చరణాల్లోను ప్రాస కూర్చబడింది

## 6 : 3. మాత్రాగణాలు.

నిబంధ పదాంశాల్లో మాత్ర అనేది మూడో అంగం మాత్రకు చిన్నతిరుమలాచార్యులు చెప్పిన నిర్వచనం

మాత్రయొకటి లఘువనఁదగు
మాత్రాద్వయమైన గురుసమాహ్వయమయ్యెన్
మాత్రాత్రయంబు ప్లుతమగు
మాత్రార్ధ మద్రుతము భరత మతమునఁ జెలగున్

—సంకీర్తన లక్షణము-36

అన్నమయ్య బాలకృష్ణ సంకీర్తనల్లో త్ర్యస్ర, చతురస్ర, ఖండ, మిశ్ర గతులు గల కీర్తనలు కనిపిస్తాయి ఈగతుల్లో మాత్రల సంఖ్యను హెచ్చిస్తూ, తగ్గిస్తూ మార్పునుతెచ్చి వైవిధ్యాన్ని అన్నమయ్య సాధించారు.

### త్ర్యస్రగతి:-

అన్నమయ్య బాలకృష్ణ సంకీర్తనల్లో త్ర్యస్రగతికి చెప్పిన లక్షణం ప్రకారం పాదానికి ఎనిమిదేసి చొప్పున "తకిట-తకిట" అనే ఆవృత్తాలు కనిపిస్తాయి

కేదారగౌళ

మీరు సాకి మీరుసాకి మేమేమీ ననలేము
చేరి చూడరమ్మ యీని చెల్లుబడియమ్మా 6-165

ల లి త

బండి దొక్కెఁ బాము నెక్కెఁ బనులెల్లాఁ దొక్కె
అండఁజిక్కె గోపికల కందరికి మొక్కె 12.48

**చతురస్రగతి:-**

"కిటతక-కిటతక" అని నాలుగేసి ఆవృత్తాలతో సాగేది చతురస్రగతి. అన్నమయ్య బాలకృష్ణ సంకీర్తనల్లో కొన్ని చతురస్రగతులు కనిపిస్తాయి.

పా డి

ఘుమ్మని శ్రుతిఁ గూడఁగను
కమ్మని చేతులు కాఁగఁగ జెలఁగె

నీలవర్ణుడని నీరజాక్షుఁడని
బాలుని సతివలు పాడేరు
పాలు పిదుకుచును బాసల కాఁగుల
సోలి పెరుగు త్రచ్చుచుఁ జెలరేఁగి 4.81

దే శా క్షి

పరతత్త్వంబగు బాలుఁడు
పరిపరి విధముల బాలుఁడు

చదుల మూటలు చంకల వ్రేలెడి
ముద్దుల పదచుల మూఁకలతో
పెద్దటికంబునఁ బేయాలఁ గాచిన
బద్దుల నటనల బాలుండు 4.144

**ఖండగతి:-**

అన్నమయ్య బాలకృష్ణ సంకీర్తనల్లో ఉండే ద్విపద, తరువోజ, స్త్రీలపాటలు ఖండగతిలో సాగే కీర్తనలు, ఖండగతి లక్షణం ప్రకారం పాదానికి "తక-తకిట-

తక-తకిట" అనే అవృత్తాలుంటాయి. ఈ పాదంలోని పాదాలు సమావృత్త పాదాలే. "తకిట-తక తకిట-తక" అనే అవృత్తాలు ఉండే పాదాలు కూడా ఖండగతిలో కొన్ని కనిపిస్తాయి. సమపాదాలు ఏడేసి అవృత్తాలుగాను, విషమ పాదాలు ఎనిమిదేసి అవృత్తాలుగాను కలిగిఉంటాయి.

భూ పా లం

సువ్వి సువ్వి సువ్వాలమ్మా
నవ్వుచు దేవకి నందను గనియె

శశివొడచె అలసంబులు గడచె
దిశల దేవతల దిగుళ్ళు విడిచె
కావిరి విరిసె కంసుడు గినిసె
వావిరి బువ్వుల వానలు కురిసె. 3-427

ఈగతి తరువోజలోని ఖండగతి. "నవ్వాచు-దేవాకి-నందాను-గనియే-దిశాలాదేవాతాల దీగూళ్లు విడిచే. —కావిరి విరిసే-. కంసూడూ, కినిసే" ఇత్యాదిగా పాడేటప్పుడు మాత్రాకాలాన్ని ఖండగతికే సరిపుచ్చుకొని పాడడం పరిపాటి.

దే సా ళం

జో జోయని మీరు జోలపాడరో
సాజపు జయంతి నేడే సఫలమిందరికి 9-172

ఈ అన్నమయ్య జోలపాట సహితం ఖండగతికి సంబంధించిందే.

మి శ్ర గ తి:—

మిశ్రగతిలో పాదానికి నాలుగేసి చొప్పున "తకిటతకతక-తకిటతకతక" అని ఏడు మాత్రల అవృత్తాలు వస్తాంటాయని లక్షణం 'భూపాలరాగంలో ఉండే మేలుకొలుపుపాటలు అధికంగా మిశ్రగతిలో సాగుతా'యని వేటూరి ఆనందమూర్తిగారి అభిప్రాయం.

ఇతని అభిమతానుసారం అన్నమయ్య బాలకృష్ణసంకీర్తనల్లో రెండు మేలు కొలుపు పాటలు కనిపిస్తాయి.

భూ పా లం

మిన్నక వేసాలుమాని మేలుకోవయ్యా
సన్నల నీయోగనిద్ర చాలు మేలుకోవయ్యా 1-374

హరికృష్ణ మేలుకొను ఆదిపురుషా
తరువాత నా మోము తప్పక చూడు 9-254

## 6 : 4 ముద్ర:-

నిబంధ పదాంశాల్లో ముద్ర అనేది ఐదో అంగం. ఈ ముద్ర ప్రతికీర్తన లోను చివరి చరణంలో ఏ పాదంలోనైనా ఉండవచ్చు. వాగ్గేయకారుడు తన నామాన్నో, లేదా తన యిష్టదైవనామాన్నో తనకీర్తనల్లో నిక్షేపించడం ముద్ర అన్నమయ్య తన ఇష్టదైవమైన వెంకటేశ్వర నామాన్నే చరణాలలో నిక్షేపించాడు. ఆనామం ఏకరీతిని గాకుండా భిన్నరీతుల్లో కనిపిస్తుంది. వేంకటాద్రి, వేంకటగిరి, వేంకటనగము, వేంకటాధిపుడు, శ్రీవేంకటాద్రీశుఁడు, వేంకటపతి, తిరువేంకటగిరి, తిరువేంకటాధీశుడు, తిరువేంకటపతి, తిరువేంకటేశ్వరుడు, శ్రీవేంకటశిఖరుడు, శ్రీవేంకటేశుడు, కోనేటిరాయుఁడు, కొండలతిమ్మడు మొదలయిన నామాలు చరణాల్లో కనిపిస్తాయి.

ఇప్పుడు శ్రీవేంకటాద్రి నిదె తిరుపతిలోన 19-92

శ్రీవేంకటాద్రిపతి శ్రీ రమణుఁడా 9-254

కిన్నెర వేంకటగిరి కిసునరాయుఁడ నీవు 12-15

నచ్చిన వేంకటనగమున నాడెడి 4-144

సంగము శ్రీవేంకటాధిపు డితఁడు 9-196

అనంతుడు శ్రీవేంకటాద్రీశుఁడు జనియించె 10-20

సేస శ్రీవేంకటశిఖ (రిద?)డు కుందగ 25-149

| | |
|---|---|
| నాలి శ్రీవేంకటేశుఁడ నాచన్నులేల పట్టేవు | 17-346 |
| వేంకటపతి యని వేదనిలయుఁడని | 4-81 |
| కలికి యీ తిరువేంకటపతిఁ గదిసిన | 12-247 |
| తిరువేంకటేశ్వరుడు దేవదేవోత్తముఁడు | 11-2-47 |
| తిరువేంకటగిరి దేవుడు | 11-3-45 |
| అడ్డివో శ్రీతిరువేంకటాధిపు డితఁడని | 1-311 |
| కొండల వెంకటపతి కోనేటిరాయఁడు | 11-2-76 |
| కొండమీద వెలకొన్న కోనేటిరాయడు వాఁడు | 12-156 |
| కొయ్యమాటలను కొండలతిమ్మసి | 12-97 |

## 6 : 5. సంకీర్తనల్లో రాగవిశేషాలు.

తాళ్ళపాక అన్నమయ్య తనకాలంనాటి సంకీర్తనపద్ధతికి ప్రాముఖ్యం కలిగించే కోసం తన కాలంలో దేశంలో ప్రచారంలో ఉండే మార్గ, దేశి రచనా రీతుల్ని ఆకళించుకొని సంకీర్తన లక్షణాన్ని వెలువరించాడు.

అన్నమయ్య కాలంనాటికి ధాతువుకు, మాతువుకు సమాన ప్రాధాన్యం ఉండేది అందువల్లనే కేవలం ధాతువుకు మాత్రమే ప్రాధాన్యం ఇచ్చేవారు అన్నమయ్య సంగీతాన్ని అర్థంచేసుకోవలేక పోవడం సంభవిస్తుంది.

అన్నమయ్య పాటల్ని రాగిరేకుల్లో భద్రపర్చినవారు, స్వరనిర్దేశంగాని [illegible] కాని తాళనిర్దేశం చేయలేదు. ఆ కారణంవల్లనే అన్నమయ్య పాటలు పాడేపద్ధతి తెలియకపోయింది. ఇంతేకాకుండా అన్నమయ్య కాలంనాటి ప్రసిద్ధమయిన రాగాలు కాలాంతరంలో వ్యవహారం నుండి మరుగుపడటం, త్యాగరాజాదులవలె అన్నమయ్యకు శిష్యసంతతి లేకపోవడం, నానా కారణాలని డాక్టర్ శ్రీపాద పినాక పాణిగారు భావిస్తున్నారు.

అన్నమయ్య బాలకృష్ణ సంకీర్తనల్ని పరిశీలించినప్పుడు [illegible] యారు రాగాల నిర్దేశం కనిపిస్తుంది అవి వరుసగా:

| | | |
|---|---|---|
| 1) అందోళి | 2) అహిరి | 3) కన్నడగౌళ |
| 4) కాంబోది | 5) కేదారగౌళ | 6) కొండమలహరి |
| 7) కౌశి | 8) గంభీరనాట | 9) గుండక్రియ |
| 10) తెలుగుకాంబోధి | 11) దేవక్రియ | 12) దెవగాంధారి |
| 13) దేశాక్షి | 14) దేసాళం | 15) ధన్నాసి |
| 16) నాగవరాళి | 17) నాదరామక్రియ | 18) నాట |
| 19) పళపంజరం | 20) ప్రతాపనాట | 21) పాడి |
| 22) బౌళి | 23) బౌళిరామక్రియ | 24) భల్లాటి |
| 25) భూపాళం | 26) భైరవి | 27) మంగళకైశిక |
| 28) మనోహరి | 29) మలహరి | 30) మాళవి |
| 31) మాళవశ్రీ | 32) మాళవిగౌళ | 33) ముఖారి |
| 34) మేఘరంజి | 35) మేచభవుళి | 36) రామక్రియ |
| 37) లలిత | 38) వరాళి | 39) వసంతం |
| 40) శంకరాభరణం | 41) శుద్ధదేశి | 42) శుద్ధవసంతం |
| 43) శ్రీరాగం | 44) సాళంగం | 45) సాళంగనాట |
| 46) సామంతం | | |

పై రాగాల్లో కొన్నింటిని ఏ ఏ సమయాల్లో పాడవలసింది లాక్షణికులు వివరించారు

లలితరాగం అర్ధరాత్రి అనంతరం పాడబడేదిగా, మాళవి సంధ్యావేళలో పాడబడేదిగా, మనోహరి రాత్రి మూడో ప్రహరలో పాడబడేదిగా, కాంబోధి రాత్రి రెండో ప్రహరలో పాడబడేదిగా, సాళంగ మధ్యాహ్నం పాడబడేదిగా లాక్షణికులు కాలాన్ని నిర్దేశించారు.

అయితే అన్నమయ్య బాలకృష్ణసంకీర్తనల్లోని రాగాలను పరిశీలించినపుడు పై లక్షణానికి ప్రాధాన్యం ఇచ్చినట్లు కనిపించదు. అన్నమయ్య పై రాగాల్లో శ్రీకృష్ణుడు చేసిన వీరోచిత కార్యాలను కీర్తించాడు. భగవద్భక్తియందు లీనమైనవారు ఇహాన్ని మరచి తన్మయత్వంలో మునిగిఉంటారు. వారికి కాల వివక్ష తెలియదు. కనుక కాలనిర్దేశం చేయబడ్డ కీర్తనల్లో భక్తికి కాలవివక్ష లేదనడాన్ని స్పష్టంచేశాడు

ముఖారిరాగాన్ని శోక, కరుణ రసాలను వ్యక్తీకరించే రాగంగా లాక్షణికులు నిర్దేశించారు.

ముఖారి

అరిది సే(తలే చేసి అల్లాడనిల్లాడ
సరిలేక వుండితివి జలరాశికాడ

పాలియ్య(బీల్చితి వొకతెc బురిటి మంచముకాడ
సలచితి వొకని గగనంబుకాడ
బలిమిc దన్నితి వొకని బండి పోతులకాడc
దులిమితివి యేడుగుర(బోలి మందకాడ

తడవిమోదితి వొకని తాటిమా(కులకాడ
నడచితివి వొకనిc బేయలకాడను
పిడిచివేసితి వొకని బృందావనముకాడ
వొడిసితివి వొకని నావులమందకాడ

పటపటన దిక్కులు వగుల(c బగతుల(దునిమి
నటియించితివి మామనగరికాడ
కుటిల బహుదైత్యాంతకు(డవు వేంకటరాయ
పుటమెగసితి జగంబుల యింటికాడ 1-29

దుష్టశిక్షణ, శిష్టరక్షణార్థమై వెలసిన భగవంతుడు రేపల్లెవాసులకు రాక్షసభయాన్ని నివారించే దానికి కంకణం కట్టుకొన్నట్లు పై కీర్తనలో వ్యక్త మవుతుంది ఒక వైపు రాక్షససంహారం చేస్తూ తత్సంబంధీకులకు శోకాన్ని మరోవైపు వ్రేపల్లెవాసులపై ఆయన కరుణను ప్రసాదించాడు. కనుక రాక్షస జనానికి కలిగిన శోకాన్ని ఈ ముఖారి రాగంలో చెప్పడం సమంజసంగా ఉంది.

శంకరాభరణం, సాళంగనాట, దేశాక్షి, పాడి, దేవగాంధారి, శుద్ధవసంతం, కేదారగౌళ, ధన్నాసి, మేఘరంజి, మేచభౌళి, వసంత నాట, గంభీరనాట, గుండక్రియ, కన్నడగౌళ మంగళకైశికి, మనోహరి, మాళవశ్రీ, దేసక్రియ, నాదరామక్రియ, నాగవరాళి, వరాళి మొదలయిన రాగాలను పాడేవా[illegible]

నిర్దేశాన్ని లాక్షణికులు తెలుపలేదు. అందువల్లనే అన్నమయ్య కృష్ణజయంతి, ఉట్లపండుగ, రాక్షస సంహారాదులను ఈరాగాలలో వర్ణించారు.

“తాళ్ళపాకవారి సాహితీ మందిరమునకు మతము పునాది. సంస్కృతాంధ్రములు కట్టడపు శిలలు. సంకీర్తనాది సాహితీప్రక్రియలు సోపానములు. అందలి పరారాధ్యదైవము శ్రీవేంకటేశ్వరస్వామి. ధర్మార్థకామమోక్షములు నాలుగు ప్రాకారములు. మధుర కవితలు ద్వారవాకిళ్ళు సార్వజనీనము, సార్వకాలికమునగు సత్తమభావ సంపద తన్మందిర శ్రీ భాండారము అకవులె అర్చకులు భక్తియే భగవత్ప్రసాదము; గానమే స్వామి కంగరంగభోగములు; రసిక వర్యులే యాత్రికులు. ఇదియే వారి కవితాస్వరూపము.’[3]

## సంఖ్యా సూచిక

1. సంకీర్తనలక్షణము - చినతిరుమలాచార్యులు

2 “శ్రీ తాళ్లపాక అన్నమాచార్యులు - వారిసంగీతము”- డాక్టర్ శ్రీపాద పినాకపాణిగారి వ్యాసం

తాళ్ళపాక అన్నమాచార్య జయంతి ఉత్సవ సంచిక పుటలు-60, 61, 62.

సంచాలకుడు: శ్రీకామిశెట్టి శ్రీనివాసులుశెట్టి

3. తాళ్ళపాక కవుల కృతులు-వివిధ సాహితీ ప్రక్రియలు డాక్టర్ వేటూరి ఆనందమూర్తి-పుట-127.

# బాలకృష్ణ సంకీర్తనల
# అకారాది సూచిక


| సంకీర్తనం | రాగం | సంపుటం సంఖ్య |
|---|---|---|
| 1 | 2 | 3 |
| అక్కలాలచూడఁ డందఱును | శంకరాభరణం | 8-149 |
| అచ్చపురాలయమున | మేచబౌళి | 11-2-46 |
| అంటఁబారి పట్టుకొరి | ఆహిరి | 1-1 2 |
| అడర శ్రావణ బహుళాష్టమి | రామక్రియ | 10-160 |
| అడుగులు చక్కులాలు | దేసాళం | 10-27 |
| అంతవాని కింతసేయ | ధన్నాసి | 8-113 |
| అందరు సంతోసించేరు | గుండక్రియ | 13-188 |
| అందరుఁ జెప్పేరువిను | ముఖారి | 17-39 |
| అండివాదులకు వచ్చెపదేమోసె | ముఖారి | 13-12 |
| అందుకే వెఱచనోయమ్మ | సామంతం | 4-114 |
| అసరాదు వినరాదు | దేసాళి | 6-16 |
| అని బ్రహ్మదులెంచెరు | మేఘరంజి | 10-262 |
| అనుచుఁ బొగడఁ జొచ్చేరిదె | పాడి | 10-234 |
| అప్పటి వాపులడిగినదైరావీఁడు | కాంబోది | 22-555 |
| అమ్మలాల అక్కలాల | మేఁచబౌళి | 20-143 |
| అరయ శ్రావణ బహుళాష్టమి | లలిత | 19-333 |
| అరిది సేఁతలేవేసి | ముఖారి | 1-294 |
| అరుదరుదు నీమహిమ | మాళవి | 7-195 |
| అవరమ్మా పాడరమ్మా | ముఖారి | 8-'12 |
| అడువారికింతలోఁగే | వరాళి | 25-558 |
| అతఁడితఁడా వెన్నలంతట | లలిత | 10-6 |
| అతఁడెవ్వాఁడు చూపరే | ధన్నాసి | 385 |
| అదివిష్ణువితఁడే యటువమ్మ | లలిత | 8-193 |
| అరంగఁజూడరే అది | లలిత | 14-51 |
| ఇంతనేమి చెప్పేము | ఆహిరి | 231 |

| | 2 | 3 |
|---|---|---|
| ఇంకానమ్మ(జెనకేవు | గంభీరనాట | 25-76 |
| ఇట్టిముద్దులా(డి బాలు(డేడవాడు | దేవగాంధారి | 12-148 |
| ఇట్టినామోముచూచి | సాళంగనాట | 24-150 |
| ఇట్టిదివో నాగుణము | భైరవి | 24-352 |
| ఇత(డుచేసిన చే(తలెన్ని | శ్రీరాగం | 1-126 |
| ఇంత నీతో నవ్వే(గాను | కేదారగౌళ | 24-509 |
| ఇటువో మాయింటనే(డు | భూపాళం | 6-166 |
| ఇప్పటికి నోపుదు విటువంటి | ముఖారి | 151 |
| ఇన్నిలాగుల చేతులివియు | ఆహిరి | 1-166 |
| ఇన్నెసి వావులతో నిందరి | శుద్ధవసంతం | 25-533 |
| ఈడనుండె సింహా(కా | లలిత | 6-65 |
| ఈడ నిందరికి నేలికైవున్నాడు | శుద్ధవసంతం | 10-289 |
| ఈత(డే హరు(డు | | 11-2-47 |
| ఉగ్గువెట్టరే వోయమ్మా | భైరవి | 12-97 |
| ఉద్దగిరికృష్ణు(డు వుబ్బరికా(డువీ(డు | శంకరాభరణం | 25-174 |
| ఉవిదలాల చూడరే | ముఖారి | 8-235 |
| ఒంటినున్న నవ్వవచ్చినోయమ్మా | శంకరాభరణం | 17-170 |
| ఓయమ్మ యెట్టుసేసె | రామక్రియ | 11-2-76 |
| ఓయమ్మ చూడ(గదరె | మేఘరంజి | 22-433 |
| ఓరిపోయిదేడ సుద్దివుండ | శుద్ధవసంతం | 17-346 |
| ఎక్కడచూచిన వీరె | దేసాళం | 8-4 |
| ఎక్కడ(జూచిన(దానై | దేసాళం | 15-160 |
| ఎక్కడనున్నా నికునేమాయను | సాళంగనాట | 100 |
| ఎక్కడి కంసు(డుయిు(క | రామక్రియ | 10-1 |
| ఎటువలె(జేసితివో | నాదరామక్రియ | 181 |
| ఎట్టిబాలు(డు పుట్టెనె | కేదారగౌళ | 13-283 |
| ఎట్టు నిద్దిరించెనో | తెలు(గు(గాంభోది | 22-420 |
| ఎదుటనున్నా(డు వీ(డె | సాళంగం | 17-415 |
| ఎందుకు విచ్చేయనేల | మాళవిగౌళ | 7-214 |

| 1 | 2 | 3 |
|---|---|---|
| ఎన్నఁడు గలుగునొహరి | లలిత | 7-276 |
| ఎరవైదూరితిమి యిన్నాళ్లు | శంకరాభరణం | 13-92 |
| ఎఱఁగరా నీసుద్దులు | శ్రీరాగం | 25 29 |
| ఎలయించి పడ్డపోజ | దేసాక్షి | 20-455 |
| ఎవ్వరుఁగాననివాఁడు | శంకరాభరణం | 9-27 |
| ఎవ్వరెంత సేసినమ్మ | శంకరాభరణం | 22-180 |
| ఏఁటికిపిడ్డఁ గంటివమ్మ | శంకరాభరణం | 10-237 |
| ఏమనఁగ వచ్చునమ్మ | దేసాళం | 8-178 |
| ఏమని చెప్పఁగవచ్చు | మాళవిగౌళ | 8-253 |
| ఏమని చెప్పేదు నిను | రామక్రియ | 26-168 |
| ఏమమ్మ యశోద యిది | శంకరాభరణం | 25-258 |
| ఏమమ్మయశోద మీయింటికి | కాంబోది | 25-481 |
| ఏమిసేతుమమ్మ నేము | దేశాక్షి | 386 |
| ఏమో సేయఁగఁబోగ | కాంభోది | 15-87 |
| ఏలవేగిరించేవు | శంకరాభరణం | 17-273 |
| ఏలమానవాయిరాకో | లలిత | 1-503 |
| కంటి మిన్నాళ్ళకు గక్కన | లలిత | 17-450 |
| కంటిమి వింటిమి అట్టే | మాళవిగౌళ | 19-417 |
| కడఁబని బాలుఁడఫ | దేసాళం | 17-332 |
| కన్నవిన్నవారెల్లా కాకుసేయరా | దేశాక్షి | 8-90 |
| కన్నులపండుగ లాయఁగన్న | ఆహిరి | 10-178 |
| కౌఁగిలించి పట్టుకొరే | ముఖారి | 24-29 |
| కానరటె పెంపరటె | శుద్ధదేశి | 12 253 |
| కనివే గొల్లెతా గప్పుగొల్లెత | లలిత | 25-13 |
| కుండబ (న?)వు పట్టిగట్టి | సామంతం | 25-201 |
| కొండపెల నెట్టినట్టి | భూపాళం | 22-325 |
| కొండంత వెన్నతేడు | కౌశి | 10-181 |
| కొలని దివపరిక గొబ్బిళ్లో | దేసాళం | 12-98 |
| కొలిచితే రక్షించేగోవిందుఁ | ఆహిరి | 10-180 |
| కొల్లున నవ్వేరు నిన్ను | మనోహరి | 20-333 |

| 1 | 2 | 3 |
|---|---|---|
| కోడెకాఁడు వీఁడెవీఁడె | సామంతం | 15-257 |
| కోలలెత్తుకొని గోపాలులను | వసంతం | 10-288 |
| గుఱిగా శ్రీకృష్ణుఁడు మనకు | లలిత | 25-534 |
| గుఱ్ఱుఁతెఱిఁగినదొంగ కూగూగు | శంకరాభరణం | 1-56 |
| గొల్లెతల నింతసేసి గోవిందుఁడు | సామంతం | 25-351 |
| గోవిందుడీ బాలుఁడు | సాళంగనాట | 18-137 |
| గోవులఁగాచి యలసి | శంకరాభరణం | 24-414 |
| గోళ్లు మీఁటుచునుండె | భైరవి | 12-94 |
| ఘుమ్మనియెడిశ్రుతిఁ | పాడి | 4-81 |
| చక్కఁదనాల మెంచి | మాళవిగౌళ | 24-370 |
| చక్కని సరసపు శిశువు | కన్నడగౌళ | 4-149 |
| చవిగంటి విడువఁడు | దేసాక్షి | 13-87 |
| చిన్నినాఁడు ముద్దులు | ముఖారి | 12-156 |
| చిన్నిశిశువూ చిన్నిశిశువూ | ఆహిరి | 4-1 |
| చూడ నరుదాయనమ్మ | లలిత | 8-114 |
| చూడఁజిన్నగాని సుద్దులు | సామంతం | 137 |
| చూడఁజిన్నవాడుగాని | దేశాక్షి | 19-216 |
| చూడవమ్మ కృష్ణుడు | లలిత | 10-161 |
| చూడవమ్మ యశోదమ్మ | మాళవి | 12-226 |
| చెప్పకువే వానిసుద్దిచెవులెల్లా | సాళంగం | 15-102 |
| చెల్లుబడి గద్దంటాఁజేసేవు | జాళి | 26-161 |
| చేరియుండెల మోఁతతో | పాడి | 8-179 |
| చేరియశోదకు శిశువితఁడు | శుద్ధవసంతం | 9-196 |
| జగతిలో మఁకెల్ల | భల్లాటి | 10-179 |
| జగములెల్లా నీయంటె | సాళంగనాట | 10-20 |
| జోజోయనిమిడి జోలపాడరో | దేసాళం | 9-172 |
| తల్లియూపె కృష్ణునికి | వసంతం | 11-1-8 |
| తుదను దాఁచఁగరాదు | సామంతం | 17-258 |
| దిక్కందరికైనదేవుఁడు | ఆహిరి | 11-3-45 |

| 1 | 2 | 3 |
|---|---|---|
| దేవతలు గెల్చువరో | సాళంగనాట | 7-244 |
| దేవతలు చెలఁగిరి దిక్కులెల్లా | సాళంగనాట | 19-92 |
| నందగోప నందనుండే | బౌళి | 7-153 |
| నవ్వితినే గొల్లెతా | లలిత | 25-514 |
| నాటిముద్దులె వింటిమి | లలిత | 15-191 |
| నిక్కమటే యీమాట | లలిత | 12-105 |
| నిక్కి నిక్కి చూచేవు | సామంతం | 17-268 |
| నీతో నవ్వఁగలమా వెరజాణవు | లలిత | 24-516 |
| నీదుసేఁతలకు నీవే | బౌళిరామక్రియ | 25-149 |
| నీవే ఇంతసేయఁగాను | లలిత | 83 |
| నేఁడన్నిటా జాణఁడవై | దేసాళి | 18-447 |
| పచ్చిదేరుచు నుట్లపండుగాయను | దేసాళం | 8-150 |
| పట్టరో పిదులఁబరుపులువెట్టి | దేవగాంధారి | 8-36 |
| పడఁచుఁజేతలుగావు | మంగళకౌశిక | 17-121 |
| పరతత్త్వంబగు బాలుఁడు | దేశాక్షి | 4-144 |
| పరమపురుషుఁడీ బాలుఁడట | బౌళి | 7-275 |
| పరమపురుషుఁడు గోపాల | లలిత | 18-17 |
| పలువురు వుట్లపండుగను | ముఖారి | 12-57 |
| పాయపువాఁడు నానే | రామక్రియ | 19-269 |
| పాలబొంగవద్దవచ్చి పాడెడు | మలహరి | 1-311 |
| పాలుదాగిన సత్తువ | సాళంగనాట | 19-62 |
| పిల్లఁగ్రోవి వట్టుమంటా | పాడి | 4-109 |
| పురాణపురుషుఁడు భువి | ప్రతాపనాట | 18-383 |
| పైకొని చూడరో వుట్లపండుగ | సాళంగనాట | 8-161 |
| బండిదొక్కెఁబ మనెక్కె | లలిత | 12-48 |
| బండివిరిచి పిన్నపాపలతో | ధన్నాసి | 12-227 |
| బడిబడిఁదిరిగాడీ బాలకృష్ణుడు | శంకరాభరణం | 17-141 |
| బలుపగుఁదనరూపము | పాడి | 1-295 |
| బాలుఁడై రేపల్లెలలోపల | లలిత | 1-63 |

| 1 | 2 | 3 |
|---|---|---|
| బాలులతో వీధులలో | పాడి | 1-256 |
| బిడ్డడంటా నమ్మియెట్టు | రామక్రియ | 4-60 |
| భామలుచూడరే తిరుపతి | దేసాళం | 20-456 |
| భూమిలోనఁగొత్తలాయ | రామక్రియ | 8-17 |
| మంతనాన నాడేనమ్మ | సాళంగనాట | 25-257 |
| మగవాండ్లము మమ్ము | ప్రతాపనాట | 18-540 |
| మిన్నకవేసాలుమాని | భూపాళం | 1-374 |
| మీరుసాకి మీరుసాకి | కేదారగౌళ | 6-165 |
| ముద్దుగార యశోదముంగిట | సాళంగనాట | 9-288 |
| ముద్దుగారఁజూడరమ్మా | పాడి | 17-343 |
| మొక్కలీఁడవయ్య నీవు | సాళంగనాట | 24-369 |
| మొత్తకురే యమ్మలాల | కాంబోది | 4-142 |
| మేమేమిసేతుము మాకు | శంకరాభరణం | 20-454 |
| మేలముల మరెఁగా మీకు | నాగవరాళి | 19-207 |
| మేలురా నీకతలకుమెచ్చితి | నాట | 24-186 |
| యెటువంటి యాగడీఁడీ | జాళి | 18-384 |
| యెన్నినేసుచుకొన్నాఁడె | లలిత | 18-139 |
| వలచి వచ్చితినేను | దేసాళం | 24-14 |
| వసుధఁజూడఁబిన్నవానివలె | జాళిరామక్రియ | 6-247 |
| వాఁడే వాఁడే అల్లరివాఁడడివో | జాళిరామక్రియ | 25-343 |
| వింటిరటే చెలులాల | పళవంజరం | 24-27 |
| విప్పన విడినెయీడువీఁడె | దేవక్రియ | 10-172 |
| విడుమనవోరోలు | శ్రీరాగం | 1-57 |
| వినవమ్మ యశోద | దేసాకి | 15-173 |
| వినోదకాఁడ వౌదువు విఠలేశ్వరా | శంకరాభరణం | 10-171 |
| వినోదకాఁడైనాఁడు విట్టలేశుఁడు | మాళవి | 24-301 |
| వీఁడివో లక్ష్మిపతి వీఁడివో | రామక్రియ | 9-113 |
| వెన్నముద్ద కృష్ణుడు | దేసాకి | 11-1 234 |
| వెన్నలు సెలదిఁగావె పెద్దలీశ | మలహరి | 17-427 |

| 1 | 2 | 3 |
|---|---|---|
| వెరగయ్యో నీచేతను విట్ఠలేశ్వరా | శంకరాభరణం | 24-216 |
| వెలిపించఁబోయి తానెవెలిచె | పళవంజరం | 10-258 |
| వేడుకకాఁడ వౌదువు | లలిత | 20-281 |
| వేడుక కాఁడితఁడు విట్ఠలేశుఁడు | రామక్రియ | 20-590 |
| వేడుకకాఁడు గదమ్మ | సామంతం | 20-294 |
| వద్దు నీవునాకెదురావేరి కంసుడా | నాట | 10-110 |
| శిష్టరక్షణమును దుష్టనిగ్రహమును | పాడి | 8-258 |
| శ్రావణ బహుళాష్టమి | సాళంగనాట | 10-139 |
| శ్రావణ బహుళాష్టమి | మాళవశ్రీ | 10-287 |
| సతులాల చూడరే | సాళంగనాట | 20-453 |
| సారెకు నంటకురే | శంకరాభరణం | 12-247 |
| సిన్నవాడవని నమ్మ సెల్లదు నిన్ను | భైరవి | 12-15 |
| సురలు సంతోషించి రసురలెల్లా | దేసాళం | 9-220 |
| సువ్వి సువ్వి సువ్వలమ్మ | భూపాళం | 12-361 |
| సేసినట్టి వానిఁజేయనీరె | దేవగాంధారి | 248 |
| హరికృష్ణ మేలుకొనుఆదిపురుషా | భూపాళం | 9-254 |

# ఉపయుక్త గ్రంథ సూచిక


1 అనంతకృష్ణశర్మ, రాళ్ళపల్లి (పరిష్కర్త) — తాళ్ళపాక పాటలు - సంపుటము 1 తిరుమల తిరుపతి దేవస్థాన ప్రచురణ - తిరుపతి - 1952.

2 అనంతకృష్ణశర్మ, రాళ్ళపల్లి (పరిష్కర్త) — అధ్యాత్మ సంకీర్తనలు - అన్నమాచార్య విరచితములు-తాళ్ళపాకవారి గేయరచనలు సంపుటములు 9, 10 తి తి దే. ప్రచురణ - తిరుపతి-1952

సంపుటము 11 ప్రచురణ 1955

| | | |
|---|---|---|
| 3 | అనంతకృష్ణశర్మ, రాళ్ళపల్లి (పరిష్కర్త) | అధ్యాత్మ సంకీర్తనలు - అన్నమాచార్య విరచితములు-తాళ్ళపాకవారి గేయరచనలు సంపుటము 10 - తి తి.దే. ప్రచురణ, తిరుపతి - 1952. |
| 4 | అనంతకృష్ణశర్మ, రాళ్ళపల్లి (పరిష్కర్త) | అధ్యాత్మ సంకీర్తనలు - అన్నమాచార్య విరచితములు-తాళ్ళపాకవారి గేయరచనలు సంపుటము 10 - తి.తి దే ప్రచురణ, తిరుపతి - 1955 |
| 5 | అనంతకృష్ణశర్మ, రాళ్ళపల్లి (పరిష్కర్త) | శృంగార సంకీర్తనలు - అన్నమాచార్య విరచితములు; తాళ్లపాకవారి గేయరచనలు- సంపుటము 12, మొదటి ముద్రణ-తి.తి.దే. ప్రచురణ, తిరుపతి - 1956<br>సంపుటము 13 - ప్రచురణ 1960<br>సంపుటము 14 - ప్రచురణ 1961 |
| 6 | అనంతకృష్ణశర్మ, రాళ్లపల్లి<br>రామసుబ్బశర్మ, గౌరిపెద్ది<br>(పరిష్కర్తలు) | శృంగార సంకీర్తనలు - అన్నమాచార్య విరచితములు; తాళ్లపాకవారి గేయరచనలు సంపుటము 20. తి తి దే. ప్రచురణ, తిరుపతి - 1965<br>సంపుటము 22 ప్రచురణ 1975<br>సంపుటము 19 ప్రచురణ 1965 |
| 7 | అనంతకృష్ణశర్మ, రాళ్ళపల్లి<br>శ్రీనివాసాచార్యులు,<br>ఉదయగిరి (పరిష్కర్తలు) | అధ్యాత్మ సంకీర్తనలు - అన్నమాచార్య విరచితములు; తాళ్ళపాకవారి గేయరచనలు సంపుటము 8, తి.తి దే. ప్రచురణ, తిరుపతి - 1952<br>సంపుటము 7 ప్రచురణ 1951 |
| 8 | ఆనందమూర్తి, వేటూరి | తాళ్లపాక కవుల కృతులు - వివిధ సాహితీ ప్రక్రియలు, మొదటి ముద్రణ - ప్రభాకర ప్రచురణలు, హైదరాబాదు - 1974 |

9 ఆనందమూర్తి, వేటూరి — తాళ్లపాక కవుల పదకవితలు - భాషా ప్రయోగ విశేషాలు - మొదటి ముద్రణ ప్రభాకర ప్రచురణలు, హైదరాబాదు - 1976.

10 గణపతి శాస్త్రి, చర్ల — భక్తితత్త్వ దర్శనము (శాండిల్య - నారద మహర్షులు). ప్రథమ ముద్రణ, లలితా ప్రెస్, ఖైరతాబాదు, హైదరాబాదు - 1972.

11 జగన్నాథరావు, పి.టి. (పరిష్కర్త) — శృంగార సంకీర్తనలు - అన్నమాచార్య విరచితములు; తాళ్లపాకవారి గేయరచనలు సంపుటము 18, మొదటి ముద్రణ, తి.తి.దే ప్రచురణ, తిరుపతి - 1964.

12 జగన్నాథం, యల్లాపంతుల ఉపదేశక, భక్తతిలక — ప్రేమభక్తి - ప్రకాశకులు: శ్రీ పురుషోత్తమ బ్రహ్మచారి శ్రీకృష్ణ చైతన్య మఠము, విశాఖపట్టణము-2 ప్రథమ ముద్రణ-1967

13 జోగారావు, యస్వీ — ఆంధ్ర యక్షగాన వాఙ్మయ చరిత్ర మొదటి ముద్రణ - ఆంధ్ర విశ్వకళా పరిషత్, వాల్తేరు - 1961,

14 దొరస్వామి శర్మ, రావూరి — అప్పకవీయ భావప్రకాశిక - మూడవ ముద్రణ - త్రివేణీ పబ్లిషర్స్, మద్రాసు - 1972.

15 నాగసిద్ధారెడ్డి, డి — శ్రీమద్భాగవత పురాణ పరిశీలనము. తి.తి.దే. ప్రచురణ, తిరుపతి - 1980.

| | | |
|---|---|---|
| 16 | ప్రభాకరశాస్త్రి, వేటూరి (పరిష్కర్త) | శృంగార సంకీర్తనలు - అన్నమాచార్య విరచితములు; తాళ్లపాకవారి గేయరచనలు సంపుటము-4 తి.తి.దే. ప్రచురణ, తిరుపతి-1947. |
| 17 | ప్రభాకరశాస్త్రి, వేటూరి (పరిష్కర్త) | అధ్యాత్మ సంకీర్తనలు - తాళ్లపాక అన్నమాచార్య విరచితములు; తాళ్లపాకవారి గేయ రచనలు - సంపుటము-5 తి.తి.దే. ప్రచురణ, తిరుపతి-1950 |
| 18 | పెద్దన, విన్నకోట | కావ్యాలంకార చూడామణి - నాల్గవ ముద్రణ - వేదం వేంకటరాయశాస్త్రి అండ్ బ్రదర్స్, మద్రాసు-1936. |
| 19 | రజనీకాంతరావు, బాలాంత్రపు | ఆంధ్ర వాగ్గేయకార చరిత్రము - రెండవ ముద్రణ - విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, విజయవాడ - 1975. |
| 20 | రామరాజు, బిరుదురాజు | తెలుగు జానపద గేయ సాహిత్యము - ద్వితీయ ముద్రణ - జానపద విజ్ఞాన ప్రచురణలు - హైదరాబాదు-1978. |
| 21 | రామసుబ్బశర్మ, గౌరిపెద్ది; (పరిష్కర్త) | శృంగార సంకీర్తనలు - అన్నమాచార్య విరచితములు, శ్రీ తాళ్లపాకవారి పద సాహిత్యము - సంపుటము-12, రెండవ ముద్రణ, తి.తి.దే. ప్రచురణ - తిరుపతి-1976.<br>సంపుటము-24 మొదటి ముద్రణ-ప్రచురణ 1977, సంపుటము 25 - మొదటి ముద్రణ, ప్రచురణ-1977, సంపుటము 26, మొదటి ముద్రణ ప్రచురణ-1979 సంపుటము 27, మొదటి ముద్రణ-ప్రచురణ 1979. |

| | | |
|---|---|---|
| 22 | రామసుబ్బశర్మ, గౌరిపెద్ది (పరిష్కర్త) | అధ్యాత్మ సంకీర్తనలు - అన్నమాచార్య విరచితములు; తాళ్ళపాకవారి గేయరచనలు సంపుటము-1, తి.తి.దే. ప్రచురణ, తిరుపతి-1980. |
| 23 | Vijaya Raghava-charya, V (Editor) | T.T D. Tallapakam series - Volume-1 - "The Minor Works of Tallapakam Poets" — (సంకీర్తన లక్షణము-చినతిరుమలాచార్యులు పుట-143) Published under the Authority of M R.Ry Rao Bahadur K. Sitarama Reddy garu, B.A ,B L , Commissioner on behalf of the T.T. Devastanams Committee, Tirupati-1935 |
| 24 | వీరభద్రశాస్త్రి, కల్లూరి | త్యాగరాజు కీర్తనలు - విశేష వివరణము - ప్రకాశకులు; స్వధర్మ స్వారాజ్య సంఘము సికిందరాబాదు-1975. |
| 25 | శ్రీనివాసాచార్యులు, ఉదయగిరి (పరిష్కర్త) | అధ్యాత్మ సంకీర్తనలు - అన్నమాచార్య విరచితములు; తాళ్లపాకవారి గేయరచనలు సంపుటము-6, మొదటి ముద్రణ - తి.తి.దే. ప్రచురణ, తిరుపతి-1951 |
| 26 | శ్రీనివాసాచార్యులు, ఉదయగిరి (పరిష్కర్త) | శృంగార సంకీర్తనలు - అన్నమాచార్య విరచితములు; శ్రీ తాళ్ళపాకవారి గేయ రచనలు, సంపుటము-15, తి.తి.దే. ప్రచురణ, తిరుపతి-1961, సంపుటము-17 మొదటి ముద్రణ ప్రచురణ-1963. |
| 27 | శ్రీనివాసులుశెట్టి, కామిశెట్టి (సంపాదకుడు) | తాళ్ళపాక అన్నమాచార్య జయంతి ఉత్సవ సంచిక - తి.తి.దే. ప్రచురణ తిరుపతి-1978. |

| | | |
|---|---|---|
| 28 | శ్రీనివాసులుశెట్టి, కామిశెట్టి (సంపాదకుడు) | తాళ్ళపాక అన్నమయ్య పాటలు - తి.తి.దే ప్రచురణ, తిరుపతి-1976. |
| 29 | శ్రీశ్రీశ్రీ విద్యాప్రకాశానంద-గిరిస్వామి | శ్రీ భగవద్గీత - శ్రీ శుకబ్రహ్మాశ్రమము శ్రీ కాళహస్తి-1973. |
| 30 | సర్వోత్తమన్, కె | అన్నమయ్య-శ్రీపాదరాయలు - అన్నమయ్య పురందరదాసు - పారిజాత ప్రచురణలు 6-7-554, శ్రీపురం కాలని, తిరుపతి-1982. |
| 31 | సూర్యనారాయణశాస్త్రి, సన్నిధానం (వ్యాఖ్యాత) | కావ్యాలంకార సంగ్రహము (నరసభూపాలీయము) నాల్గవ ముద్రణ - యం. శేషాచలం అండ్ కో., మచిలీపట్టణము-1969 |
| 32 | డాక్టర్ యశోదారెడ్డి, పి | తెలుగులో హరివంశములు - సుధర్మ పబ్లికేషన్స్, హైదరాబాద్-19 ప్రథమ ముద్రణ-1973 |

## సంస్కృతం

| | | |
|---|---|---|
| 1 | విశ్వనాథ | సాహిత్య దర్పణమ్ - తుకారాం జావజీ ప్రచురణ, బొంబాయి-1910. |

## హిందీ

| | | |
|---|---|---|
| 1 | వంగమేశం, మట్నూరి | అన్నమయ్య ఔర్ సూర్‌దాస్ - తి.తి.దే ప్రచురణ, తిరుపతి-1976 |

## ఆంగ్లము

| | | |
|---|---|---|
| 1 | Chandrasekhar, A I.A.S, Superintendent of Census (operations) A.P. | Census of India 1961 - Volume II. Andhra Pradesh. Part VII - B(7) - "Fairs and Festivals" (7 - Nellore District) |

| | | |
|---|---|---|
| 2 | Dr Raghavan, V | "The Spiritual Heritage of Tyagaraja" - An introduced thesis with C. Ramanujachari - Sri Ramakrishna Mission Students Home, Mylapore - Madras-1957. |

## తెలుగు

| | |
|---|---|
| డా. రెడ్డి, ఐ.కె.ఎస్.<br>కుమారి సత్యవతి, కె<br>కుమారి శేషమ్మ, ఎన్.వి.<br>శ్రీ మధుసూదనరెడ్డి, ఎన్. | బాల మనో విజ్ఞాన శాస్త్రము<br>తెలుగు అకాడమి,<br>హైదరాబాదు,<br>1972 |
| డా॥ వెలగా వెంకటప్పయ్య | పిల్లల పాటలు, సిద్ధార్థ పబ్లిషర్స్,<br>ఏలూరు రోడ్డు, విజయవాడ-2 |
| అప్పలాచార్యులు, భాష్యం | తిరుప్పావు, శ్రీపతి ప్రెస్, కాకినాడ-1<br>దుర్మతి - అశ్వయుజము<br>తృతీయ ముద్రణ - 1981 |


SRI VENKATESWARA CENTRAL LIBRARY & RESEARCH CENTRE
TIRUPATI.
57645